అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:06 సంచిక :22 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ బుధవారం- 01 - అక్టోంబర్ - 2025

## హైదరాబాద్‌లో తెలుగు తల్లి ఫ్లైఓవర్ పేరు మార్చిన ప్రభుత్వం



: హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో ఓ చోట పేరు మార్పు జరిగింది. తెలంగాణ సచివాలయం సమీపంలో ఉన్న తెలుగు తల్లి ఫ్లైఓవర్ పేరును రాష్ట్ర ప్రభుత్వం మార్చింది.తెలుగు తల్లి ఫ్లైఓవర్ పేరును తెలంగాణ తల్లి ఫ్లైఓవర్గా రాష్ట్ర ప్రభుత్వం మార్చింది. ఈ మేరకు తెలంగాణ తల్లి ఫ్లైఓవర్పై కొత్త బోర్డును జీహెచ్ఎంసీ అధికారులు ఏర్పాటు చేశారు. ఇది చూసి నగరవాసులు ఆశ్చర్యపోతున్నారు.

జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ప్రతిపాదన

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ బుధవారం (సెప్టెంబరు 24న) జరిగిన సమావేశంలో మిగతా..2లో



## కోర్టులో చెల్లదని తెలిసినా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించారు: ఈటల రాజేందర్

ఎవరిని మోసం చేయడానికి ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారని ప్రశ్న

బీహార్, మహారాష్ట్రలలో రిజర్వేషన్లపై నమోదైన కేసులను సుప్రీంకోర్టు కొట్టివేసిందని వెల్లడి

కోర్టుకు వెళ్లవద్దని మంత్రులు చెబుతున్నారు.. వెళితే అభ్యంతరమేమిటని ప్రశ్న

# 'ఇంటింటా సంతోషాలు నిండాలి'

## తెలంగాణ ఆడబిడ్డలకు సీఎం రేవంత్ బతుకమ్మ శుభాకాంక్షలు

- గౌరమ్మ దీవెనలు: ఇంటింటా సంతోషాలు నిండాలని ఆకాంక్ష.
- ఘనమైన బతుకమ్మ: తీరొక్క పూలతో బతుకమ్మలు తయారు చేయాలని కోరిక.
- ఆట పాటలతో: ఆడబిడ్డలందరూ ఆటపాటలతో సంబురాలు జరుపుకోవాలని విజ్ఞప్తి.
- సంస్కృతి ప్రతీక: బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, ఐక్యతకు నిదర్శనం.

2లో




హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు రాష్ట్రంలోని ఆడబిడ్డలందరికీ తెలంగాణకే ప్రత్యేకమైన, అత్యంత వైభవంగా జరుపుకునే సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ఈ పండుగ సందర్భంగా తన సందేశంలో ఈ కింది విధంగా ఆకాంక్షించారు గౌరమ్మ తల్లి దీవెనలతో రాష్ట్రంలోని ప్రతి ఇంటింటా సుఖసంతోషాలు, ఆనందాలు వెల్లివిరియాలని, ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నిండాలని ఆయన మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఆడబిడ్డలందరూ తీరొక్క రంగుల పూలతో అత్యంత భక్తి శ్రద్ధలతో తయారుచేసే ఘనమైన బతుకమ్మలతో ఒకచోట చేరి, ఆటపాటలతో సద్దుల బతుకమ్మ సంబురాలను మరింత ఉల్లాసంగా, ఉత్సవభరితంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు, ఇక్కడి ప్రజల సామూహిక జీవన విధానానికి నిదర్శనమని, ఇది ప్రకృతిని ఆరాధిస్తూ, కష్టసుఖాలను కలిసి పంచుకునే ప్రజల ఐక్యతకు ప్రతీక అని ముఖ్యమంత్రి గారు ఈ సందర్భంగా అభివర్ణించారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత ఇల్లు కూల్చివేత.. ఉత్తర ప్రదేశ్‌లో రాజకీయ దుమారం



హాకీ మాజీ ఆటగాడి ఇంటిలో కొంత భాగం కూల్చివేసిన అధికారులు

1980 ఒలింపిక్స్‌లో భారత్ స్వర్ణపతకం సాధించిన జట్టులో షాహిద్ సభ్యుడు

వారణాసిలోని ఆయన ఇంటిలో కొంతభాగం కూల్చివేత

## డి-కంపెనీ కొత్త అడ్డా సౌత్ ఇండియా...



కేరళ కేంద్రంగా అంతర్జాతీయ డ్రగ్స్ దందా

దక్షిణ భారతాన్ని టార్గెట్ చేసిన దావూద్ ఇబ్రహీం సిండికేట్

## పాకిస్థాన్‌లోని క్వెట్టాలో భారీ పేలుడు... 13 మంది మృతి!



పారామిలిటరీ దళాలపై బాంబు దాడి

13 మంది మృతి, 32 మందికి పైగా గాయాలు


దాడులకు పాల్పడిన వారిని గుర్తించేందుకు గాలింపు

# “మంచి పాలనపై ప్రజలకు నమ్మకం పెంచండి”

## : మంత్రులు, ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

- అధికారం చేపట్టిన తర్వాత చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు బలంగా వివరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు.
- ప్రజా ప్రతినిధులు ప్రజలతో మమేకమై, తమ వ్యవహార శైలి ద్వారా పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆదేశించారు.
- గత ప్రభుత్వం పెంచిన చార్జీలకు భిన్నంగా, కూటమి ప్రభుత్వం 'ట్రూడౌన్' పేరుతో చార్జీలను తగ్గిస్తున్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు.
- పెట్టుబడుల కోసం సీఐఐ సదస్సులో పాల్గొనేందుకు, అలాగే కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్‌లను కలిసేందుకు లోకేష్‌తో కలిసి సీఎం ఢిల్లీ వెళ్లారు.
- అక్టోబర్ 16న కర్నూలులో జరిగే జీఎస్టీ 2.0 కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీని ఆహ్వానించే అవకాశం ఉంది.

2లో



: అధికారం చేపట్టిన తర్వాత మనం చేసిన మంచిని ప్రజలకు చెప్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు. ప్రజలు మనవైపు ఉంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అమరావతి

## సునామీ భయంతో వణికిపోతున్న అంతర్వేది స్థానికులు



10 మీటర్లు వెనక్కి వెళ్లిన సముద్రం

అంతర్వేది తీరంలో సముద్రం దాదాపు అర కిలోమీటరు వెనక్కి వెళ్లిపోవడంతో స్థానికులలో సునామీ భయం నెలకొంది. అయితే, ఇది లో టైడ్ (తక్కువ పోటు) కారణంగా లేదా మాన్సూన్ సీజన్ ప్రభావం వల్ల జరిగి ఉండవచ్చని నిపుణులు చెబుతున్నారు.

: ఉవ్వెత్తున ఎగసి పడే అలలు, పర్యాటకులతో సందడిగా ఉండే సంద్రం వద్ద భయానక వాతావరణం నెలకొంది. సముద్రం అరకిలోమీటర్ వెనక్కి వెళ్లడంతో.. తీరంలో అడుగు పెడితే కాలు మోకాలి లోతు జిగట మట్టిలో కూరుకుపోతోంది. అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలంలోని అంతర్వేది పేరు వినగానే.. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంతో పాటు.. అక్కడున్న సముద్రం కూడా గుర్తొస్తుంది. సముద్రంలో గోదావరి వశిష్ఠ నది కలిసే మిగతా..2లో

## బడుగుల వంచనలో జగన్ దిట్ట... 'నా ఎస్సీ, నా బీసీ' అంతా బూటకం



బడుగు బలహీన వర్గాలను జగన్ ప్రభుత్వం వంచించిందన్న మంత్రి పార్థసారథి

కీలక పదవులన్నీ తన సామాజిక వర్గానికే ఇచ్చుకున్నారని ఆరోపణ

బీసీ నేత చంద్రయ్య కుటుంబానికి న్యాయం చేయడంలో వైసీపీ అడ్డంకులు

బలహీన వర్గాల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వెల్లడి

అందుకే ప్రజలు 151 సీట్ల నుంచి 11కి పరిమితం చేశారని వ్యాఖ్య

## 'ఆడపిల్లల జోలికి వస్తే చుక్కలు చూపిస్తా'..



: హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సజ్జనార్ మీడియాతో మాట్లాడారు.హైదరాబాద్ సీపీ గా తనకు అవకాశం కల్పించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పారు. తనకున్న అనుభవంతో విజయవంతంగా బాధ్యతలు నిర్వర్తిస్తా అని అన్నారు. టీం వర్క్‌కు మారుపేరు హైదరాబాద్ కమిషనరేట్.. హైదరాబాద్ పోలీసులు సెన్సేషనల్ కేసులు చేధించారు.. సీపీగా కొత్త సంస్కరణలలు

## వెనుకబడిన ప్రాంతాలకు ఆ నిధులే కీలకం... నిర్మలా సీతారామన్ కు వివరించిన సీఎం చంద్రబాబు

- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు భేటీ
- పూర్వోదయ పథకం కింద ఏపీకి నిధులు కేటాయించాలని వినతి
- రాయలసీమ, ఉత్తరాంధ్ర అభివృద్ధికి నిధులు అత్యవసరం అని వెల్లడి
- రాష్ట్రంలోని ప్రాజెక్టుల ప్రణాళికలను వివరించిన ముఖ్యమంత్రి
- పోలవరం పురోగతిపై కేంద్ర జలశక్తి మంత్రితోనూ చర్చలు



2లో

ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన ప్రాంతాల ఆర్థిక ప్రగతికి 'పూర్వోదయ' పథకం కింద ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. తన ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన నేడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి మిగతా..2లో

## సినీ ప్రముఖులతో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసుల కీలక భేటీ.. 'ఐబొమ్మ'కు షాక్!

- పైరసీ ముఠాల వెనుక బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకుల హస్తం
- భవిష్యత్తులో బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేయబోమని హీరోల నిర్ణయం
- రిలీజ్‌కు ముందే సర్వర్ల నుంచి హెచ్‌డీ ప్రింట్ల చోరీ
- సైబర్ భద్రతను పెంచుతామని డిజిటల్ సంస్థల హామీ
- భేటీకి హాజరైన చిరంజీవి, నాగార్జున, వెంకటేశ్, నాని, దిల్ రాజు

2లో



- త్వరలోనే ఐబొమ్మ నిర్వాహకులను పట్టుకుంటామన్న పోలీసులు

హైదరాబాద్ : తెలుగు సినిమా పరిశ్రమను దశాబ్దాలుగా పట్టిపీడిస్తున్న పైరసీ భూతం వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరో తెలిసి సినీ ప్రముఖులు నివ్వెరపోయారు. తాము ప్రచారం మిగతా..2లో

## పద్మశ్రీ అవార్డు గ్రహీత ఇల్లు కూల్చివేత..
# ఉత్తర ప్రదేశ్‌లో రాజకీయ దుమారం

రోడ్డు విస్తరణలో భాగంగా ఒలింపియన్, హాకీ మాజీ ఆటగాడి ఇంటిలో కొంత భాగాన్ని అధికారులు కూల్చివేయడం ఉత్తర ప్రదేశ్‌లోని వారణాసిలో రాజకీయ దుమారం రేపింది. ఈ కూల్చివేతపై కాంగ్రెస్ సహా విపక్షాలు విమర్శలు చేస్తుండగా, కూల్చివేతలో తమకు ఎలాంటి అభ్యంతరం లేదని మాజీ ఆటగాడి భార్య స్పష్టం చేశారు. 1980 ఒలింపిక్స్‌లో భారత్ స్వర్ణపతకం సాధించిన జట్టులో మహమ్మద్ షాహిద్ సభ్యుడు. 2016లో ఆయన మృతి చెందారు. షాహిద్ పూర్వీకుల ఇల్లు కచేరీ-సంధహా మార్గంలో ఉంది. రోడ్డు విస్తరణలో భాగంగా అధికారులు ఆ ఇంటిలోని కొంత భాగాన్ని బుల్డోజర్లతో కూల్చివేశారు. ఈ కూల్చివేతపై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్ రాయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్మశ్రీ మహమ్మద్ షాహిద్ ఇంటిని బీజేపీ ప్రభుత్వం కూల్చివేసిందని, ఇది కేవలం ఇల్లు కాదని, దేశ క్రీడా వారసత్వానికి నిదర్శనమని ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. కాశీలోని ప్రముఖులను అవమానించే బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు క్షమించరని ఆయన అన్నారు. ఆజాద్ సమాజ్ పార్టీ అధినేత, ఎంపీ చంద్రశేఖర్ ఆజాద్ కూడా రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. బీజేపీ బుల్డోజర్ ప్రభుత్వానికి మానవత్వం, దేశ వీరులపై గౌరవం లేవని మండిపడ్డారు. అయితే ఈ కూల్చివేతకు సంబంధించి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని షాహిద్ భార్య పర్వీన్ పేర్కొన్నారు. ఈ మేరకు తమకు నష్టపరిహారం కూడా అందిందని తెలిపారు.

## డి-కంపెనీ కొత్త అడ్డా సౌత్ ఇండియా...
# కేరళ కేంద్రంగా అంతర్జాతీయ డ్రగ్స్ దందా

భారత్‌లో ఉగ్రవాదాన్ని పెంచి పోషించేందుకు పాకిస్థాన్ ఐఎస్ఐ మద్దతుతో పనిచేస్తున్న దావూద్ ఇబ్రహీం సిండికేట్ (డి-కంపెనీ) ఇప్పుడు తన మకాంను దక్షిణ భారతానికి మార్చింది. ముఖ్యంగా కేరళను అంతర్జాతీయ డ్రగ్స్ రవాణాకు ప్రధాన కేంద్రంగా మార్చుకుని దేశ భద్రతకు పెను సవాల్ విసురుతోంది. నకిలీ కరెన్సీ రాకెట్‌ను భారత ఏజెన్సీలు సమర్థంగా అడ్డుకోవడంతో ఉగ్రవాద కార్యకలాపాలకు నిధులు సమకూర్చుకోవడం కోసం డి-కంపెనీ ఇప్పుడు పూర్తిగా డ్రగ్స్ వ్యాపారంపై ఆధారపడినట్లు నిఘా వర్గాలు హెచ్చరిస్తున్నాయి. ఇప్పటివరకు పంజాబ్ సరిహద్దుల ద్వారా డ్రగ్స్‌ను దేశంలోకి పంపిన మాఫియా, అక్కడ భద్రతా బలగాల నిఘా పెరగడంతో తమ వ్యూహాన్ని మార్చుకుంది. పాకిస్థాన్ నుంచి మాదకద్రవ్యాలను శ్రీలంకకు చేర్చి, అక్కడి నుంచి సముద్ర మార్గంలో కేరళ తీరానికి తరలిస్తున్నారు. కేరళకున్న సుదీర్ఘ తీరప్రాంతం, అంతర్జాతీయ సరిహద్దులకు సమీపంలో ఉండటం, స్థానిక వ్యవస్థలోని అవినీతి వంటి అంశాలు డ్రగ్స్ ముఠాలకు అనుకూలంగా మారాయని అధికారులు విశ్లేషిస్తున్నారు. ఇటీవల నలుగురు జైలు అధికారులు ఖైదీలకు డ్రగ్స్ సరఫరా చేస్తూ పట్టుబడటం ఇందుకు నిదర్శనంగా చెబుతున్నారు. దక్షిణ భారతంలో డి-కంపెనీ కార్యకలాపాలను దావూద్ ముఖ్య అనుచరుడైన హాజీ సలీం పర్యవేక్షిస్తున్నట్లు ఏజెన్సీలు గుర్తించాయి. కేరళలో బలమైన నెట్‌వర్క్‌ను నిర్మించుకున్న సలీం, ఇక్కడి నుంచి దేశంలోని ఇతర ప్రాంతాలకు డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్నాడు. ముఖ్యంగా మెథాఫెటమిన్ (మెత్) అనే డ్రగ్‌కు దేశవ్యాప్తంగా భారీ డిమాండ్ ఉండటంతో కేరళను ఒక ట్రాన్సిట్ పాయింట్‌గా వాడుకుంటున్నారు. ఇక్కడికి చేరిన డ్రగ్స్‌ను రోడ్డు మార్గంలో తమిళనాడు, కర్ణాటక మీదుగా దేశంలోని ఈశాన్య రాష్ట్రాలకు సైతం తరలిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ సరిహద్దులను గంజాయి రవాణాకు వినియోగిస్తున్నట్లు కూడా సమాచారం ఉంది. ఈ దందా కేవలం దేశీయ సరఫరాకే పరిమితం కాలేదు. అంతర్జాతీయ కార్టెల్స్ సహాయంతో థాయ్‌లాండ్ వంటి దేశాలకు కూడా కేరళ నుంచి డ్రగ్స్ ఎగుమతి అవుతున్నాయి. ఈ అంతర్జాతీయ ఆపరేషన్ల కోసం డి-కంపెనీ నైజీరియన్లను వాడుకుంటోంది. ఇటీవల అండమాన్ నికోబార్ దీవుల్లో ఏకంగా రూ. 30,000 కోట్ల విలువైన మెత్ పట్టుబడటంతో ఈ మాఫియా సామ్రాజ్యం ఎంత పెద్దదో అర్థమవుతోంది. అయితే, ఈ భారీ నష్టం తర్వాత స్మగ్లర్లు తమ పద్ధతి మార్చుకుని, పట్టుబడకుండా ఉండేందుకు చిన్న చిన్న ప్యాకెట్లలో డ్రగ్స్‌ను రవాణా చేస్తున్నారని అధికారులు తెలిపారు.

## పాకిస్థాన్‌లోని క్వెట్టాలో భారీ పేలుడు... 13 మంది మృతి!

పాకిస్థాన్‌లోని క్వెట్టా నగరంలో భారీ పేలుడు సంభవించింది. బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో పారామిలిటరీ దళాలపై జరిగిన ఈ బాంబు దాడిలో కనీసం 13 మంది మృతి చెందగా, 32 మందికి పైగా గాయపడ్డారు. క్వెట్టాలోని ఫ్రాంటియర్ కోర్ కేంద్ర కార్యాలయం సమీపంలో రద్దీగా ఉండే ప్రాంతంలో ఈ పేలుడు సంభవించింది. పేలుడు జరిగిన వెంటనే కాల్పుల మోత కూడా వినిపించింది. ఈ పేలుడు ధాటికి చుట్టుపక్కల ప్రాంతాల్లోని ఇళ్లు, భవనాల కిటికీల అద్దాలు పగిలిపోయాయి. బలూచిస్థాన్ ఆరోగ్య మంత్రి బఖ్త్ మహమ్మద్ కాకర్ ఈ దాడిని ధృవీకరించారు. ఈ ఘటనలో గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించి, ఆ ప్రాంతంలో అత్యవసర పరిస్థితిని విధించారు. దాడులకు పాల్పడిన వారిని గుర్తించేందుకు భద్రతా బలగాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ పేలుడుకు ఇప్పటి వరకు ఏ సంస్థ బాధ్యత వహిస్తూ ప్రకటన చేయలేదు. అయితే, బలూచ్ తిరుగుబాటు గ్రూపులు తరుచూ భద్రతా సిబ్బందిని లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తుంటాయి. ఈ దాడిని బలూచిస్థాన్ ముఖ్యమంత్రి మీర్ సర్ఫరాజ్ ఖండించారు. ఇది ఉగ్రదాడి అని ఆయన అభివర్ణించారు. ఉగ్రవాదులు పిరికి చర్యల ద్వారా దేశం యొక్క సంకల్పాన్ని బలహీనపరచలేరని ఆయన అన్నారు. ప్రజలు, భద్రతా దళాల త్యాగాలు వృధా కానివ్వబోమని ఆయన స్పష్టం చేశారు.

## సునామీ భయంతో వణికిపోతున్న అంతర్వేది స్థానికులు

మొదటి పేజి తరువాయి

పుణ్య ప్రదేశం అంతర్వేది. అందుకే పుణ్యక్షేత్రంగా, పిక్నిక్ స్పాట్ గా ప్రసిద్ధి చెందింది. కానీ.. అంతర్వేది తీరంలో సముద్రం 500 మీటర్లు (అరకిలోమీటర్ ) వెనక్కి వెళ్లింది. సాధారణంగా అమావాస్య, పౌర్ణమి తిథులలో సముద్రం ఆటుపోట్లకు గురవుతుందంటుంటారు. కానీ.. ఆ తిథులు సమీపంలో లేకపోయినా సముద్రం వెనక్కి వెళ్లిపోవడంతో ఏదో ప్రమాదం రాబోతుందంటూ గ్రామస్తులు భయాందోళనలకు గురయ్యారు. తీరంలో అడుగుపెడితే మోకాలి లోతు ఒండ్రుమట్టిలోకి కూరుకుపోతుందని తెలిపారు. సముద్రం ఇలా వెనక్కి వెళ్తే.. సునామీ వచ్చే అవకాశం ఉందన్న ప్రచారం ఊపందుకోవడంతో వారి భయం మరింత రెట్టింపయింది. ఒక్కో సందర్భంలో లో టైడ్ వల్ల కూడా సముద్రం వెనక్కి వెళ్లవచ్చని నిపుణులు చెప్తున్నారు. ఇది సుమారు 5 కిలోమీటర్ల వరకూ ఉండొచ్చంటున్నారు. మాన్సూన్ సీజన్ లో సముద్రం ఇలా వెనక్కి వెళ్లడం సహజమేనని, ఖచ్చితంగా సునామీ వస్తుందని చెప్పలేమన్నారు.

## బడుగుల వంచనలో జగన్ దిట్ట...
# 'నా ఎస్సీ, నా బీసీ' అంతా బూటకం

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో బడుగు, బలహీన వర్గాలను తీవ్రంగా వంచించారని, 'నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ' అంటూనే వారికి తీవ్ర అన్యాయం చేశారని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉంటుందో, జగన్ రెడ్డికి బలహీన వర్గాలపై ఉన్న ప్రేమ కూడా అంతేనని ఆయన ఎద్దేవా చేశారు. నేడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్ల పాలనలో కీలకమైన ప్రభుత్వ పదవులు, ఛైర్మన్ పోస్టులు, ముఖ్య సలహాదారుల నియామకాల్లో జగన్ తన సొంత సామాజిక వర్గానికే పెద్దపీట వేశారని, ఈ విషయాన్ని ప్రజలు ఇంకా మర్చిపోలేదని అన్నారు. ఒక బీసీ నాయకుడైన చంద్రయ్య కుటుంబానికి న్యాయం చేసే విషయంలో వైసీపీ అడ్డుపడటమే వారి బీసీ వ్యతిరేక విధానాలకు నిదర్శనమని పార్థసారథి విమర్శించారు. చంద్రయ్య కుటుంబానికి ఉద్యోగం ఇచ్చే ప్రతిపాదనను ఎందుకు అడ్డుకుంటున్నారో వైసీపీ నాయకులు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి సందర్భాల్లో అనేక కుటుంబాలకు ఉద్యోగాలు, ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో బడుగు బలహీన వర్గాల ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి కట్టుబడి ఉందని పార్థసారథి స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే మద్యం దుకాణాల కేటాయింపులో గౌడ కులస్తులకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించి, వారి ఆర్థిక పురోభివృద్ధికి బాటలు వేశామని తెలిపారు. అదేవిధంగా, వివిధ వర్గాలకు అందిస్తున్న ఆర్థిక సహాయం, గౌరవ వేతనాలను గణనీయంగా పెంచామని వివరించారు. చేనేత కార్మికులను ఆదుకునేందుకు హ్యాండ్లూమ్ పరిశ్రమకు విద్యుత్ యూనిట్లు మంజూరు చేయడం, నేతన్నలకు ఏటా ఆర్థిక సహాయం అందించడం వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. యువతకు ఉపాధి కల్పనలో భాగంగా డీఎస్సీ ద్వారా 16,500 ఉపాధ్యాయ పోస్టులతో పాటు, పోలీస్, ఆరోగ్య శాఖల్లో వేలాది ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని పార్థసారథి గుర్తుచేశారు. వైసీపీ హయాంలో స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించడం వల్ల వేలాది మంది బలహీన వర్గాల నేతలు రాజ్యాంగబద్ధమైన పదవులకు దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో బలహీన వర్గాలపై జరిగిన దాడులు, అవమానాలను ప్రజలు గమనించారు కాబట్టే, 2019లో 151 సీట్లతో గెలిచిన ఆ పార్టీని 2024 ఎన్నికల్లో కేవలం 11 సీట్లకే పరిమితం చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం బలహీన వర్గాలకు రక్షణగా నిలుస్తుందని, వారికి అన్యాయం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు.

## కోర్టులో చెల్లదని తెలిసినా బీసీలకు 42 శాతం
# రిజర్వేషన్ ప్రకటించారు: ఈటల రాజేందర్

కోర్టులో చెల్లవని తెలిసినా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించి గందరగోళానికి గురి చేస్తున్నారని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ విమర్శించారు. ఎవరిని మోసం చేయడానికి ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారని ఆయన ప్రశ్నించారు. హన్మకొండ జిల్లా కమలాపూర్‌లోని తన నివాసంలో ఆయన మాట్లాడుతూ, బీహార్, మహారాష్ట్రలలో రిజర్వేషన్లపై నమోదైన పలు కేసులను సుప్రీంకోర్టు కొట్టివేసిందని అన్నారు. ఎవరూ కోర్టుకు వెళ్లవద్దని ముగ్గురు మంత్రులు చెబుతున్నారని, కోర్టుకు వెళితే అభ్యంతరం ఏమిటని ప్రశ్నిస్తున్నానని ఈటల అన్నారు. ఎన్నికల్లో ఓటు కోసం డబ్బులు ఖర్చు పెట్టవద్దని రాష్ట్ర ఎన్నికల కమిషన్ చెబుతోందని అన్నారు. నల్గొండ జిల్లాలోని గిరిజన తండాల్లో బీసీలు లేకున్నా రిజర్వేషన్ ప్రకటించారని విమర్శించారు. తమ పార్టీ తరఫున శాసనసభలో, మండలిలో పూర్తిగా మద్దతు ఇచ్చామని అన్నారు. రిజర్వేషన్ల విషయంలో బీజేపీని అనవద్దని సూచించారు.

# "మంచి పాలనపై ప్రజలకు నమ్మకం పెంచండి"

మొదటి పేజి తరువాయి



సీఎం దిశానిర్దేశం చేశారు. జీఎస్టీ సంస్కరణల ఉత్సవ్ ప్రచారం, పెన్షన్లు, విద్యుత్ సమర్థ నిర్వహణ అంశాలపై చర్చించారు. సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. చేసిన పనులను ప్రజలకు చెప్పుకోవాలని ఆయన సూచించారు.అప్పుడే ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం ఏర్పడుతుందన్నారు. ప్రజలతో మమేకమై మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు. సమర్థ పాలనకు, అసమర్థ పాలనకు తేడాలు వివరించా లన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా పార్టీ ప్రతినిధులు వ్యవహరించాలని ఆయన సూచించారు. కూటమిగా ఉన్నాం.. ప్రజలు మనకు అద్భుత విజయాన్ని కట్టబెట్టారని తెలిపారు. అంతకు మించిన స్థాయిలో మళ్లీ విజయం దక్కేలా కూటమి పార్టీలు బలపడాలని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు. చేసిన పని చెబితేనే ప్రజల్లో ప్రభుత్వం పట్ల నమ్మకం పెరుగుతుందన్నారు. ప్రజల్లో మమేకమే కాదు.. ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన సూచించారు. ప్రతి నిధుల వ్యవహార శైలితో పార్టీకి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్నారు. గత ప్రభుత్వం ట్రూఅప్?చార్జీల పేరుతో విద్యుత్?చార్జీలను పెంచిందన్నారు. కూటమి ప్రభుత్వం ట్రూడౌన్?పేరుతో విద్యుత్? చార్జీలను తగ్గిస్తోందని తెలిపారు. సోలార్?, విండ్? వంటి సంప్రదాయేతర ఇంధన వనరుల ఉత్పత్తిపై దృష్టిపెట్టామన్నారు. జీఎస్టీ సంస్కరణలతో కలిగే లాబాలను ప్రజలకు వివరిం చాలని సూచించారు. ప్రజలు మనవైపు ఉంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

ఢిల్లీ బయలు దేరిన సీఎం

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్?ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. సీఐఐ పార్టనర్?షిప్?సమ్మిట్?కర్టెన్?రైజర్? కార్యక్రమానికి వారిద్దరు హాజరు కానున్నారు. ఢిల్లీలో భారత పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. విశాఖ సదస్సుకు పారిశ్రామిక వేత్తలను చంద్రబాబు, లోకేష్?ఆహ్వానించనున్నారు. కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్‌తో భేటీ కానున్నారు. ఇప్పటికే రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఢిల్లీకి చేరుకున్నారు.ప్రధాని మోడీని కూడా కలిసే అవకాశం ఉంది. అక్టోబర్ 16న కర్నూలులో జీఎస్టీ 2.0 కార్యక్రమానికి ప్రధాని మోడీని చంద్రబాబు ఆహ్వానించనున్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలతో సీఎం భేటీ కానున్నారు. సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు సీఐఐ సదస్సులో పాల్గొంటారు.రాత్రి 8 గంటలకు అమిత్?షాతో భేటీ కానున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాబట్టే దిశగా వివిధ పారిశ్రామిక వేత్తలతో సీఎం చర్చలు జరిపే అవకాశం ఉంది. పలువురు కేంద్రమంత్రులను మంత్రి లోకేశ్? కలిసే అవకాశం ఉంది. రాష్ట్ర ఐటీ, విద్య రంగాలకు సంబంధించిన కేంద్ర సహకారంపై చర్చించనున్నట్లు తెలిసింది. ఒకే రోజు సీఎం చంద్రబాబు, ఆయన తనయుడు లోకేశ్ ఢిల్లీ పర్యటనకు వెళుతుండటంతో ప్రాధాన్యత సంతరించుకుంది.

## 'ఆడపిల్లల జోలికి వస్తే చుక్కలు చూపిస్తా'..

మొదటి పేజి తరువాయి

ప్రతీ సిటిజన్ ఒక పోలీస్ ఆఫీసర్.. పౌరులకు సామాజిక బాధ్యతతో ప్రవర్తించాలని సూచించారు. పీపుల్స్ ఫ్రెండ్లీ పోలీసుకు తెలంగాణ పోలీసులు మారుపేరు.. పీపుల్ వెల్ఫేర్ పోలీసుగా తయారు చేస్తామని కీలక ప్రకటన చేశారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య ఉంది.. పీపుల్ వెల్ఫేర్ పోలీస్ కాన్సెప్ట్‌తో ముందుకు వెళ్తామని అన్నారు. దాంతో పాటు నగరంలో మరో పెద్ద సమస్య డ్రగ్స్.. డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతాం.. ఈగల్ టీంను కూడా మరింత బలోపేతం చేస్తాం.. ప్రభుత్వం కూడా డ్రగ్స్‌పై సీరియస్‌గా ఉందని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ పోలీసులు టాప్ ప్రయారిటీ డ్రగ్స్ నివారణే. దాంతో పాటు సైబర్ నేరాలపై కూడా దృష్టి పెడతాం. వృద్ధులు సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్ట్ లాంటి వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డబ్బుల అత్యాశకు పోయి ఉన్న డబ్బులు పోగొట్టుకుంటున్నారు. అలాంటి వారికి సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తాం. ఇక నుంచి బెట్టింగ్ యాప్స్‌పై కూడా ఫోకస్ ఉంటుంది.. ఎవరూ బెట్టింగ్ యాప్స్ ప్రోత్సహించొద్దు. కల్తీ ఆహారం, కల్తీ కల్లు, డ్రంక్ అండ్ డ్రైవ్ ఇలా అందరిపై నిఘా పెడతామనిఅన్నారు. ఆడపిల్లలు.. చిన్న పిల్లలపై నేరాలకు పాల్పడితే ఊరికోము..ఉంటుంది. ఆడపిల్ల జోలికి వెళ్ళేటపుడు ఇంట్లో తల్లి పిల్లను గుర్తు తెచ్చుకోవాలి.. అలాంటి ట్రీట్మెంట్ ఇస్తాం.. ప్రజల వెంట హైదరాబాద్ పోలీసులు ఎల్లప్పుడూ ఉంటారు.. ప్రజలకు నేను ఎప్పుడూ అందుబాటులో ఉంటాను.. అని సజ్జనార్ భరోసా ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్‌పై కూడా రివ్యూ చేస్తాం.. అనంతరం తదుపరి చర్యలపై ఆలోచిస్తామని అన్నారు. రౌడీ షీటర్లు జాగ్రత్తగా ఉండాలని మరోసారి హెచ్చరించారు.

## వెనుకబడిన ప్రాంతాలకు ఆ నిధులే కీలకం...
## నిర్మలా సీతారామన్ కు వివరించిన సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

నిర్మలా సీతారామన్‌తో సమావేశమై ఈ మేరకు ఒక వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ఈ నిధులే కీలకమని ఆయన నొక్కిచెప్పారు. దేశంలోని తూర్పు ప్రాంతాల్లో ఉన్న రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి కోసం పూర్వోదయ పథకానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఏపీపై దృష్టి పెట్టాలని సీఎం విజ్ఞప్తి చేశారు. పూర్వోదయ పథకంలో భాగంగా బీహార్, జార?ండ్, పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేశారు. పూర్వోదయ నిధులతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్టు కేంద్ర ఆర్థిక మంత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. రాయలసీమలో హార్టికల్చర్, ఉత్తరాంధ్రలో కాఫీ పంట ఉత్పత్తులు, జీడి, కొబ్బరి తోటలు, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్‌ను ప్రోత్సహించేలా ప్రణాళికలు రూపొందించినట్లు సీఎం తన విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. ఈ రంగాల్లో చేపట్టే ప్రాజెక్టులకు కేంద్రం పూర్వోదయ పథకంలో నిధులు కేటాయిస్తే మంచి ఫలితాలు వస్తాయని వివరించారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఎకనమిక్ డెవలప్మెంట్ కు పూర్వోదయ పథకం అమలు ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. వెనుక బడిన ప్రాంతాల ఆర్థిక అభివృద్ధికి దోహదం చేసేలా ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాలని సీఎం చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ ను కోరారు. అనంతరం కేంద్ర జలశక్తి శాఖామంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. పోలవరం పనుల పురోగతిని గురించి కేంద్రమంత్రికి సీఎం వివరించారు.

## సినీ ప్రముఖులతో హైదరాబాద్
## సైబర్ క్రైమ్ పోలీసుల కీలక భేటీ.. 'ఐబొమ్మ'కు షాక్!

మొదటి పేజి తరువాయి

చేస్తున్న బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులే పైరసీ ముఠాలకు నిధులు సమకూరుస్తున్నారనే చేదు నిజం



వారిని తీవ్రమైన షాక్‌కు గురి చేసింది. ఈ విషయం తెలియడంతో, భవిష్యత్తులో బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన ఎలాంటి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనకూడదని టాలీవుడ్ ఏకగ్రీవంగా నిర్ణయించుకుంది. ఇటీవల భారీ పైరసీ ముఠాను అరెస్ట్ చేసిన హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు, ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేసేందుకు మంగళవారం నగరంలో సినీ పరిశ్రమ పెద్దలతో ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అగ్ర హీరోలు చిరంజీవి, నాగార్జున, వెంకటేశ్, నాని, నాగచైతన్యతో పాటు ప్రముఖ నిర్మాత దిల్ రాజు, పలువురు దర్శకులు, డిజిటల్ మీడియా కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీసులు ఒక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పైరసీ ముఠాల పనితీరును వివరించారు. సినిమాలు థియేటర్లలోకి రాకముందే హెచ్‌డీ క్వాలిటీ ప్రింట్లు ఎలా బయటకు వస్తున్నాయో చూసి అందరూ ఆశ్చర్యపోయారు. డిజిటల్ మీడియా సంస్థల సర్వర్లలో ఉన్న బలహీనమైన సైబర్ భద్రతను ఆసరాగా చేసుకుని హ్యాకర్లు సినిమాలను దొంగిలిస్తున్నారని పోలీసులు తెలిపారు. ఈ హ్యాకర్లకు, పైరసీ ముఠాలకు బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు భారీగా డబ్బు చెల్లిస్తున్నారని ఆధారాలతో సహా వివరించారు. ఈ మొత్తం వ్యవహారం తెలుసుకున్న డిజిటల్ మీడియా కంపెనీలు తమ సైబర్ భద్రతా వ్యవస్థలను పటిష్ఠం చేసుకుంటామని, సర్వర్ల రక్షణ కోసం మరింత ఖర్చు చేస్తామని హామీ ఇచ్చాయి. తెలుగు సినిమా పరిశ్రమను కాపాడటానికి పోలీసులు చేస్తున్న కృషిని హాజరైన సినీ ప్రముఖులందరూ మనస్ఫూర్తిగా అభినందించారు.

ఐబొమ్మకు షాక్!

పైరసీ ముఠా గుట్టురట్టు చేసిన హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు త్వరలోనే ఓటీటీ పైరసీ కంటెంట్ సైట్ అయిన 'ఐబొమ్మ' నిర్వాహకులను పట్టుకుంటామని చెప్పారు. దాదాపు రూ.2 కోట్లు ఖర్చు చేసి, అధునాతన పరికరాలు వాడి పైరసీ ముఠాను పట్టుకున్నామని, త్వరలో 'ఐబొమ్మ' నిర్వాహకులను కూడా అరెస్ట్ చేస్తామని సీపీ ఆనంద్ వెల్లడించారు.

# హైదరాబాద్‌లో తెలుగు తల్లి ఫ్లైఓవర్ పేరు మార్చిన ప్రభుత్వం

మొదటి పేజి తరువాయి

తెలుగు తల్లి ఫ్లైఓవర్ను తెలంగాణ తల్లి ఫ్లైఓవర్గా పేరు మార్చడానికి సంబంధించి ఒక ప్రతిపాదనను ఆమోదించింది. ఈ ప్రతిపాదనను సాధారణ అజెండా అంశాలలో భాగం కాకుండా జనరల్ బాడీ సమక్షంలో ఆమోదానికి పెట్టారు. కమిటీ ఆమోదించిన మరొక ప్రతిపాదన GHMC ఔట్సోర్సింగ్ కార్మికులు, శానిటేషన్ కార్మికుల జీతాల ఖాతాలను ప్రైవేట్ బ్యాంకు ఖాతాలు తెరవడం, వాటితో పాటు ప్రమాద బీమా, జీవిత భీమా లాభాలను అందించే నిర్ణయం తీసుకోవడంపై చర్చించారు.

ఔట్సోర్స్ / శానిటేషన్ కార్మికులకు బ్యాంకు ఖాతాలను ఎంపిక చేసిన బ్యాంకులో తెరవాలని ఆదేశాలు జారీ చేయనున్నారు. జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మొత్తం 24 ప్రతిపాదనలను ఆమోదించింది, వీటిలో సీసీ రోడ్లు, భూ సేకరణ, వీధి దీపాల నిర్వహణ పొడిగింపు, వివిధ ఇతర నిర్మాణ పనులు ఉన్నాయి. ట్రాఫిక్ రద్దీని తగ్గించడంలో భాగంగా 1.1 కిలోమీటర్ల మేర గతంలో ఈ ఫ్లైఓవర్ నిర్మించారు. హైదరాబాద్ లోని తెలుగు తల్లి ఫ్లైఓవర్




పేరును తెలంగాణ తల్లి ఫ్లైఓవర్గా మారుస్తూ జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఇటీవల నిర్ణయం తీసుకుంది. లోయర్ ట్యాంక్బండ్ నుంచి సెక్రటేరియట్ వరకు అనుసంధానమయ్యే ఈ ఫ్లైఓవర్ పేరు మార్పును గత వారం ఆమోదించారు.

హైదరాబాద్లో నిర్మాణంలో ఉన్న కొత్త ఫ్లైఓవర్లు

హైదరాబాద్ నగరంలో మొత్తం 53 ఫ్లైఓవర్లు ఉండగా, అందులో కీలకమైన వాటిలో తెలంగాణ తల్లి ఫ్లైఓవర్ ఒకటని చెప్పవచ్చు. కొండాపూర్- గచ్చిబౌలి వరకు ఏర్పాటు చేసిన పీజేఆర్ ఫ్లైఓవర్ హైదరాబాద్ నగరంలో నిర్మించిన చివరి ఫ్లైఓవర్. నగరంలో మరికొన్ని ఫ్లైఓవర్లు , అండర్ పాస్లు నిర్మాణంలో ఉండగా, కొన్ని ఆమోదం పొందాయి. 1.65 కిమీ పొడవైన ఒవైసీ హాస్పిటల్ ఫ్లైఓవర్ నిర్మాణంలో ఉంది. 18.5 కిమీతో జెబిఎస్ - తుముకుంట ఫ్లైఓవర్ భారతదేశంలో అతి పొడవైనదిగా మారబోతోంది. 2.56 కిమీ పొడవైన నల్గొండ క్రాస్ రోడ్ - ఒవైసీ జంక్షన్ ఫ్లైఓవర్ నిర్మాణంలో ఉంది. 6.4 కి.మీ పొడవైన ఉప్పల్ - నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో ఉంది. 1.2 కి.మీ పొడవైన అంబర్పేట ఫ్లైఓవర్ ఆమోదం పొందింది. ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు నగరంలో 8 అండర్ పాస్ లు సేవలు అందిస్తున్నాయి.

# మరోసారి టారిఫ్ బాంబు పేల్చిన ట్రంప్.. ఈసారి వాటిపైన !!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి టారిఫ్ బాంబ్ పేల్చారు. "అమెరికా ఫస్ట్" అజెండా కింద భారీ టారిఫ్‌లను ప్రకటించారు. ప్రత్యేకంగా కలప (లంబర్), టింబర్ ఉత్పత్తులు, కిచెన్ క్యాబినెట్‌లు, బాత్రూమ్ వానిటీలు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌లపై కొత్త సుంకాలు విధించనున్నట్లు వైట్‌హౌస్ వెల్లడించింది. ఈ నిర్ణయం దేశీయ కలప ఉత్పత్తిని ప్రోత్సహించి.. అమెరికా పారిశ్రామికతను పెంచడమే లక్ష్యంగా తీసుకున్న నిర్ణయమని ట్రంప్ తెలిపారు.

కొత్త సుంకాల వివరాలు..

కొత్త నిబంధనల ప్రకారం సాఫ్ట్‌వుడ్ లంబర్, టింబర్ దిగుమతులపై 10 శాతం సుంకం.. కిచెన్ క్యాబినెట్‌లు, వానిటీలు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌లపై 25 శాతం సుంకం అమల్లోకి రానున్నాయి. ఇవి అక్టోబర్ 14, 2025 నుండి అమలులోకి వస్తాయి. అయితే ట్రంప్ ఇటీవల ట్రూత్ సోషల్‌లో చేసిన ప్రకటనలో వచ్చే ఏడాది జనవరి 1 నుండి ఈ రేట్లు మరింత పెరగవచ్చని సూచించారు. క్యాబినెట్‌లపై 50 శాతం, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై 30 శాతం వరకు అదనపు సుంకాలను విధించాలనే ఆలోచన ఉందని ఆయన వెల్లడించారు. అయితే ఫర్నిచర్ ధరలు ఇప్పటికే పెరుగుతున్న పరిస్థితిలో ఈ నిర్ణయం వినియోగదారులపై మరింత భారాన్ని మోపనుంది. 2025 ఆగస్టు నాటికి, గత సంవత్సరం ఇదే



సమయంలో పోలిస్తే ఫర్నిచర్ ధరలు 4.7 శాతం పెరిగాయని బ్యూరో ఆఫ్ లేబర్ స్టాటిస్టిక్స్ సమాచారం చెబుతోంది. ముఖ్యంగా లివింగ్ రూం, డైనింగ్ రూంల కోసం ఉద్దేశించిన ఫర్నిచర్ ధరలు గత 12 నెలల్లో 9.5 శాతం వరకు ఎగసిపడ్డాయి. ఇప్పుడు కొత్త టారిఫ్‌లు అమల్లోకి వస్తే ధరలు మరింత ఎగబాకే అవకాశముంది. వైట్‌హౌస్ ఈ చర్యలకు జాతీయ భద్రత కోణాన్ని కూడా జోడించింది. కలప ఉత్పత్తులు కేవలం వాణిజ్య అవసరాలకే కాకుండా రక్షణ రంగ కార్యకలాపాలకు కీలకమని వాణిజ్య కార్యదర్శి హోవార్డ్ లుట్నిక్ నివేదికలో పేర్కొన్నారు. ఆయన వివరించిన ప్రకారం, కలప యుద్ధ విభాగం మౌలిక వసతుల నిర్మాణంలో, మందుగుండు సామగ్రి రవాణాలో, క్షిపణి రక్షణ వ్యవస్థల్లో, అణు పునఃప్రవేశ వాహనాల థర్మల్ ప్రొటెక్షన్ సిస్టమ్‌లలో కూడా వినియోగించబడుతుందన్నారు.

అంతర్జాతీయ ప్రతిస్పందనలు..

చైనా, వియత్నాం వంటి దేశాలు అమెరికాకు ప్రధానంగా ఫర్నిచర్ సరఫరా చేస్తున్నాయి. 2024లో ఈ రెండు దేశాలు మాత్రమే 12 బిలియన్ డాలర్ల విలువైన ఫర్నిచర్‌ను అమెరికాకు ఎగుమతి చేశాయి. ఇప్పుడు ఈ కొత్త టారిఫ్‌లతో ఆ దేశాలపై నేరుగా ప్రభావం చూపనుంది. చైనా ఇప్పటికే స్పందిస్తూ, టారిఫ్ యుద్ధంలో ఎవరూ గెలవరని విమర్శించింది. ట్రంప్ ప్రకటనలతో అమెరికా ఫర్నిచర్ కంపెనీల షేర్ల మార్కెట్‌లో తీవ్ర ప్రతికూల ప్రభావం పడింది. ఇక ఇప్పటికే అమెరికా వెలుపల నిర్మించే సినిమాలపై 100 శాతం అదనపు సుంకాలను విధించనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఇది భారతీయ చిత్ర పరిశ్రమపై తీవ్ర ప్రభావం చూపనుంది. అంతే కాకుండా %౧1 దీ% వీసాల విషయంలో సైతం ట్రంప్ వైఖరి పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## రాకపోకలకు అడ్డంకిగా మారిన బురద

గోధుమ గూడ రైల్వే బ్రిడ్జి వద్ద ఇబ్బంది పడుతున్న ప్రజలు

పేరుకుపోయిన బురదను తొలగించాలంటున్న వాహనదారులు





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మండలంలోని గోధుమగూడ గ్రామ సమీప రైల్వే బ్రిడ్జి కింద బురద ఎక్కువగా పేరుకుపోవడంతో సుమారు 20 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిరోజూ వికారాబాద్ పట్టణానికి రైతులు పాలు, కూరగాయలు, పూలు తీసుకువెళ్తుంటారు. అయితే గత వారం రోజులుగా కురుస్తున్న విపరీత వర్షాల కారణంగా సమస్య మరింత తీవ్రరూపం దాల్చి రాకపోకలకు ఆటంకం కలుగుతోంది. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు సహా ప్రతిరోజూ ప్రయాణించే ప్రజలకు ఈ బురద పెద్ద అడ్డంకిగా మారింది. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు ముందుకు రావాలని, మురుగు నీరు, బురద తొలగింపు పనులు వెంటనే చేపట్టాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన డిప్యూటీ ఈఈ పీఆర్ ఆర్.గిరిధర్ కు సన్మానం




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పంచాయిరాజ్ ఇంజనీరింగ్ విభాగంలో దశాబ్ధాలుగా సేవలందించిన ఆర్.గిరిధర్ కు ఘన సన్మానం చేశారు. ఇటీవల ఎల్లారెడ్డి డివిజన్ డిప్యూటీ ఈఈగా పని చేస్తూ ఆర్.గిరిధర్ పదవి విరమణ పొందడంతో సిఐడి సిఐ ఆంజనేయులుతో పాటు స్నహితులు సన్మానించారు. 41 సంవత్సరాలు పాటు పంచాయిరాజ్ శాఖలో వివిధ హెూదాల్లో పని చేసిన గిరిధర్ ఈ నెల పదవి విరమణ పొందారు. గతంలో గిరిధర్ జనగామా, ధర్పల్లి, జక్రాన్ పల్లి, కామారెడ్డి, తాడ్వాయిలో ఏఈగా పని చేశారు. ప్రస్తుతం ఎల్లారెడ్డి పీఆర్ విభాగంలో ఈఈగా పని చేస్తూ రిటైర్డ్ అయ్యారు. దీంతో స్నేహితులు, బంధువులు ఆర్.గిరిధర్ ను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో భార్య ఉమాదేవి, కూతుళ్ళు ప్రవళిక, ప్రవర్ధిని, శ్రీనివాస్, ఆర్.శ్రీధర్, స్నేహితులు సిఐ ఆంజనేయులు, ప్రకాష్, పోచపురం ఎల్లన్న, ఎడపల్లి నర్సింగ్ తదితరులున్నారు.

## 32 సెల్ ఫోన్ల రికవరి

బాధితులకు అందజేసిన 3వ టౌన్ ఎస్సై హరిబాబు




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని 3వ టౌన్ పరిధిలో పోగొట్టుకున్న సెల్ ఫోన్లను రికవరి చేసి బాధితులకు అందజేసినట్లు మూడో టౌన్ ఎస్ఎచ్ఓ హరిబాబు తెలిపారు. బాధితులు పోగొట్టుకున్న సెల్ ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేయడానికి ఒక కానిస్టేబుల్ ను కేటాయించినట్లు తెలిపారు. మూడో టౌన్ పరిధిలో పోగొట్టుకున్న 32 సెల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు పేర్కొన్నారు. ఎవరైనా మొబైల్ పోగొట్టుకుంటే వెంటనే సీఈఐఆర్ పోర్టల్ లో రిపోర్ట్ చేయాలని, సిమ్ కార్డ్ బ్లాక్ చేసి కొత్త సిమ్ తీసుకోవాలని ఎస్ హెచ్ వో సూచించారు.

## పదవీ విరమణ ఘనంగా వీడుకోలు






**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** గోపాలపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తించిన పి. ప్రశాంత్ రెడ్డి, అసిస్టెంట్ సబ్-ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, పదవీ విరమణ సందర్భంగా సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ జి. శంకర్ రాజు, ఇన్‌స్పెక్టర్ ఎం. రవి కుమార్ సహా స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. ప్రశాంత్ రెడ్డి ని శాలువాతో సన్మానించి, ఆయన సేవల పట్ల కృతజ్ఞతలు తెలిపారు. దీర్ఘకాలిక అంకితభావంతో పోలీస్ శాఖకు విశేష సేవలు అందించినందుకు ఆయనను ప్రశంసించారు. భవిష్యత్ జీవితం ఆరోగ్యవంతంగా, ఆనందకరంగా, సాఫల్యవంతంగా సాగాలని అందరూ ఆకాంక్షించారు.

## అప్పరెడ్డిగూడ గ్రామంలో బతుకమ్మ వేడుకలు

పాల్గొన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దంపతులు



**అక్షర విజేత షాద్నగర్ :** సద్దుల బతుకమ్మ గొప్పతనం తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని ఎమ్మెల్సీ నాగర కుంట నవీన్ రెడ్డి అన్నారు. షాద్నగర్ లోని అప్పరెడ్డి గూడ గ్రామంలో రాత్రి జరిగిన బతుకమ్మ సంబరాల వేడుకులకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దంపతులు హాజరై బతుకమ్మ సంబరాల్లో మహిళలతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జెకె నర్సిములు, గ్రామ కమిటీ అధ్యక్షులు దివిటి నర్సిమ,బండి నరసింహులు ఆవల శ్రీశైలం,నాగుల నరసింహ నాగుల రవి, అబే కృష్ణ,బండి రాఘవేందర్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహాగౌరీ దేవీ అలంకారంలో వన దుర్గాదేవి



అమ్మవారి సేవలో మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి దంపతులు





**అక్షరవిజేత, పాపన్నపేట :** మహాగౌరీ దేవి అలంకారంలో ఏడుపాయల వనదుర్గాదేవి భక్త జనావళికి దర్శనమిచ్చారు. దుర్గామాత అమ్మవారిని మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. శ్రీ ఏడుపాయల పుణ్యక్షేత్రం లో దేవీశరన్నవ రాత్రుల మహెూత్సవాలు వైభవోపేతంగా అంగరంగవైభవంగా దుర్గానామస్మరణలతో భక్తితన్మయంతో మారుమ్రోగుతున్నాయి. దేవీశరన్నవ రాత్రుల ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజైన మంగళవారం ఉత్సవ మండపంలో మహాగౌరీదేవి అమ్మవారు అలంకారంలో పట్టువస్త్రంలో వన దుర్గాదేవి భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవారం ఉదయం ఆలయ రాజగోపురంలో దుర్గాభవాని అమ్మ వారికి, గోకుల్ షెడ్ లోని ఉత్సవ మండపంలో మహాగౌరీదేవి అలంకారంలో ఉన్న దుర్గాదేవి అమ్మవారికి వేద బ్రాహ్మణ పండితులు ఆర్ శంకర్ శర్మ, పార్థీవశర్మ, మురళీధర్, రాజేష్ శర్మ ల ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల విశేష పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి దంపతులు, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జి విష్ణువర్ధన్ రెడ్డి,మండల సర్పంచ్ ల ఫోరమ్ మాజీ అధ్యక్షులు కుమ్మరి జగన్,మాజీ మార్కెట్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి,మాజీ డైరెక్టర్ సాయిరెడ్డి, మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి తదితరులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదితర నాయకులు,భక్తులు అమ్మవారికి కుంకుమార్చన విశేషాలంకరణ పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి భక్తుల పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు ను స్వీకరించారు. ఏడుపాయల్లో దేవీ శరన్నవరాత్రుల మహెూత్సవాలతో ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోంది. అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# పకడ్బందీగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు చర్యలు







జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

స్థానిక సంస్థల ఎన్నికలపై మీడియా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్.

**అక్షర విజేత ఖమ్మం కలెక్టరేట్:-** ఖమ్మం జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మీడియా సమావేశం నిర్వహించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ** రాష్ట్రంలో ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలను రెండు విడతలలో, గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతలలో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమీషనర్ షెడ్యూల్ విడుదల చేసిందని, అదే ప్రకారం ఖమ్మం జిల్లాలో ఎన్నికలు జరుగుతాయని అన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనందున గ్రామీణ ప్రాంతాల్లో ఎం.సి.సి. కోడ్ అమలు కావడం జరుగుతుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 20 మండలాల్లో 571 గ్రామ పంచాయతీలు, 5214 వార్డులు, 99 షెడ్యూల్డ్ ప్రాంతం గ్రామ పంచాయతీలు, 461 నాన్ షెడ్యూల్డ్ ప్రాంతం గ్రామ పంచాయతీలు, జిల్లా వ్యాప్తంగా 5214 గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్లు, 737 పోలింగ్ లోకేషన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎం.సి.సి. కోడ్ అమలులో భాగంగా 20 ఎఫ్.ఎస్.టి, 16 ఎస్.ఎస్.టి. టీములను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 20 జెడ్పిటిసి స్థానాలకు 4 ఎస్టీ, 4 ఎస్సీ, 8 బీసీ, 4 అన్ రిజర్వ్ క్యాటగిరి కేటాయించామని, 283 ఎంపీటీసీ స్థానాల్లో 50 ఎస్టీ, 58 ఎస్సీ, 103 బీసి, 72 అన్ రిజర్వ్ క్యాటగిరి కేటాయించామని, 20 ఎంపీపీ స్థానాల్లో 5 ఎస్టీ , 4 ఎస్సీ, 8 బీసి, 3 అన్ రిజర్వ్, 571 గ్రామ పంచాయతీ స్థానాలకు 171 ఎస్టీ , 110 ఎస్సి, 190 బీసీ, 100 అన్ రిజర్వ్ క్యాటగిరిలో కేటాయించామని అన్నారు. జులై 10 వరకు నమోదు అయిన ఓటర్ల వివరాల ప్రకారం పురుషులు 3,88,243, మహిళలు 4,14,425, ఇతరులు 22 మంది కలిపి మొత్తం 8,02,690 మంది ఓటు వేసే అవకాశం ఉందని, ప్రతి విడతలో గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ కు అనుగుణంగా నామినేషన్, పరిశీలన, పోలింగ్ తేదీలు నిర్ణయించామని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి ఎన్నికల నిర్వహణకు అవసరమైన వసతులు ఉన్నాయో లేదో చెక్ చేస్తున్నారని, పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా విధులు కేటాయిస్తామని అన్నారు. మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. స్క్రూటినీ చేసిన తర్వాత అప్పీల్ కు అవకాశం కల్పించి డిస్పోజల్ కొరకు ఒక రోజు కేటాయించడం జరిగిందని, సోమవారం నుండి ఎం.సి.సి. అమలులోకి రావడం జరిగిందని, ఎన్నికల నియమావళి తప్పకుండా పాటించాలని, పోలీస్ బందోబస్తు కూడా తగినంతగా ఉన్నదని, ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మల్లి బాబు యాదవ్







**అక్షర విజేత కామేపల్లి:-** శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కామేపల్లి మండలంలో పండితాపురం గ్రామంలో కొమ్మినేపల్లి శరత్ సెంటర్, కొత్త కాలనీ తిరపయ్య సెంటర్ మరియు పలు మండపాలను సందర్శించి కొలువై ఉన్న అమ్మవారి ని మాజీ జెడ్పిటిసి బిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ దర్శించుకుని విశేష పూజలు నిర్వహించారు. సృష్టిలో శక్తికి ధైర్యానికి ప్రతిరూపం దుర్గా అమ్మవారని, అమ్మవారి దయవలన ప్రతి ఒక్కరి జీవితంలో సుఖశాంతులు ఉండాలని, అదేవిధంగా గ్రామాలలో పంటల తో పచ్చగా కళకళలాడాలని, కోరుకున్నారు. తదనంతరం కొత్త కాలనీ సెంటర్లో మేరా మాయాడి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నాయక్ యువసేన యూత్ నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్ని మల్లి బాబు యాదవ్ ప్రారంభించారు. తదనంతరం గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ అర్హులైన ఇండ్లు లేని ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇండ్లు మంజూరు అవుతాయని, రాని వాళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వీలైనంత తొందరగా నిర్మించుకోవాలని, ప్రతి సోమవారం నిర్మాణం స్థాయిని బట్టి నేరుగా లబ్ధిదారుల ఖాతాలోనే బిల్లులు పడతాయని తెలిపారు. వచ్చే నెల 9వ తారీకు నుండి జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో ఇచ్చిన మాటకు కట్టుబడి పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి హయాంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి మనమంతా పూర్తి మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని, పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, మేకల మల్లికార్జునరావు, ఎస్ కె రబ్బానీ పాషా, మేకల లక్ష్మీనారాయణ శీలం పుల్లయ్య, చల్ల మల్లయ్య మేకల మహేష్, భూక్య నాగేంద్రబాబు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, పాటిబండ్ల ప్రసాదు బాధావత్ నాగరాజు దేరంగుల తిరపయ్య, బండి లక్ష్మీనర్సు, లకావత్ మహేష్, ఎం కృష్ణ ప్రసాద్, బోడ నాగు, బానోత్ సీతారాములు బానోతు ముత్తయ్య, జగపతిబాబు, భాను శ్రీను గుగులోతు ఉపేందర్, జన్నారపు లింగయ్య, దారావత్ రవి, పిచ్చయ్య, ధరావత్ ఉపేందర్ నంద రవి, దారవత్ మోహన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఒక రాధ కోసం ఇద్దరు క్రిష్ణుల గొడవ


గొడవలో ఇద్దరికి గాయాలులి

వివాహేతర సంబందమె గొడవకు కారణం



**అక్షర విజేత గోపాలపట్నం :** గ్రేటర్ విశాఖ గోపాలపట్నం దరి నార్త్ సింహాచలం దరి విధులకు వెలుతున్న తరుణంలొ నాపై గుర్తుతెలియని వ్యక్తి దాడిచేసి గాయపరిచాడని లోకొ పైలెట్ గౌరి నాయుడు స్థానిక పోలీసు స్టేషన్ లొ పిర్యాదు చేసాడు, అయితె పోలీసుల విచారణలో అసలు ట్విస్ట్ బయటపడింది, వివాహేతర సంబందమె ఈ గొడవకు కారణమని తేలింది, పోలీసులు అందించిన వివరాల ప్రకారం కొత్త పాలెం గణపతి నగర్ లొ గల సునీల్ రెసిడెన్సీ లొ నివాసం ఉంటున్న రైల్వే ఉద్యోగినితొ గతకొంతకాలంగా వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు గౌరి నాయుడు, గౌరి నాయుడు కన్నా ముందు నుండె నాగరాజు అనె వ్యక్తితో ఆ మహిళకు సంబంధం ఉంది, అయితే గౌరి నాయుడు గత శనివారం రాత్రి ఒంటిగంట ప్రాంతంలో ఆ మహిళ ఇంటికి రావటాన్ని అప్పటికే అక్కడ ఉన్న నాగరాజు చూసి గౌరి నాయుడు పై కత్తి దాడి చేయగా తగిలిన స్వల్ప గాయాలతొ గౌరి నాయుడు హాస్పటల్ లొ జాయిన్ అయ్యాడు, అయితే తమ మద్య ఉన్న వివాహేతర సంబంధం బయట పడుతుంది అనె ఉద్దేశంతో గుర్తుతెలియని వ్యక్తి నాపై దాడిచేసాడంటూ గౌరి నాయుడు పోలిసులకు పిర్యాదు చేయగా, పోలిసుల విచారణ లొ మొత్తం తంతంతా బయటపడింది, దాడిచేసిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు,గాయపడ్డ గౌరి నాయుడు తొ పాటు ఆ మహిళ కూడా ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది.

## మహా రుద్రయాగ కమిటీని సన్మానించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ



**అక్షర విజేత/పరకాల ప్రతినిధి :** పరకాల పట్టణం లో నవంబర్ 3 సోమవారం రోజున కుంకుమేశ్వర స్వామి దేవస్థానం ఆలయంలో కార్తీక మాస మహా రుద్రయాగ మహెూత్సవం ఏర్పాటు చేయగా పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ నీ హనుమకొండలోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన మహా రుద్రయాగ కమిటీ సభ్యులు, ఈ మహా రుద్ర యాగానికి నా వంతు సహకారాలు అందిస్తానని ఈ యాగానికి కావలసిన సౌండ్ సిస్టం ఏర్పాటు చేస్తానని, కమిటీ సభ్యులను సన్మానించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో మహా రుద్ర యాగ కమిటీ సభ్యులు కుంకుమేశ్వర ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, ఎర్రం లక్ష్మణ్, పిట్ట వీరస్వామి, పంచగిరి శ్యామ్, గందె రవి, ఆలయ డైరెక్టర్ తోట రవి తదితరులు పాల్గొన్నారులి

# ఎమ్మెల్యే భూపతిరెడ్డిని పరామర్శించిన నేతలు





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు రేకులపల్లి భూపతిరెడ్డి మాతృమూర్తి అంత్యక్రియలు ముగిసాయి. మంగళవారం నగర శివారులోని బైపాస్ రోడ్డులో గల ఎమ్మెల్యే నివాసం నుంచి అంతిమయాత్ర గూపన్ పల్లి వైకుంఠదామం వరకు సాగింది. అక్కడ భూపతిరెడ్డి తల్లి లక్ష్మీనర్సమ్మ అంత్యక్రియలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అంతకు ముందు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని ఆర్మూర్ ఎమ్మెల్యేలు ధన్ పాల్ సూర్యనారాయణ, పైడి రాకేష్ రెడ్డిలు పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యేలు మండవ వెంకటేశ్వర్ రావు, యెండల లక్ష్మీనారాయణ, ఈరవత్రి అనిల్ తో పాటు మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, వైద్యులు కవితారెడ్డి, నీలి రాంచందర్ తదితరులున్నారు.

# ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ పార్టీ ప్రముఖులతో మీడియా సమావేశం

**అక్షర విజేత ఖమ్మం:** ఎంపీ వద్దిరాజు ఎమ్మెల్సీ మధు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర, కందాళ, చంద్రావతి,జెడ్పీ మాజీ ఛైర్మన్ లింగాల తదితర ప్రముఖులతో కలిసి విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకుల అరాచకాలు, దౌర్జన్యాలుపెచ్చుమీరిపోయాయని, ప్రధాన ప్రతిపక్షానికి చెందిన వారిపై అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురి చేస్తున్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మండిపడ్డారు.అధికార పార్టీ నాయకుల ప్రోద్బలంతో పోలీసులు వేధింపులకు గురి చేయడంతో బానోత్ రవి ఆత్మహత్యకు యత్నించడం జరిగిందన్నారు.ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,కందాళ ఉపేందర్ రెడ్డి,బానోత్ చంద్రావతి, జెడ్పీ మాజీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్ తదితర నాయకులతో కలిసి ఖమ్మం తెలంగాణ భవన్ లో మంగళవారం విలేకరులతో మాట్లాడారు.ఈ జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు అభివృద్ధిపై దృష్టి సారించకుండా ప్రధాన పక్షానికి చెందిన నాయకులను రాజకీయంగా అణచివేయాలని ప్రయత్నిస్తున్నారని ఎంపీ రవిచంద్ర ఆవేదన చెందారు.ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించే,వార్తలు రాసే వారిపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడం రాష్ట్రమంతటా కూడా నిత్యకృత్యంగా మారిందని ఎంపీ రవిచంద్ర ఆందోళన వ్యక్తం చేశారు.అధికార పార్టీ నాయకుల దురాగతాలను వ్యతిరేకిస్తూ ప్రత్యక్ష కార్యాచరణకు దిగాలని బీఆర్ఎస్ శ్రేణుల నుంచి వత్తిళ్లు ఉన్నా కూడా శాంతియుత పరిస్థితులకు భంగం కలుగొద్దనే ఉద్దేశంతో




ఆగిపోయామని ఎంపీ రవిచంద్ర చెప్పారు.బీఆర్ఎస్ నాయకుడు రవిని వేధిస్తున్న వారిపై పోలీసులు ఇప్పటి దాక కేసు నమోదు చేయకపోవడం బాధాకరమన్నారు.అధికార పార్టీకి చెందిన నాయకులు పోలీసులను ప్రయోగించి బీఆర్ఎస్ వారిపై ఎన్ని అణచివేత చర్యలకు పాల్పడినా కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ విజయఢంకా మోగించడం తథ్యమని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు.సమావేశం అనంతరం రవిచంద్ర,మధు, వెంకటవీరయ్య, ఉపేందర్ రెడ్డి, చంద్రావతి,కమల్ రాజ్,ఉప్పల వెంకట రమణ,ఖమర్,బెల్లం వేణు తదితర నాయకులు నగర పోలీసు కమిషనర్ సునీల్ దత్ ను కలిసి రవిని వేధింపులకు గురి చేస్తున్న వారిపై కేసు నమోదు చేసి,చట్ట ప్రకారం శిక్షించాలంటూ వినతిపత్రం అందజేశారు.




# ఘనంగా జరిగిన సద్దుల బతుకమ్మ సంబరాలు



## అన్నారుగూడెంలో హెూరెత్తిన బతుకమ్మ జోరు

### అత్యధిక మంది ప్రజానీకంతో పోటెత్తిన అన్నారుగూడెం.

**అక్షర విజేత అన్నారుగూడెం:-** అన్నారుగూడెం గ్రామంలో ఆ మండల మాజీ ఎంపీపీ, స్థానిక యువ నాయకులు దొడ్డ శ్రీనివాసరావు నేతృత్వంలో ప్రతి ఏటా బతుకమ్మ ఉత్సవాలు అంగరంగ వైభవంగా, కనివిని ఎరుగని రీతిలో అన్నారుగూడెం గ్రామంలో అంకమ్మ తల్లి దేవాలయం నందు జరుగుతున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ సంవత్సరం కూడా మునుపెన్నడూ జరగని విధంగా ఎంతో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు.ఈ బతుకమ్మ ఉత్సవాలలో అన్నారుగూడెం గ్రామ ఆడపడుచులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని కోలాట నృత్యాలు చేస్తూ, గౌరీ దేవికి ప్రత్యేక పూజ ఆరాధనలు చేస్తూ ప్రతిరోజు అనేక రకాల పూలతో బతుకమ్మలను పేర్చి గ్రామమంతా అంకమ్మ దేవాలయానికి చేరుకొని బతుకమ్మ పాటలతో ఎంతో ఉత్సాహంగా గడుపుతారు. ఈ క్రమంలో సోమవారం రాత్రి సద్దుల బతుకమ్మ లతో ఆడపడుచులంతా కోలాట నృత్యాలతో,డీజే పాటలతో,యువత కేరింతలతో,సాంస్కృతిక ప్రదర్శనలతో గ్రామం దద్దరిల్లేలా అశేష జన సమూహంతో పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. అర్ధరాత్రి రెండు గంటలకు పైగా ర్యాలీ నిర్వహించి స్థానికంగా ఉన్న చెరువులో బతుకమ్మలను పోయిరా బతుకమ్మ పోయిరావమ్మా.. మల్లిచ్చే నాటికి




మమ్మల్ని చల్లంగా చూడమ్మా... అంటూ బతుకమ్మలను సాగనంపారు. ఈ కార్యక్రమాలను ఉద్దేశించి తల్లాడ మాజీ ఎంపీపీ,బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు,స్థానిక అంకమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ దొడ్డ శ్రీనివాసరావు మాట్లాడుతూ.ఈ నవరాత్రులు దేవి పూజలో పాల్గొని బతుకమ్మ ఉత్సవాలను ఇంత పెద్ద ఎత్తున నిర్వహించిన నా ఆడపడుచులకు,అక్క చెల్లెళ్లకు,సహకరించిన స్థానిక ప్రజలకు,యువతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్నారుగూడెం మాజీ సర్పంచ్ దొడ్డ నిర్మల, బతుకమ్మ సాంస్కృతిక సంబరాల కన్వీనర్ దొడ్డ రమా,బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మారెళ్ళ దేవేందర్,ఆ పార్టీ యువజన నాయకులు పేరసాని నరసింహారావు, నాయకులు తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు,దిరిశాల శ్రీనివాసరావు,దొబ్బల శ్రీనివాసరావు,రాయపాటి నరసింహారావు,షేక్ హుస్సేన్ బేగ్,జానీ,గుమ్మ శ్రీనివాసరావు,గుమ్మ హరి,మహిళలు నున్నా వేణు,మారెళ్ళ స్వరూప రాణి,దొడ్డ మమత,నాగమణి తదితరులు పాల్గొన్నారు.



# కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామదేవతలకు పూజలు



**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం శుక్ల అష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొనిగ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతినెల గ్రామదేవతలకు నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భాగంగా పంచామృత అభిషేకం త్రివేణి సంగమ జలాభిషేకం అనంతరం పట్టు వస్త్రాలతో గ్రామ దేవతలను ప్రత్యేకంగా అలంకరించారు. పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోటగుళ్లు పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, కమిటీ సభ్యులు రౌతు కిషోర్,రాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రిని కలిసిన చేవెళ్ల బీజేపీ నాయకులు

## డా. మల్గారి వైభవ్, రెడ్డి,గణేష్ కుండే



**అక్షర విజేత,చేవెళ్ల :** నూతనంగా రాష్ట్ర బీజేవైఎం అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన గణేష్ కుండే బీజేపీ చేవెళ్ల మండల యువనాయకులు డా. మల్గారి వైభవ్, రెడ్డి,గణేష్ కుండేలు కేంద్ర హెూమ్ వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కరీంనగర్ లోని శ్రీ మహాశక్తిఅమ్మవారి దేవాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా రాష్ట్ర బీజేవైఎం అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన గణేష్ కుండేకు బండి సంజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు పార్టీ భాలోపేతానికి సమిష్టిగా అందరు కృషి చేయాలనీ తెలిపారు .ఈకార్యక్రమంలో బీజేపీ చేవెళ్ల మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు అనంత్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు పాండురంగారెడ్డి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం

## దుర్గాదేవి అనుగ్రహం అందరి పై ఉండాలి

## కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి

## తాళ్ల ఊకల్ లో భక్తులకు మహా అన్నదానం



**అక్షర విజేత మరిపెడ :** అన్నం పరబ్రహ్మ స్వరూపమని,అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న అని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మరిపెడ మండలం తాళ్ల ఊకల్ గ్రామంలో కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆయన దుర్గాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సనాతన ధర్మంలో అన్నదానానికి ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని, ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంత కలుగుతుందన్నారు. దుర్గమ్మ అనుగ్రహం అందరిపై ఉండాలని,సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సంవృద్ధిగా పండి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రశాంత వాతావరణంలో దసరా పండుగను ప్రశాంత వాతావరణంలో ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ అఫ్జల్,గ్రామ నాయకులు మచ్చ మురళి,తప్పట్ల శ్రీనివాస్,గందసిరి వెంకటేష్,రామగాని ఈశ్వర్ గౌడ్,నందరపు సాయిలు,నందరపు ఎల్లయ్య,కారింగుల రవి,తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాతగా బాలాజీ నగర్ ఎల్లమ్మ తల్లి




**అక్షరవిజేత,జనగామ :** జనగామ జిల్లా కేంద్రంలోని బాలాజీ నగర్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో నవరాత్రి సందర్భంగా అమ్మవారు తొమ్మిదో రూపం అయిన దుర్గామాత అలంకరణలో దర్శనమిచ్చారు. శక్తి స్వరూపిణి అయిన అమ్మవారి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని దుర్గతులు పోగొట్టాలని భక్తులు వేడుకున్నారు. అనంతరం సామూహిక కుంకుమార్చనలు చేయించారు. అమ్మవారికి ఎరుపు రంగు చీరతో ఎరుపు రంగు పూలతో దేదిప్యమానంగా అలంకరించి నైవేద్యాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి మారుపాక శ్యాం ప్రసాద్, దూడల శోభారాణి, లగిశెట్టి పద్మావతి,కన్న జ్యోతి, గట్టు విజయ, వీణ, తూముకుంట్ల విజయ, మినీలాపురం శోభా, కొలనుపాక సునీత, మాదారపు కల్పన, లలిత, జ్ఞానమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీఎమ్మెల్యే సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు

## కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు



**అక్షర విజేత:చిగురుమామిడి :** హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వొడితేల సతీష్ కుమార్ 60 వ జన్మదిన వేడుకలను చిగురుమామిడి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి హాజరై కార్యకర్తలు,నాయకులు, అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లను,పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా నిరంతరం శ్రమించిన మాజీఎమ్మెల్యే సతీష్ కుమార్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.రెండుసార్లు హుస్నాబాద్ ఎమ్మెల్యేగా గెలుపొంది పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా నిరంతరం పనిచేశారు అని చెప్పారు.రాబోయే ఎన్నికల్లో మరోసారి ఎమ్మెల్యేగా సతీష్ కుమార్ ను గెలిపించుకునేఅందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని నాయకులు పేర్కొన్నారు.హుస్నాబాద్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చెయ్యాలన్న లక్ష్యంతో పనిచేశారని,భవిష్యత్తులో సతీష్ కుమార్ మంత్రిగా హుస్నాబాద్ నియోజకవర్గానికి మరెన్నో సేవలందించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకట రమణారెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి,మాజీ వైస్ఎంపీపీ బేతి రాజిరెడ్డి,మాజీమండల అధ్యక్షుడు రామోజు కృష్ణమాచారి,నాయకులు సాంబారి కొమురయ్య,మిట్టపల్లి మల్లేశం,పెనుకుల తిరుపతి,కత్తుల రమేష్,బెజ్జంకి రాంబాబు,జక్కుల రవీందర్,సన్నీల్ల వెంకటేష్, హనుడ్ల సత్యనారాయణ,పెసరి రాజేశం,ముక్కెర సదానందం,బుర్ర తిరుపతి గౌడ్,పిల్లి వేణు,శ్యామకూర సంపత్ రెడ్డి, కాలువల సంపత్ రెడ్డి,తోడేటి శ్రీనివాస్,బోయిని రమేష్, అన్నాడి మల్లికార్జున్ రెడ్డి,గీట్ల తిరుపతిరెడ్డి,చింతపుల అంజయ్య, సన్నీల మల్లేష్,పిల్లి రమేష్,గడ్డం సాగర్ రెడ్డి, కార్యకర్తలు,నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం



**అక్షర విజేత ,గణపురం :** గణపురం మండలం ధర్మారావుపేట గ్రామంలో దేవి శరన్నవరాత్రుల వేడుకలలొ 9వ రోజు మహా అన్నదాన కార్యక్రమం గ్రామానికి చెందిన సింగం రాధమ్మ రాజవిరు కుటుంబం మహా అన్నదానానికి దాతలుగా అందించడం జరిగిందని శ్రీ ఉమామహేశ్వర సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు.మొదటగా అమ్మవారిని మహా దుర్గ అవతారంగా అలంకరణ చేసి పూజ కార్యక్రమం నిర్వహించి అనంతరం అన్నప్రసాద వితరణ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలొ సింగల్ విండో డైరెక్టర్ పూజారి రాజేందర్, మాజీ సర్పంచ్ గంపల రవీందర్ ,గ్రామస్తులు ఆకుల రవీందర్, వాలా నర్సింగరావు, ఆరెందల శంకరయ్య, ఆకుల శ్రీనివాస్ సమితి సభ్యులు ఆకుల దామోదర్, బెనికి రాజేందర్ ,దూలం శంకర్ ,పనికెలశివ కృష్ణ ,రత్నం మొగిలి ,కడారి బాబు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులతో అందరం బాగుండాలిబి

వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి



**అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట్:** దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో బాగుండాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గారు కోరారు.మంగళవారం రాజపేట, ఏదుల, చెన్నారం, గోపాల్పేట, పొల్కేపహాడ్, బుద్ధారం గ్రామంలో శరన్నవరాత్రుల్లో భాగంగా గ్రామాల్లో ప్రతిష్టించిన దుర్గ మాత మండపాలను సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా మండపాల వద్ద ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు.గ్రామస్తుల కోరిక మేరకు ఏదుల గ్రామంలోని పురాతన ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు.కార్యక్రమంలో గోపాల్పేట ఉమ్మడి మండలం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్యశీల రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్వతాలు, ఏదుల గ్రామ కాంగ్రెస్ నాయకులు సుఖేందర్ రెడ్డి, నాయకులు కొంకి వెంకటేష్, యాపర్ల రాంరెడ్డి, మధుసూదన్ గౌడ్, సురేష్ గౌడ్, సురేందర్, జానకి రాములు, రమేష్, శివన్న, అబ్దుల్లా, అచ్యుత రామారావు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఘనంగా ఆయుధపూజ

దేవీ నవరాత్రులలో భాగంగా ఏర్పాటు చేసిన ఆయుధ పూజలో పాల్గొన్న జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** దసరా నవరాత్రుల సందర్భంగా ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఆయుధ పూజను ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ పాల్గొన్నారు ఆయుధాలకు, పోలీస్ వాహనాలకు పూజ చారు. ఆయుధ పూజ అనంతరం వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవడంలో భాగంగా ఈరోజు ఆయుధ పూజా కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి దసరా పండుగ, నవరాత్రుల శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, సూర్యాపేట డిఎస్పీ లు ప్రసన్న కుమార్, డిసిర్బి డిఎస్పీ రవి,ఏఆర్ డిఎస్పీ నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ లక్ష్మినారాయణ, ఆర్ఐలు అశోక్, సురేష్, సాయిరాం, రాజశేఖర్ ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేదాలకు దసరా సందర్భంగా బట్టల పంపిణీ

గత 40 సంవత్సరాలుగా పంపిణీ చేస్తున్న ఈసీ శేఖర్ గౌడ్.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎరుకల చంద్రశేఖర్ గౌడ్ (మామ) గత 40 సంవత్సరాలుగా పేదలకు దసరా సందర్భంగా మగవారికి పంచలు, పాయింట్లు, సెట్లు ఆడవారికి చీరలు దాదాపుగా 2500 నుండి 3000 మందికి అందజేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ అమ్మవారు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలకు ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు దీవెనలుగా ఇవ్వాలని కోరడం జరిగింది. తెలంగాణలో అతిపెద్ద పండుగైన దసరా పండగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం కాపాడటం మాకు ప్రధాన కర్తవ్యమే

కమిషనర్ హన్మంత రెడ్డి





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేటజి స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట మునిసిపాలిటీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు మరియు కార్యాలయ సిబ్బందికి ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహించారు. జిల్లా ఆరోగ్య శాఖ సహకారంతో జరిగిన ఈ హెల్త్ క్యాంపులో పారిశుద్ధ్య సిబ్బందికి ఎన్.బి.శాతం, జి ఆర్ బి.ఎస్ , బి పి , జ్వరం ప్రొఫైల్, రక్త పరీక్షలతో పాటు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సేవలు అందించారు.ఈ సందర్భంగా మునిసిపాలిటీ కమిషనర్ హన్మంతరెడ్డి మాట్లాడుతూ, "పట్టణ శుభ్రత కోసం నిరంతరం శ్రమించే పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య సంరక్షణపై మునిసిపాలిటీకి ప్రత్యేక శ్రద్ధ ఉంటుంది. వారిని ఆరోగ్యంగా ఉంచడం సమాజ కర్తవ్యమే" అని అన్నారు.ఆరోగ్య శిబిరంలో శానిటరి ఇన్స్పెక్టర్ సారగంధ్ల శ్రీనివాస్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ రమ్య, డాక్టర్ హరి ప్రసాద్, డాక్టర్ సుశాంక్, సూపర్వైజర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఏ యెన్ ఎమ్ లు మరియు శానిటరీ జవాన్లు పాల్గొన్నారు.

# సైబర్ మోసానికి గురైన సుమారు రూ. 28 లక్షల నగదు బాధితుల అకౌంట్ లో జమచేయించిన సూర్యాపేట జిల్లా పోలీస్.

## ఒక్కకేసులోనే రూ.26.4 లక్షలు జమలి

అత్యాశకు పోయి అప్పులపాలై.

అనవసరమైన లింక్ లు అనుసరించి పెట్టుబడులు పెట్టొద్దు.

ఏపీకే ఫైల్స్ చాలా ప్రమాదం, ఎవ్వరూ వాట్సప్ గ్రూప్స్ లలో పెట్టొద్దు.

సైబర్ మోసంపై మొదటి గంటలోనే ఫిర్యాదు చేయండి (గోల్డెన్ హవర్).

బిజినెస్ అండ్ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ లో రూ.34.83 లక్షలు పోగొట్టుకున్న సూర్యాపేట పట్టణానికి చెందిన బాధితుడు.

ముగ్గురు బాధితులకు డబ్బు తిరిగి జమచేయించిన పోలీసులు.

రికవరీ చేసినందుకు జిల్లా పోలీస్ కు కృతజ్ఞతలు తెలిపిన బాధితులు.

నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** సైబర్ మోసాలకు గురై డబ్బులు పోగొట్టుకున్న బాధితులకు తిరిగి జమ చేయించి ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయం నందు వారికి జమ చేసిన కోర్టు ఉత్తర్వులను అందించిన జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ ముగ్గురి బాధితులకు ఈరోజు సుమారు 28 లక్షల నగదు తిరిగి వారి అకౌంట్ లో జమచేయడం జరిగినది, దీనికోసం సైబర్ సెక్యూరిటీ బ్యూరో మరియు సూర్యాపేట జిల్లా సైబర్ సెక్యూరిటీ సెల్ సిబ్బంది సంబంధిత పోలీస్ స్టేషన్ ల సైబర్ వారియర్స్ ప్రణాళిక ప్రకారం కృషి చేయడం జరిగిందని అందరిని అభినందిస్తున్నానని ఈ సందర్భంగా పోలీసు సిబ్బందికి రివార్డులు అందించారు. సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన బిజినెస్ బ్యాంక్ వినియోగదారుడు సిమెంట్ లారీలు ట్రాన్స్పోర్ట్ చేసే వ్యక్తి తన మొబైల్ ఫోన్ కు బ్లూ లింక్ ద్వారా బిజినెస్ ఆఫర్ ఉన్నది అంటూ మెసేజ్ వచ్చినది. సైబర్ మోసగాళ్ళు నకిలీ అకౌంట్ సృష్టించి అందులో డబ్బు జమ అవుతున్నట్లు నమ్మించారు. బాధితుడు మెసేజ్ ను అనుసరిస్తూ మోసగాళ్ళు సూచించిన విధంగా మొదటగా 1 వేయి రూపాయలు పెట్టుబడి పెట్టగా లాభం చూపించారు, 50 వేల రూపాయలు పెట్టుబడి పెడితే నీ డబ్బు తీసుకోవచ్చు అని ఆశ చూపించారు ఇలా పలుమార్లు డబ్బు అకౌంట్ లో వేయించుకున్నారు, బాధితుడు అప్పులు చేసి బంగారం తాకట్టుపెట్టి సుమారు 37 లక్షల వరకు పెట్టుబడి పెట్టాడు ఇతను పెట్టుబడి పెట్టిన అనంతరం సంస్థ నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో మోసపోయానని గుర్తించి సైబర్ సెక్యూరిటీ టోల్ ఫ్రీ నెంబర్ 1930 మరియు సైబర్ సెక్యూరిటీ వెబ్సైట్ పోర్టల్ నందు ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదు పై వెంటనే స్పందించిన సూర్యాపేట జిల్లా సైబర్ సెక్యూరిటీ సెల్ మరియు సూర్యాపేట పట్టణ పోలీసులు అప్రమత్తమై సైబర్ క్రైమ్ క్రింద కేసు నమోదుచేసి సంబంధిత బ్యాంకు వారిని సంప్రదించి నోడల్ అధికారులకు మరియు బ్యాంక్ అధికారులకు జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ ద్వారా నివేదిక పంపించి వినియోగదారుడు అకౌంట్ నుండి బదిలీ అయిన నగదు లో రూ.26.42 లక్షల నగదు హోల్డ్ చేయించడం జరిగినది. అనంతరం సైబర్ చట్టాల ప్రకారం లోక్అదాలత్ ద్వారా కోర్టు ద్వారా మరియు సంబంధిత బ్యాంకుల నోడల్ అధికారుల ద్వారా ముందుకు వెళ్లి వినియోగదారుడు పోగొట్టుకున్న నగదు మహారాష్ట్ర కు చెందిన బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంక్ మరియు వెస్ట్ బెంగాల్ కు చెందిన బంధన్ బ్యాంక్ వినియోగదారుల ఖాతాకు బదిలీ అయినదని గుర్తించి ఆ అకౌంట్ ను కోర్టు ఆర్డర్స్ ద్వారా తిరిగి బాధితునికి ఇప్పించడం జరిగింది.

**మరో కేసులో రూ.51 వేల రూపాయలు జమ..**

మరో కేసులో ఆత్మకూరు మండలానికి చెందిన బాధితుడు గ్రామ వాట్సప్ గ్రూప్ లో బిజినెస్ ఏపీకే ఫైల్ రాగా ప్రభుత్వ పథకం ఉన్నది అంటూ ఆశ చూపే ఏపీకే ఫైల్ ఓపెన్ చేసినాడు ఫైల్ ఓపెన్ చేసిన అనంతరం తన యొక్క ఫోన్ సైబర్ మోసగాళ్ల ఆధీనంలోకి పోయి హ్యాక్ చేయడం జరిగింది అనంతరం ఫోన్ నెంబర్ ని బ్లాక్ చేసి అతని అకౌంట్ నుండి కొంత నగదును సైబర్ మోసగాళ్లు దోచుకున్నారు. మోసం జరిగిందని గుర్తించిన అతను సైబర్ మోసాల నిరోధక టోల్ ఫ్రీ నంబర్ 1930 కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయగా సంబంధిత పోలీసు వారు ఎఫ్ఐఆర్ నమోదు చేసి అతనికి బ్యాంకుల అధికారుల ద్వారా మరియు కోర్టు అధికారుల ద్వారా ముందుకు వెళ్లి 51 వేల రూపాయలను తిరిగి జమ చేయడం జరిగినది. గోల్డెన్ హవర్ ను సద్వినియోగం చేసుకోవాలి సైబర్ మోసం జరిగినదా వెంటనే ఫిర్యాదు చేయాలి అని జిల్లా ఎస్పీ నరసింహా ఐపీఎస్ అన్నారు. మీకు తెలియకుండా లేదా ఏదైనా లింకు ద్వారా లేదా అపరిచితుల ఫోన్ కాల్ చేయడం ద్వారా మీ డబ్బు పోయినట్లు గుర్తించిన వెంటనే సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా ఎస్పీఆఫీస్ లో హెల్ప్ డెస్క్ నందు ఫిర్యాదు చేయాలి ఫిర్యాదు చేస్తే వెంటనే పోలీస్ వారు చర్యలు తీసుకుని మీ నగదును ఏ అకౌంట్ కు వెళ్ళిందో గుర్తించి దానిని హోల్డ్ చేయించి మీకు తిరిగి జమ చేయించడానికి అవకాశం ఉంటుంది అన్నారు.

**అత్యాశకు పోవద్దు.**

బిజినెస్ ఆఫర్ ఉన్నది, తక్కువ పెట్టుబడి పెడితే ఎక్కువ లాభం వస్తుంది, బ్లూ లింక్ ని అనుసరించండి, ప్రభుత్వ పథకాలు ఉన్నాయి ఏపీకే ఏపీకే ఫైల్ ను డౌన్లోడ్ చేసుకోండి, బ్యాంకు అధికారులము మాట్లాడుతున్నాము ఆధార్ అప్డేట్ చేయాలి, ఎటిఎం అప్డేట్ చేయాలి, క్రెడిట్ కార్డు అప్డేట్ చేయాలి అని వచ్చే మెసేజ్ లు, ఫోన్ కాల్స్ నమ్మవద్దు. ఇలాంటివి నమ్మి ఎవరు సైబర్ మోసాల బారిన పడవద్దు ఆర్థికంగా నష్టపోవద్దని ఎస్పీ కోరారు. మనకు ఏది ఉచితంగా రాదు కష్టపడితేనే వస్తుంది ఎవరు అత్యాశకు పోవద్దు ఉచితంగా వస్తుంది అని అంటే నమ్మి డబ్బులు ఆన్లైన్ లో చెల్లించవద్దు అని కోరారు.

**జిల్లా ఎస్పీ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన బాధితులు..**

మోసానికి గురై పోగొట్టుకున్న డబ్బులు తిరిగి పొందినందుకు వారు సంతోషం వ్యక్తం చేశారు. డబ్బులు పోయినాయి ఇక మాకు రావు అప్పుల బాధ భరించక తప్పదు అనుకున్న సమయంలో పోలీస్ వారు ఫోన్ చేసి మీరు పోగొట్టుకున్న డబ్బులు మీ అకౌంట్ లో పడ్డాయని చెప్పగానే మాకు చాలా సంతోషం వేసింది అని మాకు తిరిగి డబ్బులు ఇప్పించడానికి చాలా కృషి చేసిన జిల్లా ఎస్పీ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బందికి, సైబర్ సెల్ సిబ్బంది అందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని బాధితులు తెలిపారు. ఎవరు కూడా అత్యాశకు పోయి మాలాగా మోసపోవద్దని బాధితులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట సైబర్ సెక్యూరిటీ సెల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, కమ్యూనికేషన్ హెడ్ కానిస్టేబుల్ మహేష్, కానిస్టేబుల్ మహేష్ చారి, రాజేష్, సైదులు, నాగయ్య ఉన్నారు.

# బతుకమ్మ సంబురాల్లో, వాహన పూజలో పాల్గొన్న మాజి మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్,ఏసిఆర్ భ్రుంగీ విద్యాసంస్థల కార్యదర్శి ప్రమీల చంద్రశేఖర్







**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ పట్టణంలోని ఏ.సి.ఆర్ భృంగి ఏ సి ఆర్ విద్యాసంస్థలలో జరిగిన వాహన పూజ, బతుకమ్మ సంబురాల్లో విద్యాసంస్థల కార్యదర్శి ఏ.ప్రమీలా మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ లు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్ మాట్లాడుతూ, దసరా పండుగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్ర ప్రియా, బిందు ప్రియా, అశ జ్యోతి, అనిల్ కుమార్, సుధీర్, అఖిల్, శివప్రసాద్, దత్తు,తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు

తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి జి విజయ్ కుమార్ కుటుంబ సభ్యులు

హిందు పర్వదినాల్లో అత్యంత పవిత్రమైన ఉత్సవాలే శరన్నవరాత్రి ఉత్సవాలు



**అక్షర విజేత, చేవెళ్ల :** మనిషిలో సద్గుణాలు పెంపొందాలన్నా, కర్మ విముక్తి కావాలన్నా, మానసిక శక్తిని పెంపొందించుకోవాలన్న దుర్గామాత అమ్మవారిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించాలని కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ జి విజయ్ కుమార్ కోరారు. దసరాసర నవరాత్రి ఉత్సవాల పురస్కరించుకొని సోమవారం సాయంత్రం చెక్కలోని గూడ గ్రామంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, అన్న ప్రసన్న స్వాములకు భిక్ష పెట్టారు. తొమ్మిది రోజులపాటు అమ్మవారిని వివిధ రూపాల్లో కొలుస్తూ పూజలు చేయడం మన సంప్రదాయమని, హిందూ పర్వదినాలలో అత్యంత పవిత్రమైన, భక్తి శ్రద్ధలతో కూడిన ఉత్సవాలు శరన్నవరాత్రి ఉత్సవాలు అని పేర్కొన్నారు. దసరా పర్వదినం అమ్మవారికి చేసే పూజా తంతువు అధర్మంపై ధర్మం గెలుపును సూచిస్తుందని అభిప్రాయపడ్డారు. అమ్మవారి కార్యక్రమంలో దయ , కృపతో రైతులు సంతోషంగా ఉండాలని, సకలజనులు ప్రశాంతమైన వాతావరణంలో జీవనం సాగించాలని ఆకాంక్షించారు.

# పట్టణంలో మటన్,చికెన్, చేపల షాపులు యూసివేయాలి ..

మున్సిపల్ కమీషనర్ సిహెచ్.హన్మంత రెడ్డి



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** అక్టోబర్ 2 న మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా సూర్యాపేట పట్టణంలో మటన్,చికెన్,చేపలు షాపులను బంద్ చేయాలి అని మున్సిపల్ కమీషనర్ సిహెచ్.హన్మంత రెడ్డి అన్నారు.. ఇట్టి విషయమై పట్టణంలోని మటన్,చికెన్, చేపలు, హోటల్స్ ,బార్స్ ,రెస్టారెంట్ వారికి నోటీసులు జారీ చేయుట జరిగింది అన్నారు.కావున సంబంధిత షాపు ల యజమానులు ఎవరైనా మటన్,చికెన్,చేపలు అమ్మినచో తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు.

# డీఎస్పీ శిక్షణకు ఎంపికైన నిఖితరెడ్డిని అభినందించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** గ్రూప్ వన్ ఫలితాలలో 386వ ర్యాంకు సాధించి డీఎస్పీ శిక్షణకు ఎంపికైన నిఖిత రెడ్డికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ నిఖిత రెడ్డికి శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గుత్ప గ్రామానికి చెందిన నిఖిత సామాన్య రైతు కుటుంబంలో జన్మించి క్రమశిక్షణ ఆయుధంగా మలుచుకొని కష్టపడి మొదట ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ)ఉద్యోగం సాధించి అంతటితో ఆగిపోకుండా సమాజానికి మరింత సేవా చేయాలనే సంకల్పంతో గ్రూప్ వన్ లో డీఎస్పీ ర్యాంకు సాధించడం ఇందూర్ జిల్లాకు గర్వకారణం అన్నారు.నిఖిత సాధించిన ఈ విజయంతో జిల్లా పేరు ప్రతిష్టలను నలుమూలలకు చాటారన్నారు. నేటి యువతరం నిఖితను ఆదర్శంగా తీసుకోని ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. నిఖిత భవిష్యత్ లో డీఎస్పీగా సమాజానికి ఉత్తమ సేవాలందిస్తూ ఇంకా ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఇందూర్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు. నిఖిత రెడ్డి డీఎస్పీగా ఎంపికైన్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** మహిళలు, చిన్నారులు ఆటపాటలతో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బోయవాడ కాలనీ లో సోమవారం రాత్రి ఘనంగా సద్దుల బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల పూలను పేర్చి బతుకమ్మను తయారుచేసి ఆటపాటలతో చప్పట్లతో నాట్యాలు చేస్తూ రాత్రి రెండు గంటల వరకు ర్యాలీగా వెళ్లి నిమజ్జన కార్యక్రమం పూర్తి చేశారు.

# శ్రీ దుర్గాదేవి గా దర్శనమిచ్చిన శ్రీ సంతోషిమాత



దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా 9 వ రోజు







**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో మంగళ వారం శ్రీ సంతోషిమాత అమ్మ వారు శ్రీ దుర్గాదేవి గా భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు భట్టారము వంశీకృష్ణ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ దుర్గా దేవి అలంకరణ చేయించిన భక్తులచే కుంకుమార్చనలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో గల శ్రీ చక్రానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భవాని దీక్ష మాల ధారణ స్వాములకు దుర్గా పూజ లు నిర్వహించారు. చండీ హెూమం, రుద్ర హెూమం, బ్రాహ్మణ ముత్తైదువులకు సుహాసిని పూజ నిర్వహించారు. సామూహికంగా సౌందర్యలహరి శివానందలహరి పారాయణం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశము గుప్తా బ్రాహ్మండ్లపల్లి మురళీధర్, కోశాధికారి పాలవరపు రామమూర్తి, ఉప కోశాధికారి కొత్తా మల్లి కార్జున్ ఉపాధ్యక్షులు నరేంద్రుని విద్యాసాగర్ రావు,పబ్బా ప్రకాశరావు, బెలిదే అశోక్, దేవరశెట్టి సోమయ్య,గోపారపు రాజు, బ్రాహ్మణపల్లి సంతోష్ కుమార్ ,దేవి దత్తు, బ్రాహ్మణ పల్లి బ్రహ్మయ్య కక్కిరేణి పద్మ, గాయం శ్రీదేవి, కర్నాటి సూర్యకళ,నూక ముత్యాలమ్మ, బ్రాహ్మండ్లపల్లి నాగమణి, బ్రాహ్మణపల్లి శోభ, తెడ్ల పల్లవి, ఓరుగంటి కనకరత్నం, దుర్గా దేవి అలంకరణ చేయించిన భక్తులు చల్లా లక్ష్మీకాంత్ , గజ్జి నాగేందర్,ఉప్పల వెంకటరమణ,గుండా వెంకటేశ్వర్లు, శ్రీ కాకోలపు రంగయ్య, గందే నాగరాజు,సోమా మహేష్, పగిల రమాదేవి, నూనె యుగంధర్, ఉగ్గం యాకమ్మ, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం వద్ద గోదావరి నదికి 2వ ప్రమాద హెచ్చరిక జారీ

ముంపు ప్రాంత ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలి

ప్రజలు ఎవ్వరు నదిలోకి వెళ్లవద్దు..ఈతకు వెళ్లడం, చేపలు పట్టడం వంటివి చేయరాదు

బోట్లు , గజఈతగాళ్లను సిద్ధం చేయాలి

గర్భిణీలు, వృద్ధులు, పిల్లలు, విభిన్న ప్రతిభావంతులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలి

అధికారులు, గ్రామ,మండల స్థాయి అధికారులెవరూ ప్రధాన కార్యస్థానం విడిచి వెళ్లవద్దు

ప్రజలు అధికారులతో సహకరించి సురక్షిత ప్రాంతాలకు తరలి రావాలి

వరద ఉధృతి ఎక్కువగా ఉన్న కాజ్ వే, కల్వర్టుల వద్ద ప్రజలు ప్రయాణించకుండా చూడాలి



అధికారులకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశం

**అక్షరవిజేత., ఏలూరు:-** గోదావరి నదికి భద్రాచలం వద్ద రెండవ ప్రమాద హెచ్చరిక జారీ అయిన దృష్ట్యా అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేలా ముందస్తు ప్రణాళికతో సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు బోట్లు , గజఈతగాళ్లను సిద్ధం చేయాలనీ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముంపు ప్రమాదం ఉండే ప్రాంతాల ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ముఖ్యంగా గర్భిణీలు, వృద్ధులు, పిల్లలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారిని, విభిన్న ప్రతిభావంతులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ప్రసవానికి సిద్ధంగా ఉన్న గర్భిణీలను దగ్గరలోని సిహెచ్సి లకు తరలించాలన్నారు. వరద ఉధృతి ఎక్కువగా ఉన్న కాజ్ వే, కల్వర్టుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేయాలని, ప్రజలు ప్రయాణించకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. శిధిలావస్థలో ఉన్న భవనాలలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. వరద ఉధృతి ఎక్కువగా ఉన్న నదులు, కాలువలు, చెర్వులలోనికి స్నానం, చేపలు పట్టేందుకు ఎవరూ వెళ్లకుండా చూడాలన్నారు. వరదల సమయంలో విద్యుత్ స్థంబాల కారణంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా సంసిద్ధత చర్యలు తీసుకోవాలని, వరద పునరావాస కేంద్రాలలోను, సహాయక చర్యలు తీసుకొనే ప్రదేశంలో విద్యుత్ సరఫరాకు ఆటంకం లేకుండా చూడాలని, జెనరేటర్లు ఏర్పాటుచేయాలని కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. వరద ముంపు ప్రాంతాలలో ముఖ్యంగా కొండ ప్రాంతాలలో నివసించే వారికి నిత్యావసర సరుకులు అందించేలా చర్యలు తీసుకోవాలని ఇందుకు ఒక నెలకు సరిపడా నిత్యావసర సరుకులను ముంపు ప్రాంతాలలో ముఖ్యంగా కుక్కునూరు, వేలేరుపాడు మండలాలలో సిద్ధం చేయాలని రెవిన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వరద తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా గోదావరి నదీ తీరప్రాంత ప్రజలు అధికారులతో సహకరించి సురక్షిత ప్రాంతాలకు తరలి రావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రమాద పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, అందుకు తగిన విధంగా చర్యలు తీసుకునేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.

# మాతృభూమి సేవా సంఘం ఆంధ్ర భవానిలు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఆంధ్ర భవానీ గ్రామయూత్ సంయుక్త సహకారంతో అన్నదాన మహెూత్సవం






**అక్షర విజేత మెంటాడ:** దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మాతృభూమి సేవా సంఘం ఆధ్వర్యంలో, ఆంధ్ర భవానీ గ్రామయూత్ సంయుక్త సహకారంతో ప్రత్యేకమైన మెగా రక్తదాన శిబిరం మరియు మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం ఎన్వియన్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి, భక్తులు మరియు యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. సుమారు ముప్పై మంది యువత, భవానిలు రక్తదానం చేశారు. అలాగే, ఈ సందర్భంగా చేపట్టిన అన్నదాన మహెూత్సవంలో చుట్టుపక్కల దాదాపు 15 గిరిజన గ్రామాల నుండి వచ్చిన సుమారు రెండు వేల మంది

**పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు.**

దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా ఉత్సవాలు జరుపుతూ, భక్తులందరికీ ఆధ్యాత్మిక, సేవా భావంతో కూడిన ఉత్సాహాన్ని కలిగిస్తున్నట్లు నిర్వాహకులు గురు భవాని దేవానంద్ తెలిపారు. కార్యక్రమ విజయవంతానికి సహకరించిన మాతృభూమి సేవా సంఘం కార్యదర్శి ఐ. గోపాలరావు, ఆంధ్ర భవానీ యూత్ సభ్యులునీ మరియు భక్తులను ప్రత్యేకంగా అభినందించారు ఎక్కడ లేని విధంగా మెంటాడ మండలం ఆంధ్ర గ్రామానికి చెందిన భవానిలు అన్నదానం తో పాటు పదిమంది ప్రాణాలు కాపాడడానికి మంచి మనస్సుతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినదనీయం అని అన్నారు.

# జిల్లాలో అందించిన సేవలకు ధన్యవాదాలు



జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

జిల్లా కలెక్టర్ ను కలిసిన ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందం సిబ్బంది





**అక్షర విజేత ఖమ్మం:-** ఎన్.డి.ఆర్.ఎఫ్. సిబ్బంది జిల్లాలో అందించిన సేవలకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ధన్యవాదాలు తెలిపారు. ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందం జిల్లాలో 3 నెలలుగా సేవలు అందించి తిరిగి హైదరాబాద్ వెళ్తున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ ను కలెక్టరేట్ లోని వారి ఛాంబర్ లో కలిసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎన్.డి.ఆర్. ఎఫ్. సిబ్బంది జిల్లాలో మూడు నెలల పాటు అందించిన సేవలకు ధన్యవాదాలు తెలిపారు. మూడు నెలల పాటు జిల్లాలో ఉండడంతో జిల్లా యంత్రాంగం ధైర్యంగా ఉందని, భారీ వర్షాలు సందర్భంగా చింతకానిలో వరద సమయంలో నదిలో చిక్కుకున్న సంఘటన సమయంలో ప్రజల ప్రాణాలు కాపాడడం జరిగిందని, అంతేకాకుండా ఎస్డిఆర్ఎఫ్ బృందం, ఆపద మిత్రులకు శిక్షణ అందించి ఆపద సమయంలో తీసుకోవాల్సిన మెళకువలు అందించి నిష్ణాతులు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.డి.ఆర్.ఎఫ్. సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాకరాపల్లి గ్రామం లో దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన దుర్గామాత.....





**అక్షర విజేత కోటనందూరు :** కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం,కోటనందూరు మండలం, కాకరాపల్లి గ్రామంలో శ్రీ కనకదుర్గ ఆలయంలో దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వగా వందలాదిమంది భక్తులు పాల్గొని దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈరోజు(మంగళవారం) జయంతి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ, పంచామృతాభిషేకములు, హారతి, అలంకరణ అనంతరం దుర్గాదేవిగా అలంకరించగా కుంకుమ పూజలలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ గత పది రోజులుగా శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని, ఈరోజు అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారని అన్నారు. దుర్గముడు అనే రాక్షస సంహారం చేసిన శక్తి స్వరూపం దుర్గాదేవి కోటి సూర్య ప్రభలతో వెలుగొందే ఈ దేవి భక్తులకు సర్వ దుర్గతల నుంచి కాపాడుతుందని, ఈమె మహా ప్రకృతి స్వరూపిణి అని ఈ తల్లి ఉపాసన ద్వారా ఈతి బాధలు తొలుగుతాయనీ అన్నారు. సాయంత్రం దుర్గాదేవి కి హెూమం లు ఉంటాయని, అనంతరం సాంస్కృతి కార్యక్రమాలు ఉంటాయనీ ఈ కార్యక్రమాలకు సహకరిస్తున్న పెద్దలకు పిల్లలకు మహిళలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వాసం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# రేణుక చౌదరి కి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన జవ్వాజి మిత్రబృందశీ

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చూపించండి: రేణుక చౌదరి



**అక్షరవిజేత, మధిర :** మాజీ కేంద్రమంత్రి ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు తెలంగాణ రాజకీయాలకు ఫైర్ బ్రాండ్ రేణుక చౌదరి కి విజయదశమి సందర్భంగా మంగళవారం రోజు హైదరాబాద్ వారి నివాసంలో ఖమ్మం జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు జవ్వాజి ఆనందరావు మిత్ర బృందం విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రేణుక చౌదరి కాంగ్రెస్ నాయకులతో మాట్లాడుతూ రేపు పల్లెల్లో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చూపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకొని పోయి కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని నాయకులకు రేణుక చౌదరి సూచించారు. అనంతరం జవ్వాజి ఆనందరావు ఆధ్వర్యంలో రేణుక చౌదరి నీ శాలువాతో సత్కరించారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు గురుబ్రహ్మం దోర్నాల వెంకటరవి తదితరులు ఉన్నారు.

# ఏవియం సంస్థ అధినేత విష్ణుమూర్తిని ఘనంగా సన్మానించిన ఉద్యోగాలు సాధించిన డీఎస్సీ అభ్యర్థులు.....





**అక్షర విజేత కోటనందూరు :** ఏవీఎం సంస్థ అధినేత అల్లు విష్ణుమూర్తిని ఏవీఎం సంస్థలో తర్ఫీదు పొంది విజయం సాధించి ఉద్యోగాలు పొందిన డిఎస్సి అభ్యర్థులు ఘనముగా సన్మానించారు. కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరులో ఉన్న ఏవీయం సంస్థలో జరిగిన ఒక కార్యక్రమంలో అల్లు విష్ణుమూర్తి మాట్లాడుతూ ఈ సంస్థలో 60 మంది డిఎస్సీ అభ్యర్థులు తర్ఫీదు పొందగా 13 మంది ఉద్యోగాలు సాధించి సంస్థకు మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకు వచ్చారని, పట్టణ ప్రాంతాలలో ఉన్న కోచింగ్ సెంటర్లకు దీటుగా గ్రామీణ ప్రాంత విద్యార్థుల కొరకు ఏవీఎం సంస్థను స్థాపించి ముందుకు తీసుకు వెళుతున్నామని, పేద మధ్యతరగతి వారికి సమగ్ర శిక్షణ ఇచ్చి అన్ని రంగాలలో ఉన్నతమైన వారీగా తీర్చిదిద్దాలని తపనతో ఉన్నామని, విజయం సాధించిన అభ్యర్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విజయం సాధించిన అభ్యర్థులు మరియు వారి యొక్క బంధువులు మిత్రులు పాల్గొన్నారు.

# శ్రీ దుర్గా దేవి అవతారంలో అమ్మవారి దర్శనం

అమ్మవారి పూజలో పాల్గొన్న బేతి స్వాతి నరేందర్ రెడ్డి దంపతులు





**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.తొమ్మిదవ రోజు మంగళవారం బేతి స్వాతి నరేందర్ రెడ్డి దంపతులు అమ్మవారి పూజలో పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించారు.అనంతరం శ్రీ దుర్గా దేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శరావళి మాత ఉత్సవ సేవా సమితి వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రత్యేకంగా 2.5గ్రాముల బంగారం ముక్కుపుడక టోకెన్ పెట్టడం జరిగిందని,శరావళి మాత ఉత్సవ సేవ సమితి సభ్యుల వద్ద 301రూపాయలతో టోకెన్ తీసుకొని భక్తులు వారి అదృష్టాన్ని పరీక్షించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,శరావళి మాత ఉత్సవ సేవా సమితి సభ్యులు,గ్రామ ప్రజలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నంలో ట్రాఫిక్ పోలీసుల డ్రంక్ అండ్ డ్రైవ్

7 కేసులు నమోదు చేసిన పోలీసులు.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నంలో ట్రాఫిక్ పోలీసులు సీఐ సిహెచ్.జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. మంగళవారం సాయంత్రం ఇబ్రహీంపట్నం మున్సిపాలిలో సాగర్ రహదారి శాస్త్ర గార్డెన్స్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రంక్ అండ్ డ్రైవ్ లో 7 కేసులు నమోదు చేయడం జరిగింది. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ వెంకటయ్య, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# కనుల పండగ గా సద్దుల బతుకమ్మ వేడుకలు

ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణరాష్ట్ర రైతుసంఘం ఉపాధ్యక్షులు కామ్రేడ్ బుర్రి శ్రీరాములు





**అక్షర విజేత మునగాల:** మండలపరిధిలోని కలకోవ గ్రామంలో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక తెలంగాణ మహిళా ఆత్మను ప్రతిబింబించే ఒక ప్రత్యేకమైన ఉత్సవం తొమ్మిది రోజుల పూల పండగ ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై దుర్గాష్టమి రోజున సోమవారం రాత్రి సద్దుల బతుకమ్మతో కనుల పండగ ముగిసింది, కలకోవ గ్రామంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ప్రజా సంఘాలు మరియు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళలకు బతకమ్మ సంబరాలు అబ్బురపరిచాయి, గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రైతుసంఘంరాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ బుర్రి శ్రీరాములు హాజరై మాట్లాడుతూ, తెలంగాణసాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు, బతుకమ్మ ఉత్సవాలను మహిళా సోదరిమణులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు వారికి బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు,యొక్క బతకమ్మ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు, కన్సలేషన్ బహుమతులు అందజేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మండవ వెంకటాద్రి, మాజీ ఎంపిటిసి సురభి రేణుక వెంకటనారాయణ, మాజీ సొసైటీ డైరెక్టర్ కందిబండ శ్రీనివాస్, సిపిఎం నాయకులు మండవ చిన్న వెంకన్న, మండవ ధర్మరాజు, పాతకోట్ల లింగయ్య, పడిసిరి నరసింహారావు,కాసాని ముత్తయ్య, మండవ శ్రీను, కొంపెల్లి లింగయ్య, కొమ్మరాజు కృష్ణయ్య, మండవ వెంకటరమణ, కుంభజడ వెంకటకోటమ్మ, నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కోరోకేర్ సెంటర్ ప్రారంభం




**అక్షర విజేత/పరకాల ప్రతినిధి :** పరకాల పట్టణంలో సోమవారం కోరమాండల్ వారి కోరోకేర్ సెంటర్ ప్రారంభం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఏరియా మేనేజర్ శివ కోటిరెడ్డి ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రైతులకు పురుగు మందులు అందుబాటులో ఉండే విధంగా కోరకేర్ సెంటర్ పనిచేస్తుందని తెలిపారు. రైతులకు కావలసిన ప్రతి ఒక్కటి కోరకేర్ సెంటర్ లోనే అందుబాటులో ఉంటుందని పరకాల ప్రాంత రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల స్టోర్ మేనేజర్ మైన రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# ఏడుపాయల్లో వనదుర్గకు పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి





**అక్షరవిజేత, పాపన్నపేట :** శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని పుణ్యక్షేత్రంలో అత్యంత వైభవంగా కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మాజీ ఉప సభాపతి,మాజీ ఎమ్మెల్యే ఎం పద్మాదేవేందర్ రెడ్డి వనదుర్గా భవాని మాత అమ్మవారిని దర్శించుకొని విశేష పూజలు నిర్వహించారు. దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల మండపంలో శ్రీ వనదుర్గా దేవి- శ్రీ మహాగౌరీ దేవి అలంకారంలో ఉన్న అమ్మవారికి పద్మాదేవేందర్ రెడ్డి కుంకుమార్చన, విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పద్మాదేవేందర్ రెడ్డికి తీర్థ ప్రసాదాలను అమ్మవారి అనుగ్రహాన్ని అందజేశారు. పద్మ వెంట ఏడుపాయల మాజీ చైర్మన్ సాతెల్లి బాలాగౌడ్,పి విష్ణువర్ధన్ రెడీ, బిఆర్ఎస్ నాయకులు జి.విష్ణువర్ధన్ రెడ్డి, కుమ్మరి జగన్, సాయిరెడ్డి,సంజీవరెడ్డి తదితర నాయకులు ఉన్నారు.

# ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం





**అక్షర విజేత వంగవీటి :** సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో వంగవీటి గ్రామ వాస్తవ్యులు దర్శి పాపారావు రాజేశ్వరి పెద్ద కుమార్తె శ్రావ్య ఎంబిబిఎస్ ఫ్రీ సీట్ పొందిన సందర్భంగా వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి పండ్లు స్వీట్లు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన పాపారావు కి కుటుంబ సభ్యులకి ప్రత్యేక ధన్యవాదాలు శ్రావ్య కి అభినందనలు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ వారు వారి కుటుంబ సభ్యులు ఆనందంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు

# శ్రీ బగలాముఖి శక్తి పీఠం లో ప్రత్యేక పూజలు చేసిన ఆకుల రాణి రామకృష్ణ కుటుంబ సభ్యులు.!!






**అక్షర విజేత ,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రంగా నిలచిన శ్రీ భగలాముఖి శక్తిపీఠం ను మంగళవారం ఆకుల రాణి రామకృష్ణ కుటుంబ సభ్యులు అమ్మవారిని దర్శించుకున్నారు. బగలాముఖి శక్తిపీఠం అమ్మవారికి ఓడి బియ్యం పోసి వేద పండితులు పూజారిచే ప్రత్యేక పూజలు జరిపించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయమును మరియు షిరిడి సాయిబాబా దేవాలయమును దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. గురు పీఠం ట్రస్ట్ సభ్యులు ఆకుల రాణి రామకృష్ణ పుణ్య దంపతులను ఘనంగా శాలువతో సన్మానించారు.

# భవాని మాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలి

## తిరుమలపూర్ లో ఘనంగా కుంకుమార్చన కార్యక్రమం



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామంలో కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం తిరుమలాపూర్ గ్రామంలోనీ భవాని మాత ఆవరణలో కుంకుమార్చన కార్యక్రమాన్ని గ్రామస్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఒకరికి ఒకరు కుంకుమ బొట్టుపెట్టి ఆశీర్వాదాలు తీసుకున్నాడు. ఈ కార్యక్రమంలో తిరుమలాపూర్ గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కోటనందూరు గ్రామంలో శ్రీ దుర్గాదేవికి సారె సమర్పించిన భక్తులు....



ప్రముఖ వ్యాపారవేత్త టిడిపి యువ నాయకుడు వెంకటకృష్ణరావు.





**అక్షర విజేత కోటనందూరు :** కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరులో గొల్లల వీధి లో ఉన్న శ్రీ దుర్గాదేవికి మహిళలు వందలాది మంది భక్తులు పాల్గొని అమ్మవారికి సారె సమర్పించారు. ప్రముఖ వ్యాపారవేత్త తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు వెలగా వెంకటకృష్ణారావు ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో భక్తులు, పెద్దలు, పిల్లలు, మహిళలు పాల్గొనగా తోడ పెద్ది సంబరం, తప్పెటగుళ్ళు, బ్యాండ్ మేళాలతో గ్రామపురవీధులలో ఊరేగి భక్తిశ్రద్ధలతో అమ్మవారికి సమర్పించి తమ భక్తుని చాటుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ గ్రామంలో దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని ప్రతిష్ఠించి ఇటువంటి సంబరాలు చేయడం చాలా అందంగా ఉందని ఈ కార్యక్రమం చేస్తున్న యువకులకు అభినందనలు తెలియజేశారు.

# అవని జూనియర్ కాలేజ్, విద్యార్థులకు మరియు పేరెంట్స్ కు విజయ దశమి శుభాకాంక్షలు....

## జ్ఞాన, యజ్ఞానికి ఆద్యుడు... విద్యారంగ యోధుడు... అవని జూనియర్ కాలేజ్ చైర్మన్ జక్కుల శ్యామ్ ప్రసాద్..

**అక్షర విజేత, కమలాపూర్ :** మీరు ఈ కాలమనే వ్యవస్థలో విద్యా వృక్షం లక్ష లక్ష్యాల ఆశయాలకు నీడగా మహా వృక్షం లాగా ఉంటూ ప్రపంచానికి విద్యార్థులు అనే మొక్కలచే జ్ఞానాన్ని అందించాలి..మీ ఆశీస్సులతో మీ కలలు నీ మనసు లోపల ఉన్న లక్ష్యసాధనకై మీకు మేము తోడుగా ఉంటాము నీ బాటగా ముందుకు నడుద్దాం..అవని జూనియర్ కాలేజీ వ్యవస్థ రూపకర్త మును ముందు లక్షలాది విద్యార్థుల జీవిత మార్గదర్శి..ఒక్క వ్యక్తి సంకల్పం.లక్షల విద్యార్థులకు వెలుగుగా మారనున్న 2025 లో 2026, సంవత్సరంలోనే ఇన్ని అడ్మిషన్స్ అంటూ ఒక్క టార్గెట్ తో విద్యార్థిని, విద్యార్థులతో ప్రారంభించిన విద్యా యాత్ర, నేడు భారతావనిపై విజయం, నమ్మకం, గొప్పతనానికి ప్రతీకగా నిలపడానికై మీ కృషి - విద్యారంగానికి ప్రేరణ. మీ ఆలోచన లక్ష లక్ష వేల మందికి జీవనదారిగా, మీ ఆశయం- దేశ నిర్మాణానికి శక్తివంతమైన పునాదిగా నిలబెట్టడానికి మీరు శక్తిని ధారపోయడానికి... మీరు ఈనాటి ఆశయాల విత్తనాలు మొలకలు గా ఇప్పటిడే మా గుండెల్లో మెరుస్తూ ఉన్నాయి...మీ అభిప్రాయాలను, ఆచరణలను, తెలుసుకొని కొనసాగించడమే మా బాధ్యత, మీ ఆశయాలను సాకారం చేయడమే మీ, మా సంకల్పం. మీ ఆలోచనకు, మార్గదర్శకత్వానికి... ఈ విజయదశమి సందర్భంగా.. మా హృదయపూర్వక శుభాకాంక్షలు..."పోటీ పరీక్షల ఏదైనా ..ఇంటరైనా, ఎంట్రన్స్ ఏదైనా సరే.. దీటైన ఫలితాలకై సరైన వేదిక" మన "హనుమకొండ విద్యా రంగ శ్రేష్టుడు" "అవని జూనియర్ కాలేజీ" తెలంగాణ రాష్ట్రం, హనుమకొండ, స్థానిక భీమారంలోని ఇంటర్ విద్యాసంస్థవేత మీ ఆత్మీయ మిత్రుడు అవని జూనియర్ కాలేజ్ చైర్మన్ జక్కుల శ్యాం ప్రసాద్ కెమిస్ట్రీ బెస్ట్ లెక్చరర్.. అవని జూనియర్ కాలేజ్,. విద్యార్థుల విషయంలో పేరెంట్స్ కు ఇచ్చిన




హామీలను నెరవేర్చడం మా బాధ్యతగా తీసుకొని చదువు విషయంలో గానీ, ఫీజు విషయంలో గాని, బెస్ట్ ర్యాంకులకి, ఎంసెట్, ఐఐటి, నీట్, ఐపి మరియు ఫుడ్ విషయంలో గాని హాస్టల్ వసతిలో, ఎలాంటి లోపాలు లేకుండా ఇచ్చిన హామీలను నెరవేర్చడానికై మా బాధ్యతగా తమ మిత్రులైన సమయుజలను కొందరిని డైరెక్టర్స్ కం లెక్చరర్ గా అన్ని సబ్జెక్టులను బోధించే లెక్చరర్ సే డైరెక్టర్స్ గా ఉన్న సంస్థ అవని జూనియర్ కాలేజి అంటూ చైర్మన్ జక్కుల శ్యాం ప్రసాద్ మాటయే అందరి డైరెక్టర్స్ మాటగా నిర్ణయము గా ఉంటుంది అని చెప్పుకోవచ్చు... అవని జూనియర్ కాలేజీ నీ స్థాపించినది.. ఇదే మొదటి సంవత్సరం అందరూ కలిసి మంచి సంఖ్య గల అడ్మిషన్స్ నింపుకొని కలిసికట్టుగా పనిచేసుకుంటూ విద్యార్థులకు నిరంతరము విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తు మా సంస్థ లక్ష్యంగా, విద్యార్థులకు ఎలాంటి హామీలను ప్రామిస్లు చేశామో అవి నెరవేర్చడమే మా ఉద్దేశంగా ఎంచుకున్నాము మా వద్ద బోధిస్తున్న డైరెక్టర్, లెక్చరర్స్ విద్యార్థుల యొక్క ఆటిట్యూడ్ కు నచ్చే విధంగా సాంకేతిక పరిజ్ఞానంతో (ఇంట్రాక్టివ్ బోర్డ్స్) లో విద్యార్థులకు విద్య అందిస్తూ, ఉల్లాసకరమైన గేమ్స్, మరియు విద్యను వారికి భారంగా అనిపించకుండా ఇష్టంగా చదివే విధంగా మోటివేషన్ చేసుకుంటూ అన్ని రంగాల్లో ప్రతిభను చాటుటకు మేము సిద్ధమే అంటూ విద్యార్థులు ఫ్రెషర్స్ డే పార్టీ లో స్టేజి పైకి వచ్చి ఐఐటీ, నీట్, ఐపీలో, స్టేట్ ఫస్ట్ ర్యాంక్ తో విజయకేతనం మా అవనీ జూనియర్ కాలేజ్ విద్యార్థులకు కైవసం అంటూ... మా డైరెక్టర్లు మా పరిస్థితులకు ప్రతిభకు ఏలాంటి హామీలు ఇచ్చారో... డైరెక్టర్లకు ఈ రోజు విద్యార్థులము ర్యాంకులను సాధిస్తామని సంకల్పంతో కష్టపడుతూ హామీలకు కట్టుబడి ఉంటూ మా ప్రతిభను కనబరిస్తాము... మీ హామీలకు, మా హామీలకు ప్రతీకగా విజయోత్సవ ప్రోగ్రాంగా మళ్ళీ మన అవని కాలేజీ వేదిక పైన ఏర్పాటు చేసుకుందాం.... అని మాట ఇస్తున్నాము.... ఆ మాటలు విన్న అవని జూనియర్ కాలేజ్ చైర్మన్ జక్కుల శ్యాంప్రసాద్ సంతోషంతో విద్యార్థులకు ముందస్తే అభినందనలు అంటూ మరోసారి విద్యార్థులకు మరియు పేరెంట్స్ కు, లెక్చరర్స్ కు, ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కు విజయ దశమి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము..శ్యాం ప్రసాద్ అనే వారు వ్యక్తి కాదు సంస్థ గా భావిస్తూ తనతో జీవనం కొనసాగిస్తున్న... మిత్రులకు, శ్రేయోభిలాషులకు మా యొక్క కృతజ్ఞతలు....

# గ్రామ పంచాయతీ నిధులు గోల్ మాల్



మండల ప్రజా పరిషత్ :: చిన్నంబావి

లేఖ సెం. A1/Administration/2025. తేది: 25.09.2025

నుండి
బి. రామస్వామి,
మండల పరిషత్ అభివృద్ధి అధికారి,
మం.ప్ర.ప. చిన్నంబావి.

వరకు
శ్రీయుత జిల్లా పంచాయతీ అధికారి,
వనపర్తి గారికి.

విషయము: మం.ప చిన్నంబావి – జి.పి చిన్నమరూర్ – గ్రామ అభివృద్ధి పనులు – సర్పంచ్ అడ్వాన్స్ అమౌంట్ – చెల్లించకపోవుట – సమాచారం తెలియపరుచుట –తగు చర్య నిమిత్తం సమర్పించనైనది

సందర్భం: గ్రామ ప్రజల పిర్యాదు తేది : 12.09.2025.

...

పై విషయ సూచన ద్వారా తమరికి తెలియపరచడం ఏమనగా మం.ప చిన్నంబావి జీపి చిన్నమరూర్ లో గ్రామ అభివృద్ధి పనులు వైకుంఠదామము నిర్మాణం, సెగ్రిగేషన్ షెడ్ నిర్మాణం, డంపింగ్ యార్డ్ కొరకు భూమి కొనుగోలు, తెలంగాణ క్రీడా మైదానం (టికెపి) వంటి అభివృద్ధి పనులకు త్వరిత గతిన పూర్తి చేయుట కొరకు నాటి సర్పంచ్ శ్రీమతి గిర్ది జ్యోతి తిరుమల రెడ్డి గారు గ్రామ పంచాయతీ నిధుల నుండి అడ్వాన్స్ గా

1.వైకుంఠదామము నిర్మాణం కొరకు రూ. 400000/- SFC నుండి 22.10.2021 రోజు
2.సెగ్రిగేషన్ షెడ్ నిర్మాణం కొరకు రూ. 50000/- SFC నుండి 21.01.2021
3.సెగ్రిగేషన్ షెడ్ నిర్మాణం కొరకు రూ. 100000/- FFC నుండి 03.10.2020
4.డంపింగ్ యార్డ్ కొరకు భూమి కొనుగోలు రూ. 60000/-FFC నుండి 18.02.2020
5.తెలంగాణ క్రీడా మైదానం (టికెపి) అభివృద్ధి చేయుట కొరకు రూ. 20377/- PFMS నుండి 28.12.2022 రోజు
6.తెలంగాణ క్రీడా మైదానం (టికెపి) అభివృద్ధి చేయుట కొరకు రూ. 79623/- PFMS నుండి 29.12.2022 రోజు
7.తెలంగాణ క్రీడా మైదానం (టికెపి) మెటీరియల్ కోసం రూ. 42000/- FFC నుండి 09.05.2023 రోజు మొత్తం రూ. 752000/- ను అడ్వాన్స్ గా తీసుకున్నారు, కానీ, గ్రామ పంచాయతీ కి నాటి సర్పంచ్ శ్రీమతి గిర్ది జ్యోతి తిరుమల రెడ్డి గారు రిటర్న్ చేసిన మొత్తం. వివరాల వారిగా జీపి కి రిటర్న్ చేసిన ప్రకారంగా

1) 08.07.2024 రోజు జీపి TSBPASS అకౌంట్ కు రూ. 59500/-లు
2) 08.07.2024 రోజు జీపి 15th FC అకౌంట్ కు రూ. 100000/-లు
3) 08.07.2024 రోజు జీపి SFC అకౌంట్ కు రూ. 37201/-లు
4) 08.07.2024 రోజు జీపి FFC అకౌంట్ కు రూ.42000/-లు
5) 18.12.2021 రోజు జీపి FFC అకౌంట్ కు రూ. 75000/-లు

మొత్తం రూ. 313701/- లను గ్రామ పంచాయతీ కి రిటర్న్ చేయడం జరిగినది. ఇంకా నాటి సర్పంచ్ శ్రీమతి గిర్ది జ్యోతి తిరుమల రెడ్డి గారు రూ 429299/-లను గ్రామ పంచాయతీ కి చెల్లించవలెను. ఇట్టి విషయం తమరికి తెలియపరుస్తూ, తగు చర్య నిమిత్తం సమర్పించనైనది.

తమ విశ్వసనీయ,
మండల పరిషత్ అభివృద్ధి అధికారి
మం.ప్ర.ప చిన్నంబావి





గ్రామ పంచాయతీ నిధులను అడ్వాన్స్ రూపంలో తీసుకున్న సర్పంచ్ .

**అక్షర విజేత, చిన్నంబావి :** చిన్నంబావి మండల పరిధిలోని చిన్నమారుర్ గ్రామ పంచాయతీ ప్రజలు ఇంచార్జ్ ఎంపీడీవో రామస్వామికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. చిన్నమారుర్ గ్రామ పంచాయతీకి 2019 సంవత్సరము నుంచి 2023 సంవత్సరం వరకు విడుదలైన గ్రామపంచాయతీ నిధులు రూ,,4,29,299/-లు ఇప్పటి వరకు జమ చేయని గ్రామ మాజీ సర్పంచ్ పదవిలో ఉన్న చిన్నమారుర్ గ్రామ అభివృద్ధి కొరకు వచ్చిన నిధులు సి ఎఫ్ సి, ఎస్ ఎఫ్ సి, జి పి నిధులను గ్రామ అభివృద్ధి కొరకు వివిధ రకాలుగా గ్రామంలో ఉన్న సమస్యలు మరియు పనుల కొరకు ఖర్చు పెట్టకుండా ఆ నిధులను వివిధ నిర్మాణాల కొరకు, సెగ్రికేషన్స్ షెడ్డు, డంపింగ్ యార్డ్, క్రీడా ప్రాంగణం, స్మశాన వాటిక నిర్మాణాల కొరకు అడ్వాన్స్ రూపంలో తీసుకొని నిర్మాణాలు చేయడం జరిగింది. ఈ డబ్బులను తిరిగి సర్పంచ్ పదవి కాలం అయి పోయి రెండేళ్లు అవుతున్న గ్రామ పంచాయతీ అకౌంట్ కు జమ చేయలేదు అప్పటి సర్పంచు, ప్రస్తుతం మాజీ సర్పంచ్. ఈ విషయంపై మండల ఎంపీడీవో, ఎంపీవో, పంచాయతీ సెక్రెటరీ, అధికారులు నిర్లక్ష్యం వల్ల ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఈ నిధులను ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తీసుకోవడం జరిగింది అని ఆడిట్ అధికారులు స్పష్టంగా ఆడిట్ రిపోర్టులో నమోదు చేయడం జరిగింది. తక్షణమే మండల అధికారులు స్పందించి ఈ డబ్బులను రికవరీ చేయించి గ్రామ పంచాయతీ అకౌంట్ కు జమ చేయించాలని గ్రామ అభివృద్ధికి సహకరించాలని అధికారులను గ్రామ ప్రజలందరం కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మద్దిలేటి నాయుడు, మాజీ ఉపసర్పంచ్ బాలపీరు, గుడెపు శివారెడ్డి, గుండా వెంకటస్వామి, మద్దెల కృష్ణయ్య, కేత పోగు బుడ్డయ్య, బీమ్ పోగు తిరుమలేష్, మద్దూరి రామకృష్ణ, మద్దూరి రాజు, గుంపు నాగశేషులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ లో వృత్తివిద్యపై పది రోజులపాటు శిక్షణ కార్యక్రమం







**అక్షర విజేత: చిగురుమామిడి :** చిగురుమామిడి మండలంలోని ముల్కనూర్ మోడల్ స్కూల్,జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థులు వృత్తివిద్యపై పది రోజులపాటు శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్లు మోడల్ స్కూల్ కళాశాల ప్రిన్సిపాల్ కౌర్ గారు తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ దసరా సెలవులు పురస్కరించుకొని విద్యార్థులు మీడియా ఎంటర్టైన్మెంట్, బ్యూటీ అండ్ వెల్నెస్ లో ఇంటర్ షిప్ లో భాగంగా కిమ్స్ బ్యూటీ పార్లర్ కరీంనగర్ లో,హనుమాన్ డిజిటల్ స్టూడియో,ఎస్వి డిజిటల్ స్టూడియో,సాయి మనవి డిజిటల్ స్టూడియో లో శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేశారు.చదువుతో పాటు సెలవు దినాలలో ప్రత్యేక శిక్షణ తీసుకోవడం ద్వారా విద్యార్థులలో వృత్తి విద్యపై నైపుణ్యం మరింత పెంపొందించే అవకాశం ఉంటుందని,ఈ శిక్షణ ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యము వెలుగులోకి వస్తుందని అన్నారు.ఇంటర్ షిప్ ద్వారా విద్యార్థుల భవిష్యత్తులో ఉద్యోగ స్వయం ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయన్నారు.శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేయడం జరుగుతుందన్నారు

# నిరసన తెలిపితే కేసులా..? బీజేపీ నేతల ఆగ్రహం



**అక్షర విజేత షాద్ నగర్ :** షాద్‌నగర్ నియోజకవర్గంలో బీజేపీ కార్యకర్తలపై కేసులు నమోదు చేసిన పోలీసుల తీరును పార్టీ నాయకులు తీవ్రంగా తప్పుపట్టారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య ఆధ్వర్యంలో మంగళవారం షాద్‌నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని లేవనెత్తారు. ఈ సందర్భంగా మాట్లాడిన బీజేపీ నేతలు %-% కార్యకర్తలు ఎలాంటి విధ్వంసక చర్యలకు పాల్పడలేదని, ఎమ్మెల్యే కార్యాలయం అద్దాలు పగలగొట్టలేదు, ఫర్నిచర్ ధ్వంసం చేయలేదని స్పష్టం చేశారు. అయితే నిరసన తెలిపినందుకే షాద్‌నగర్ పోలీసులు తమపై అక్రమ కేసులు నమోదు చేశారని ఆరోపించారు. అందె బాబయ్య మాట్లాడుతూ, "ప్రతిపక్ష హోదాలో ప్రభుత్వాన్ని ప్రశ్నించడం మా హక్కు. గతంలో ప్రస్తుత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కూడా వంతెన నిర్మాణం కోసం ఆందోళనలు, రాస్తారోకోలు నిర్వహించారు. ఇప్పుడు మేము ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తే కేసులు నమోదు చేయడం అన్యాయం" అని అన్నారు. పోలీసుల వ్యవహారంపై డీజీపీకి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. బాధితుడు ప్రశాంత్ మాట్లాడుతూ, దస్తగిరి లింగం వాగులో మృతి చెందిన ఘటనకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో ఆందోళన చేశానని, కానీ పోలీసులు తనపై లాఠీచార్జ్ చేసి అక్రమ కేసు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. "మేము విధ్వంసాలకు పాల్పడలేదు. భవిష్యత్తులో కూడా ప్రజల కోసం ప్రశ్నిస్తూనే ఉంటాం, కేసులకు భయపడము" అని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో కొందుర్గు మండల అధ్యక్షుడు చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు హరిభూషణ్ పటేల్, కేశంపేట అధ్యక్షురాలు రాధిక, చౌదరిగూడ అధ్యక్షుడు రాజుతో పాటు అనేక మంది బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల ప్రకటన చెల్లదని రేవంత్ ఆత్మసాక్షికి తెలియదా?: బీఆర్ఎస్ పార్టీ



**అక్షర విజేత షాద్నగర్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాలతో పాలన సాగిస్తోందని.. ఇతర రాష్ట్రాల్లో తెలంగాణలో అన్ని గ్యారంటీలు అమలయ్యాయని కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేసుకుంటున్నారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ప్రజలను కొన్ని సార్లు మోసం చేయవచ్చు కానీ అన్ని సార్లు మోసం చేయలేరని ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై అదే మోసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని విమర్శించారు. బీసీ రిజర్వేషన్ల పెంపుపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని తెలిపారు. బీసీ రిజర్వేషన్లు ఖరారు చేయకుండా అడ్డగోలుగా ఇచ్చిన స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటనపై మంగళవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తప్పుబట్టారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు జీవో తెచ్చారు. ఆరు నెలలలోపే రిజర్వేషన్లు పెంచుతామన్నారు. అప్పుడే ఎందుకు జీవో తేలేదు అని రేవంత్ రెడ్డిని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. జీవోతోనే పని అయ్యేదుంటే అసెంబ్లీలో ఏక గ్రీవ తీర్మానం ఎందుకు? బిల్లు గవర్నర్, రాష్ట్రపతి దగ్గరకు ఎందుకు? నిలదీశారు. జీవో తెచ్చినట్టే తెచ్చి కోర్టులో కేసులు వేయించారు. కోర్టులో కేసు ఉన్నా స్థానిక ఎన్నికల ప్రకటన ఇచ్చారు. ఈ జీవో చెల్లదని వారి ఆత్మసాక్షికి తెలియదా? ఇతర రాష్ట్రాల్లో జీవో ద్వారా రిజర్వేషన్లు పెంచితే కోర్టులు కొట్టేశాయని ఈ ప్రభుత్వానికి తెలియదా? అని రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. అసెంబ్లీలో బిల్లును ఆమోదించి ప్రధానిని ఎందుకు కలవలేదు? ప్రధాని దగ్గరకు అఖిల పక్షాన్ని ఎందుకు తీసుకెళ్లలేదు? అని ప్రశ్నలు సంధించారు. కాంగ్రెస్, బీజేపీలు కలిసి బీసీలకు రిజర్వేషన్లు దక్కకుండా కుట్ర చేస్తున్నాయని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. ఆర్థికంగా వ్యయ ప్రయాసలకు ఓర్చి ఎన్నికల్లో గెలిచిన వారి పరిస్థితి కోర్టు కొట్టేస్తే ఏమిటి అని ప్రశ్నించారు. బీసీలను రేవంత్ రెడ్డి ఆర్థికంగా దివాళా తీయించాలనుకుంటుందా అని సందేహం వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టులో ఎవరు చిన్న పిటిషన్ వేసినా మొత్తం ఎన్నికల ప్రక్రియను రద్దు చేసే అవకాశం ఉందని గుర్తుచేశారు. బీసీలను కాంగ్రెస్ తెలివి లేని వాళ్లుగా భావిస్తోందా? ఎన్నికల్లో గెలిచిన బీసీల పదవులు రద్దయితే వారికి ఉన్నత పదవులు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇస్తుందా? అని రేవంత్ రెడ్డిని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సవాల్ చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ లో పేర్కొన్న ఏ ఒక్క అంశాన్ని అమలు చేయడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం తన చేతుల్లో ఉన్న హామీలు కూడా అమలు చేయడం లేదు. విద్యా ఉద్యోగాల్లో బీసీ రిజర్వేషన్ల పెంపునకు జీవో ఎందుకు జారీ చేయలేదు. తొమ్మిదో షెడ్యూల్ లో చేర్చినపుడే బీసీ రిజర్వేషన్ల పెంపునకు చట్టబద్దత వస్తుంది తప్ప ఇంకో మార్గం లేదు అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## వరద ఉధృతి వల్ల నీట మునిగిన ప్రాంతాలను సందర్శించిన మంత్రి వాకిటి శ్రీహరి

### నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కలెక్టర్ గారికి ఫోన్ చేసిన మంత్రి





**అక్షర విజేత కృష్ణ :** కర్ణాటక రాష్ట్రంలో క్లౌడ్ బరెస్ట్ వల్ల కృష్ణానది ఉగ్రరూపం దాల్చింది. ఈ నేపథ్యంలో వరద నీటిని కిందికి వదలటంతో కృష్ణా మండలంలోని గుడేబల్లూరు గ్రామ వాసవినగర్,కుసుమూర్తి,ఎస్కె పల్లి,తంగిడి, హిందూపూర్, కుసుమూర్తి,మారుతి నగర్ ప్రాంతాలు నీట మునిగాయి.వరద ఎక్కువగా వస్తుందని సమాచారం అందుకున్న మంత్రి వాకిటి శ్రీహరి అధికారులు అందరిని ముందుగానే అలెర్ట్ చేసి తగిన చర్యలు తీసుకోవాలి అని ఆదేశించారు. మంగళవారం రోజు ముంపు ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి పర్యటించి పరిస్థితులు ఏవిధంగా ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ 2008-09 సంవత్సరంలో భారీ వరద వచ్చింది.ఆ తర్వాత మళ్ళీ ఇప్పుడే ఆ స్థాయిలో వరద రావడం జరిగింది.దాదాపుగా 6.5 క్యూసెక్కులకు పైగా వరద నీరు కిందికి రావడం జరిగింది.అన్ని శాఖలను సమన్వయం చేసి ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల ఎలాంటి నష్టం జరుగలేదు అని చెప్పారు వరదల వల్ల పంట నష్టం బాగా జరిగింది.వరద తగ్గిన తరువాత నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ కు ఎమ్మార్వోకు ఆదేశించారు.నష్టపోయిన వారిని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుంది అన్నారు

## అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్త జనం





**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** రెబ్బన మండలం ఇందిరానగర్ గ్రామంలో వెలసిన శ్రీ కనకదుర్గాదేవి స్వయంభూ శ్రీ మహంకాళీ దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని తొమ్మిదవ రోజు అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది అమ్మవారి దర్శించడానికి వేలాది భక్తులు తరలివచ్చారు దుర్గాష్టమి కావడంతో ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు డిసిసి అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ రావు రెబ్బన మండల ప్రజా ప్రతినిధులు కాగజ్ నగర్ డివిజన్ లెవల్ పంచాయతీ ఆఫీసర్ హరి ప్రసాద్ అమ్మవారిని దర్శించి అమ్మవారికి ఓడి బియ్యం పట్టు వస్త్రాలు నైవేద్యాలు తలనీలాలు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు భక్తులకు దేవార వినోద్ స్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం ఆలయ అధ్యక్షుడు మోడెమ్ తిరుపతి గౌడ్ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేశారు

## కుటుంబ సభ్యులకు చెక్కు అందజేత



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పార్టీ తరఫున ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించినట్లు కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఓల్డ్ బోయినపల్లి 119వ డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తెలిపారు. బోయినపల్లి డివిజన్‌కు చెందిన పార్టీ కార్యకర్త మీసాల నరసింహ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా, పార్టీ సభ్యత్వం ద్వారా లభించిన ఇన్సూరెన్స్ మొత్తం కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ?2 లక్షల విలువైన చెక్కును నరసింహ కుమార్తె సుజాతకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్, కార్యదర్శి హరినాథ్, మట్టి శీను, బురి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా పెద్ద శంకరంపేటలో సద్దుల బతుకమ్మ పండుగ.....

### రంగురంగు పువ్వులతో అందంగా అలంకరణ తో సద్దుల బతుకమ్మ....

### తెలంగాణ సంస్కృతికి ఆనవాలు బతకమ్మ..

### ఆనంద ఉత్సవాలలో మహిళలు బతకమ్మ ఆటపాటలు...



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్ :** పెద్ద శంకరంపేట్ పట్టణంలో సద్దుల బతుకమ్మ పండుగ అంగరంగ వైభవంగా ఘనంగా జరిగాయి.. బతుకమ్మను రకరకాల పువ్వులతో గుణకపువ్వు తంగర పువ్వు బెల్లం పువ్వు బంతిపూలు చామంతి రకరకాల పువ్వులతో అందంగా అలంకరించి గునుక పువ్వుకు రకరకాల రంగులు వేసి బతుకమ్మను గుమ్మడి ఆకులు పరచి అనేక రకాల పూలతో అందంగా అలంకరించారు. పసుపుతో అందంగా గౌరమ్మను తయారుచేసి ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు. అనంతరం బతకమ్మను తీసుకొచ్చి మహిళలు డీజీ పాటలతో బతుకమ్మ ఆడుతూ పాడుతూ ఆనంద ఉత్సవాలతో గడిపారు. 9 రోజులు ఘనంగా నిర్వహించిన బతకమ్మ పండుగ 9వ రోజు సద్దుల బతుకమ్మ ఆఖరి బతుకమ్మ ప్రత్యేకంగా ఉంటుంది. పెద్ద శంకరంపేటలో తిరుమలాపురం మాధవ నగర్ కాలనీ గడికోట రామాలయం మందిర్ కొండల రాయుడు గుడి వద్ద టెంపుల్ ప్రియాంక కాలనీ పటేల్ నగర్ కాలనీ దుర్గామాత గూడెపు గల్లి వద్ద బతకమ్మను పెట్టి మహిళలు చిన్న పెద్ద తారతమ్యాలు లేకుండా ఆడుతూ పాడుతూ డీజే పాటలతో బతుకమ్మ పాటలతో నృత్యాలు చేశారు. అనంతరం పెద్ద శంకరంపేట్ బతుకమ్మ చెరువు తిరుమలాపురం చెరువు లో బతుకమ్మను పోయిరా బతుకమ్మ అంటూ నిమజ్జనం చేశారు. అనంతరం తెచ్చుకున్న సద్దుల బతుకమ్మ ప్రసాదాలను మహిళలు ఆడపడుచులు ఒకరికొకరు నైవేద్యం సమర్పించుకొని వాసు బొట్లు తీసుకొని కొంతసేపు ఆనందంగా గడిపారు.. అధికారులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేకమైన ఏర్పాటు చేశారు..

## హెచ్ బి కాలనీలో ఘనంగా దేవినవరాత్రి ఉత్సవాలు

### ప్రత్యేక పూజ లో పాల్గొన్న ఎంపీర్..





**అక్షర విజేత, కాప్రా :** మేడ్చల్ జిల్లా మున్సిపల్ పరిధిలోని దేవి నవరాత్రుల సందర్భంగా ఓం శక్తి యూత్ అసోసియేషన్ లక్ష్మీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్లో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పోలేపాక అంజయ్య, రాయిని ఉదయ్ కిరణ్,శ్రీనివాస్ ముదిరాజ్, కృష్ణానగర్ కాలనీ ప్రెసిడెంట్ మల్లారెడ్డి , గుప్తా , అంజయ్య , రాజేష్ , మల్లికార్జున్, సురేష్ గౌడ్, హర్ష రెడ్డి, నిక్కీ గౌడ్, సాయి కృష్ణ, ప్రియతమ, జెమిని, తదితరులు పాల్గొన్నారు.

## శివంపేట మండల అక్క చెల్లెమ్మలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన సంఘ సేవకులు!

### తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!



**అక్షర విజేత ,శివంపేట :** శివంపేట మండలంలోని వివిధ గ్రామాల అక్క చెల్లెమ్మలకు, సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు అని శివంపేట మండల సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతి కైనా సద్దుల బతుకమ్మ అని పూలను దేవతగా కొలిచే గొప్ప సాంప్రదాయం తెలంగాణకే సొంతం. తీరక్క పూలతో పేర్చిన బతుకమ్మతో పండుగ జరుపుకోవడం గొప్ప విషయం అని అన్నారు. ఈ సందర్భంగా మరొక్కసారి శివంపేట మండలంలోని మహిళలకు అందరికీ పేరుపేరునా సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు అని అన్నారు.

## దుర్గమ్మ తల్లి మండపాల దగ్గర అన్నదాన కార్యక్రమం





**అక్షర విజేత ఖమ్మం:-** 19వ డివిజన్లో రెండు దుర్గమ్మ తల్లి మండపాల దగ్గర అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ అన్నదాన కార్యక్రమాలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ ముఖ్యఅతిథిగా విచ్చేసి దుర్గమ్మ తల్లిని డివిజన్లోని ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో ఎల్లవేళల చల్లగా ఉండాలని దుర్గామాతని కోరుకున్నారు. అలాగే అన్నదాన కార్యక్రమాము కార్పొరేటర్ చేతుల మీదగా ప్రారంభించగ అన్నదాన కార్యక్రమానికి జనాలు భారీ ఎత్తున తరలివచ్చి ఈ అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మరియు జవాన్ నాగరాజు, పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య , రవి, ఉపేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సదర్ ఉత్సవ కమిటీ రాష్ట్ర కార్యదర్శి చీపిరి రవి యాదవ్‌కు మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ సన్మానం



**అక్షర విజేత షాద్నగర్ :** తెలంగాణ రాష్ట్ర సదర్ ఉత్సవ కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికైన చీపిరి రవి యాదవ్ ను మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ స్వగృహంలో శుభాకాంక్షలు అందుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ రవి యాదవ్‌ను శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు. ఎఅంజయ్య యాదవ్ మాట్లాడుతూ, సదర్ వంటి సాంప్రదాయ ఉత్సవాలను మరింత వైభవంగా, ఆభరణంగా నిర్వహించేందుకు ఎల్లప్పుడూ కృషి చేయాలని సూచించారు. యాదవ సమాజ ఐక్యత కోసం కొత్తగా ఎన్నికైన రాష్ట్ర కార్యదర్శి రవి యాదవ్ కృషి చేయాలని ఆకాంక్షించారు.

## సరస్వతి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి జి విజయ్ కుమార్ కుటుంబ సభ్యులు



**అక్షర విజేత షాద్నగర్ :** హిందు పర్వదినాల్లో అత్యంత పవిత్రమైన ఉత్సవాలే శరన్నవరాత్రి ఉత్సవాలు మనిషిలో సద్గుణాలు పెంపొందాలన్నా, కర్మ విముక్తి కావాలన్నా, మానసిక శక్తిని పెంపొందించుకోవాలన్న దుర్గామాత అమ్మవారిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించాలని కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ జి విజయ్ కుమార్ కోరారు. దసరాసర నవరాత్రి ఉత్సవాల పురస్కరించుకొని సోమవారం సాయంత్రం చెక్కలోని గూడ గ్రమంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, అన్న ప్రసన్న స్వాములకు బిక్ష పెట్టారు. తొమ్మిది రోజులపాటు అమ్మవారిని వివిధ రూపాల్లో కొలుస్తూ పూజలు చేయడం మన సంప్రదాయమని, హిందూ పర్వదినాలలో అత్యంత పవిత్రమైన, భక్తి శ్రద్ధలతో కూడిన ఉత్సవాలు శరన్నవరాత్రి ఉత్సవాలు అని పేర్కొన్నారు. దసరా పర్వదినం అమ్మవారికి చేసే పూజా తంతువు అధర్మంపై ధర్మం గెలుపును సూచిస్తుందని అభిప్రాయపడ్డారు. అమ్మవారి కార్యక్రమంలో దయ , కృపతో రైతులు సంతోషంగా ఉండాలని, సకలజనులు ప్రశాంతమైన వాతావరణంలో జీవనం సాగించాలని ఆకాంక్షించారు.

## శ్రీ దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** శ్రీ దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ తెలిపారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ సంతోషిమాత దుర్గామాతగా భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ సందర్భంగా వారు సతీసమేతంగా అమ్మవారి సన్నిధిలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ వారి ఆశీస్సులతో సకాలంలో వర్షాలు పడ్డాయని, అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. దేవాలయ కమిటీ సభ్యులు శాలువతో ఘనంగా సన్మానించారు.మీరు వెంట వీరి శ్రీమతి శృతి తదితరులు ఉన్నారు.

## బీజేపీ మండల స్థాయి సాధారణ సమావేశం

### స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ జెండా ఎగురవేస్తం

### బిజెపి మండల అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలో మంగళవారం బిజెపి సాధారణ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ సీనియర్ నాయకుడు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సింగం సత్తయ్య,మర్కూక్ మండల బీజేపీ అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగురవేస్తుందని,ప్రజలు బీజేపీ వైపు ఉన్నారని,మర్కూక్ మండలంలో అత్యధిక స్థానాలు బీజేపీ కైవసం చేసుకుని జండా ఎగరవేయడం ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితులు పాల్గొన్నారు.

# అక్షర విజేత ఎఫెక్ట్: దొంగలు దొరికారు

23-9-2025 రోజు మండలంలో దొంగలున్నారు జాగ్రత్త అనే కథనానికి స్పందన






**అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట్:** గోపాల్పేట మండల కేంద్రానికి సంబంధించి 23-9-2025 వ రోజు అక్షర విజేత జాతీయ దినపత్రికలో వచ్చిన ఆ మండలంలో దొంగలున్నారు జాగ్రత్త అనే కథనానికి స్పందన రావడం జరిగింది. పాటి గడ్డ తండా అలాగే బుద్ధారం గ్రామాలలో జరిగిన దొంగతనం కేసులలో మంగళవారం ఒక నిందితుడిని కోర్టులో హాజరు పరచడమైనదని ఆయన అన్నారు. అదేవిధంగా అతని పేరు ఆవుల అశోక్ సాగర్ (26) బుద్ధారం గ్రామం ఒక వివో ఫోను అలాగే వెండి కాళ్ల పట్టీలు స్వాధీనం పరచుకోవడమైనదని పోలీసులు తెలిపారు.


# కృష్ణ భీమా వరద ప్రాంతాలను పరిశీలన





**అక్షర విజేత కృష్ణ :** కృష్ణ మండలంలోని గుడేబల్లూరు గ్రామ వాసునగర్ కుసుమర్తి ఎస్కె పల్లి హిందూపూర్ తంగిడి మారుతీ నగర్ కృష్ణ బీమా నదుల ప్రవాహనికి పూర్తిగా పంట పొలాలు మునిగయి అని మరి కొద్ది రోజుల్లో కోతకు రానున్న వందల ఎకరాల పంట పూర్తిగా దెబ్బతింది అని విషయం తెలుసుకున్న మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి వరద ప్రభావిత ప్రాంతాలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్వయంగా పరిశీలించి వివరాలను అక్కడ అధికారులు అడిగి తెలుసుకున్నారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతికొచ్చే పంట నష్టపోయిన రైతులకు పంట నష్టం అందిఇవ్వాలని అదేవిధంగా నీట మునిగిన ఇళ్లను ప్రభుత్వమే సొంత ఖర్చులతో మరమ్మతులు చేయించాలని తెలిపారు

# కాగజ్నగర్లో దుర్గాదేవిగా అమ్మవారి దర్శనం



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శరన్నవరాత్రుల్లో భాగంగా 9వ రోజు అమ్మవారు దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. దుర్గముడు అనే అసురుణ్ణి సంహరించడానికి అమ్మవారు దుర్గాదేవిగా అవతరించిందని పూజారులు తెలిపారు. ప్రత్యేక అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకునేందుకు పట్టణంలోని భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలు చేశారు.

# పేకాట స్థావరంపై దాడి ఏడుగురి అరెస్టు



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ మండలం బారెగూడ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారంతో కాగజ్ నగర్ రూరల్ ఎస్సై సందీప్ కుమార్ సిబ్బందితో కలిసి దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అక్రమ కార్యకలాపాలను సహించేది లేదని, సామాజిక క్రమశిక్షణకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఎలిమినేడులో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు







## ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఎలిమినేడు ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి సద్దుల బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ బతుకమ్మ ఉత్సవాలలో గ్రామ మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రపంచంలో ఏ దేశంలో లేని బతుకమ్మ పండుగ ఒక తెలంగాణ ప్రాంతానికే ప్రత్యేకం, ప్రకృతి ఒడిలో లభించే రకరకాల పూలైన తంగేడు, గునుగు, బంతి, గుమ్మడి పువ్వు, చామంతి, కట్ల పువ్వులు చివరి రోజు అయినా సద్దుల బతుకమ్మను సుందరంగా అలంకరించి బతుకమ్మ చుట్టూ లయబద్ధంగా చప్పట్లు కొట్టుతూ అడుగులు వేస్తూ వలయాకారంగా బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ఉయ్యాల పాటలు, డిజె సౌండ్ సిస్టం పాటలతో గౌరమ్మను (బతుకమ్మ)గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేశారు. బతుకమ్మకు ఉయ్యాల పాటలలో ఉన్న ఆంతర్యం ఏమిటో ఒకసారి పరిశీలిద్దాం, ఉయ్యాల పాటలలో మహిళలు తమ కష్టసుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, పురాణాలు, చారిత్రక సంఘటనలు, మేళవించి పాడుతుంటే చెవులకు వినసొంపుగా ఉంటాయి, సుమారు 1000 సంవత్సరాల నుండి తెలంగాణ ప్రాంతంలో బతుకమ్మను తమ ఇంటి దేవతగా భావించి పూజిస్తారు, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ నిలిచింది, తెలంగాణ అస్తిత్వం బతుకమ్మ పండుగలోనే ఇమిడి ఉంది, ఈ సాంప్రదాయం ఎలా మొదలైందో చెప్పడానికి ఎన్నో కథలు ప్రాచుర్యంలో ఉన్నాయి అని ఫ్రెండ్స్ యూత్ సభ్యులు తెలిపారు.

# సంగెపు లక్ష్మీ సాహితీ ని సత్కరించిన శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం

**అక్షర విజేత ఖమ్మం:** -శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా కమిటీ వారి ఆధ్వర్యంలో కుమారి సంగెపు లక్ష్మీసాహితి మరియు పొనుగోటి ఉపేందర్ కి సత్కారం. ఇటీవల ప్రభుత్వ నిర్వహించిన గ్రూపు 1 2 పరీక్షలలో ఉత్తీర్ణులై గ్రూపు వన్ లో డీఎస్పీగా నియామకమైనటువంటి వైరా పట్టణం సంగెపు వెంకటేశ్వర్లు కవిత దంపతుల పుత్రిక కుమారి సంగేపు లక్ష్మీసాహితిని కలిసిన శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ బాధ్యులు కుమారి సంగెపు లక్ష్మీసాహితిని అభినందిస్తూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విధి నిర్వహణలో ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పరచుకొని అందరిలో మంచి పేరు తెచ్చుకోవాలని తద్వారా తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఇటీవల ఫలితాలు వెలువడిన గ్రూపు 2 పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి ఎక్సైజ్ ఎస్సైగా నియామకం పొందిన చింతకాని మండలం చింతకాని గ్రామానికి చెందిన పొనుగోటి శ్రీను భాగ్యమ్మ దంపతుల కుమారుడు పొనుగోటి ఉపేందర్ ని కలిసిన శ్రీ దక్ష ప్రజాపతి సొసైటీ ముఖ్య నాయకులు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు పొనుగోటి ఉపేందర్ ని అభినందిస్తూ శాలువాతో సత్కరించి విధి నిర్వహణలో భవిష్యత్తులో మంచి పేరు తెచ్చుకోవాలని తద్వారా తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ అధ్యక్షులు తిగుళ్ళ వెంకటరమణ సొసైటీ గౌరవాధ్యక్షులు కానుగుల రాధాకృష్ణ





శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు దరిపల్లి కిరణ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి ఎలా సాగరపు ప్రసాద్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మొగిలిచర్ల వెంకటేష్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపాటి హనుమంతరావు ఉపాధ్యక్షులు కాంపాటి రమేష్ ట్రెజరర్ కొలిచలం చిరంజీవి.

# బతుకమ్మ సంబరాల విజేతలు



**అక్షర విజేత, చొప్పదండి:** పదమూడో వార్డు పరిదిలోని మూడుచోట్ల చొప్పదండి బ్రాహ్మణ అర్చాక పురోహిత సంఘం అధ్యక్షుడు శ్రీమాన్ తులసి ప్రభాకరచార్యులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లక్కీ డ్రా లో తోమ్మది ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు పదిహేను మందికి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు . బతుకమ్మ సంబరాల్లో బహుమతులు గేలిచిన వారు ఆనందం వ్యక్తం చేశారు.మరిమడ్ల వాడ జ్యోతినగర్ లో ప్రథమ బహుమతి అర్థవేళ్ళి జ్యోత్స్న శ్రీనివాస్ ద్వితీయ మరిమడ్ల లక్ష్మి పోశమల్లు మూడవ మరిమడ్ల పద్మ మెహన్ గేలుపోందారు. కుర్మవాడలో పెద్ది రమాలత బీరయ్య రేండవబహుమతి చుక్కా మౌనిక మూడవ అమరగోండ సంధ్య గెలుపోందారు.పంతులు గ్రౌండ్ దుర్గా భవాని మంటపం ముందు ప్రథమ దండే లత సురేష్ ద్వితీయ మంద విజయ అంజయ్య తృతీయ బహుమతి తిరునహరి సావిత్రి సత్యనారాయణ లు లక్కిడ్రాలో గేలుపోందారు మూడుచోట్ల పదిహేను మందికి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు పదేళ్ల ఇద్దరూ అమ్మాయిలు ఇద్దరూ అబ్బాయిలకు భఘ్గీగీత పుస్తకాలు అందజేశారు.ఈ బహుమతులను ఏస్వీజేసీ డైరెక్టర్ సింహాచలం హరికృష్ణ ముందు అంజయ్య సింహాచలం ప్రభాకర్ చార్యులు పెద్దిరాములు పెద్ది శ్రీనివాస్ మరిమడ్ల రాజిరెడ్డి చేతులమీదుగా అందజేశారు.ఈ సందర్భంగా రానున్న రోజుల్లో ఇంకా ఆకర్షణీయమైన బహుమతులు అందజెస్తామని ప్రభాకర చార్యులు తేలిపారు.ఈ కార్యక్రమంలో మాత యూత్ క్లబ్ సభ్యులు యంగ్ బాయ్స్ యూతుక్లభ్ సభ్యులు వాడలోని ప్రముఖులు ఆడపడుచులు పాల్గోన్నారు

# మినీ మేడారం అగ్రంపాడులో ఘనంగా సద్దుల బతుకమ్మ



**అక్షర విజేత పరకాల ప్రతినిధి :** మినీ మేడారం సమ్మక్క సారలమ్మ అగ్రంపాడులో సద్దుల బతుకమ్మ ఘనంగా నిర్వహించారు. చంటి పిల్లలనుండి పెద్దల వరకు తిరు ఒక్క పువ్వులతో అలంకరించిన బతుకమ్మలను మహిళలందరూ సాంప్రదాయ దుస్తుల్లో ముస్తాబై బతుకమ్మలతో ప్రాంగణానికి చేరుకొని ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం బతుకమ్మలను చెరువులో వేశారు. ఈ కార్యక్రమం కి ఏర్పాట్లు చేసిన బోరిగం స్వామి, శ్రీనివాస్, మెంతుల లింగమూర్తి, కత్తెరసాల మల్లేశం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపురం మండలంలో వాడవాడల సద్దుల బతుకమ్మ సందడి





**అక్షర విజేత వెంకటాపురం. నూగురు :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని గ్రామ గ్రామాన తెలంగాణ సంస్కృతిక సద్దుల బతుకమ్మ సంబరాల్లో ఆడపడుచులు రకరకాల పూలతో తామర పూలు. బీర పూలు. గుమ్మడి పువ్వు. గునుగు పువ్వు. తంగేడు పువ్వు టేకు పూలతో బతుకమ్మలను పేర్చి . ఆడపడుచులు ఉపవాస వంటి పొద్దులతో భక్తి శ్రద్దలతో సద్దుల బతుకమ్మను గ్రామంలోని వెలసి ఉన్న బతుకమ్మ గుడి వద్దకు మహిళలందరూ చేరుకొని మేళ తాళాలతో బతుకమ్మ ఆటపాటలతో పళ్ళు ఫలహారాలతో బతుకమ్మను పోయిరా బతుకమ్మ పోయిరావమ్మా అంటూ గంగమ్మ ఒడిలోకి సాగనంపడంతో భక్తుల తోటి తీసుకువచ్చిన పండ్లు ప్రసాదాలను తోటి భక్తులకు ఒకరికొకరు ప్రసాదం ఇచ్చుకోవడం. పిల్లాపాపలతో మహిళలు కుటుంబ సభ్యులతో గంగమ్మ ఒడిలో స్థానాలతో బతుకమ్మ పండుగ ముగుస్తుంది.

# సైలెంట్ ఆరిటెక్ట్ ఆఫ్ మాడ్రన్ ఇండియా



దివంగత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు నివాళులర్పిస్తున్నాం. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంతాప తీర్మానానికి మా పార్టీ తరపున మద్దతు ప్రకటిస్తున్నాం. మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలన్న ప్రతిపాదనకు సంపూర్ణంగా మద్దతు తెలుపుతున్నాం. భారతరత్న పురస్కారానికి మనోహ్మన్‌సింగ్ అర్హులని భావిస్తున్నాం. ప్రభుత్వ ప్రకటనతో ఏకీభవిస్తున్నాం. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ గొప్పదనాన్ని, సామర్థ్యాన్ని, తెలివితేటలను మొదటిసారిగా గుర్తించింది మన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు అనేది నిర్వివాదాంశం. పీవీ దేశ ప్రధానిగా ఎన్నికైన తర్వాత ల్యాట్రల్ ఎంట్రీ (రాజకీయాలతో సంబంధం లేనివారిని రాజకీయాల్లోకి తీసుకురావడం) ద్వారా రాజకీయాలతో సంబంధం లేని, ఆర్‌బీఐ గవర్నర్‌గా పనిచేసిన మంచి ఆర్థికవేత్తగా గుర్తించి మన్మోహన్‌ను ఆర్థికశాఖ మంత్రిగా నియమించారు. మన్మోహన్‌సింగ్ 1991లో బడ్జెట్ ప్రవేశపెడుతూ.. 'ప్రపంచం మొత్తం వినాల్సిన సమయం వచ్చింది-నా దేశం మేలొని ఉన్నది' అంటూ గొప్పగా మాట్లాడారు. ఆ మాటలు.. ఆయన సిద్ధాంతం, నాటి పీవీ నరసింహారావు నాయకత్వం నేడు దేశంలో సమూలమైన విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చింది. 15 రోజులు మాత్రమే ఫారెక్స్ నిల్వలున్న ఆనాటి రోజు నుంచి ప్రపంచమంతా ఆశ్చర్యపడే స్థాయికి దేశాన్ని పరుగెత్తించిన ఆర్థిక సంసరణల శీలి డాక్టర్ మన్మోహన్‌సింగ్. అనవసరపు డాంభికాలు, ఆర్భాటాలు, హడావుడి లేకుండా 'సింపుల్ లివింగ్.. హై థింకింగ్' అనే మాటకు పర్యాయపదంగా మన్మోహన్‌సింగ్‌ను మనం చెప్పుకోవచ్చు. విశ్వాసం అనేది నేటి రాజకీయాల్లో చాలా అరుదైన పదం. తనకు అండగా నిలబడిన కాంగ్రెస్ పార్టీకి జీవితాంతం సేవలందించిన మహానుభావుడు మనోహ్మన్‌సింగ్. ఆర్థికమంత్రిగా, తర్వాత ప్రధానిగా పదేండ్లు పనిచేసి, ఆ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత కూడా పార్టీ కోసం పనిచేసిన, అవసరమైతే పూర్తి స్థాయిలో ప్రజాస్వామిక నిరసనల్లో పాల్గొన్న అభ్యుదయవాది, నిరాడంబర మనిషి మన్మోహన్ సింగ్. ఆయన ప్రధానిగా ఉన్న కాలంలోనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్.. ఏడాదిన్నరపాటు వారి క్యాబినెట్‌లో కేంద్రమంత్రిగా పనిచేశారు. నాటి కాంగ్రెస్ పార్టీ తో పొత్తు పెట్టుకుని గెలుపొందిన తర్వాత భాగస్వామ్య పక్షాలను మంత్రివర్గంలోకి తీసుకున్నారు. కేసీఆర్‌కు షిప్పింగ్ మంత్రి పదవి ఇస్తే.. డీఎంకేతో చికుముడి ఏర్పడింది. యూపీఏలో ప్రధాన భాగస్వామ్య పక్షం డీఎంకే అభ్యంతరం లేవనెత్తింది. తమకు హామీనిచ్చి వారికి ఎలా ఇస్తారని అభ్యంతరం వ్యక్తం చేస్తే కేసీఆర్ క్షణం కూడా సంకోచించకుండా మన్మోహన్ సింగ్ వద్దకు వెళ్లి 'నేను వచ్చింది పదవుల కోసమో, పోర్ట్‌ఫోలియోల కోసమో కాదు, నేను వచ్చింది తెలంగాణ కోసం' అని చెప్పి కేసీఆర్.. ఆ మంత్రిత్వ శాఖను డీఎంకేకు ఇచ్చారు. ఈ సందర్భంగా 'ఏ నిబద్ధతతో వచ్చారో, అది ఫలించాలని కోరుకుంటున్నాన'ని మన్మోహన్ కేసీఆర్‌తో అన్నారు. 'మీరు తీసుకున్న నిర్ణయంతో గుర్తింపు వస్తుంది, మీరు కర్మయోగిగా గుర్తించబడతారు' అని అన్నారు. ఒక గొప్ప ఆలోచనకు అరుదైన సంద ర్భం వచ్చినప్పుడు ప్రపంచంలో ఏ శక్తీ దానిని ఆపలేదు. దీన్ని మన్మోహన్‌సింగ్ బలంగా నమ్మారు కాబట్టే తెలంగాణ ఉద్యమంలో ఉన్న నిబద్ధత, ఉద్యమానికి ఉన్న బలం, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తి.. అన్నీ ఆయనకు అర్థమయ్యాయి. కాబట్టే అనివార్య పరిస్థితుల్లో మన్మోహన్‌సింగ్ నాయకత్వంలో తెలంగాణ ఏర్పడింది. దాన్ని మేం మరిచిపోం. మన్మోహన్‌సింగ్ నిబద్ధతను గుర్తు చేసే సందర్భంలో సరిగ్గా ప్రధానిగా వారు ఎన్నికైన ఆరు నెలలకు.. క్యాబినెట్ సహచరుడిగా 2004, డిసెంబర్ 18 (సరిగ్గా 20 ఏండ్ల కిందట) ముఖ్యమైన డెలిగేషన్ తీసుకొస్తున్నారని, తమకు సమయం ఇవ్వాలని కేసీఆర్ కోరారు. బలహీన వర్గాలకు చెందిన ఆర్.కృష్ణయ్య, వకుళాభరణం కృష్ణమోహన్‌రావు వంటి నాయకులను తీసుకొస్తున్నా తమకు ఐదు నిమిషాలు సరిపోదని 30 నిమిషాలు కావాలని కోరారు. సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న నాటి ప్రధాని వారికి 45 నిమిషాల సమయం ఇచ్చారు. ఓబీసీలకు అన్ని రాష్ట్రాల్లో మంత్రిత్వ శాఖలున్నాయి. కేంద్రంలో ఓబీసీలకు ఒక మంత్రిత్వ శాఖ ఉండాలని వారు చెప్పడంతో 45 నిమిషాల సమయం ఇచ్చిన మన్మోహన్‌సింగ్ గంటన్నరపాటు వారితో గడిపి సమస్యను పూర్తిస్థాయిలో అధ్యయనం చేశారు. చూస్తానంటూ హామీనిచ్చారు. ఇది ఆయన గొప్పతనానికి నిదర్శనం. ఎన్నో అడ్డంకులు, ఎన్నో అభ్యంతరాలున్నా మన్మోహన్‌సింగ్ ప్రజా ఉద్యమాలకు అండగా నిలబడ్డారు. ఎన్నడూ, ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా సంసరణల బాట నుంచి వెనకి తగ్గలేదు. ఆయన్ని మనం 'సైలెంట్ ఆరిటెక్ట్ ఆఫ్ మాడ్రన్ ఇండియా' అని పిలువవచ్చు. ఆయన మన్మోహన్ కాదు, మౌన మోహన్ సింగ్ అని, మౌన ముని అని పేర్లు పెట్టారు. అయితే, అవేవీ పట్టించుకోకుండా ఆయన తన పని తను చేసుకుంటూ పోయారు. విప్లవాత్మకమైన సంసరణలు తీసుకువచ్చారు. ఎంతో మంది అనేక రకాలుగా అవమానించే ప్రయత్నం చేసినా ఆయన పట్టించుకోకుండా ముందుకువెళ్లారు. అవమానిస్తే ఆకాశం స్థాయి తగ్గదు. ఎన్ని నిందలు వేసినా మహోన్నతులు వణకరు, బెణకరు. అలాంటి స్థితప్రజ్ఞతను మనం మన్మోహన్‌సింగ్‌లో చూశాం. మన్మోహన్ సింగ్ గురించి మాట్లాడుకునేటప్పుడు మన తెలుగు బిడ్డ.. తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు గురించి కూడా గుర్తుచేసుకోవాలి. మన్మోహన్‌ను రాజకీయాల్లోకి తీసుకువచ్చిందే పీవీ. కేసీఆర్ ఆదేశాల మేరకు నేను, మా పార్టీ రాజ్యసభ సభ్యుల బృందం ఢిల్లీకి వెళ్లి మన్మోహన్‌సింగ్‌కు ఘనంగా నివాళులర్పించాం. ఆయన అంత్యక్రియల్లో పాల్గొన్నాం. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించాం. మా సానుభూతి వ్యక్తం చేశాం. ఢిల్లీలో మన్మోహన్‌సింగ్‌కు జరిగిన గౌరవప్రదమైన వీడోలు మన పీవీకి జరుగలేదనే బాధ కలిగింది. మన్మోహన్‌కు భారతరత్న ఇవ్వాలని, విగ్రహం పెడతామని సీఎం ప్రకటించారు. మేం స్వాగతిస్తున్నాం. ఆయా కార్యక్రమాల్లో మేం కూడా పాల్గొంటాం. మనవాడైన పీవీ నరసింహారావుకు కూడా ఢిల్లీలో స్మారకం ఏర్పాటుచేయాలని తెలంగాణ శాసనసభ తీర్మానం చేయాలి.

## హెచ్ఎంపీవీ కలకలం ఈ ఆహార పదార్థాలతో చెక్ పెట్టండిలా



హెచ్ఎంపీవీ వైరస్ కలకలం సృష్టిస్తోన్న సంగతి తెలిసిందే. ఇండియాలోనూ కేసులు నమోదు అవుతున్నాయి. బెంగళూరు, అహ్మదాబాద్‌లో హెచ్ఎంపీవీ కేసులు నమోదు కావడంతో.. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అలర్ట్ అవుతున్నాయి. అంతేకాకుండా హెచ్ఎంపీవీ వైరస్ నివారణకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి..? రోగ నిరోధక శక్తిని పెంపొందించుకునేందుకు ఎలాంటి ఆహార పదార్థాలు తీసుకోవాలనే దానిపై డాక్టర్లు పలు సలహాలు సూచనలు ఇస్తున్నారు. ఈ వైరస్‌ను ఎదుర్కోవాలంటే మన మెనూలో స్వల్ప మార్పులు చేసుకోవాలని సూచిస్తున్నారు. డైట్ ప్లాన్ తప్పనిసరిగా ఉండాలని చెబుతున్నారు. రోగ నిరోధక శక్తిని పెంపొందించే ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచిస్తున్నారు. దీంతో వైరల్ ఇన్‌ఫెక్షన్‌కు గురైన త్వరగా కోలుకోనే సామర్థ్యం ఉంటుందని చెబుతున్నారు.

### ఏయే ఆహార పదార్థాలు తీసుకోవాలంటే..?

యాంటీ ఆక్సిడెంట్స్ ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలి. అంటే ఉసిరి, ఆరెంజ్, నిమ్మ, రెడ్ పెపర్ తీసుకోవాలి. ఉసిరిలో విటమిన్ సీ పుష్కలంగా ఉంటుంది. ఆరెంజ్, నిమ్మలో కూడా విటమిన్ సీతో పాటు ప్లావినాయిడ్స్, లిమోనాయిడ్స్ ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తాయి. రెడ్ పెప్పర్‌లో విటమిన్ సీ, విటమిన్ బీ6, యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా లభిస్తాయి. పసుపు, అల్లం, దాల్చిన చెక్క కూడా వైరల్ ఇన్‌ఫెక్షన్లకు మంచి మెడిసిన్‌గా పని చేస్తాయి. విటమిన్ డీ, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉన్న ఆహార పదార్థాలను కూడా తీసుకోవాలి. చేపలు, మష్రూమ్స్(పుట్టగొడుగులు), పాల ఉత్పత్తులు కూడా మంచివి. రెండు రోజులకు ఒకసారి దానిమ్మ తింటే మంచిదని డాక్టర్లు చెబుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళ గ్రీన్ టీ సేవించొచ్చు.

# చలికాలమంటే భయం!



మా అబ్బాయి వయసు అయిదేండ్లు. చలికాలం మొదలైందంటే చాలు జలుబు, దగ్గుతో బాధపడుతుంటాడు. డాక్టర్ దగ్గరికి తీసుకెళ్తే నెబ్యులైజర్ వాడమన్నారు. వాడితే తగ్గిపోతుంది. ఇలా ఎండకాలం వచ్చేదాకా నెబ్యులైజర్ వాడాల్సి వస్తుంది. మిగతా కాలంలో బాగానే ఉంటాడు. ఈ సమస్యకు పరిష్కారం సూచించగలరు? మీ బిడ్డకు శ్వాసనాళాలు కుంచించుకుపోయే 'హైపర్ యాక్టివ్ ఎయిర్‌వే డిసీజ్' ఉండి ఉండొచ్చు. చల్లని వాతావరణం, దుమ్ము, కాలుష్యం, శ్వాస సంబంధమైన ఇన్ఫెక్షన్ల బారినపడినప్పుడు కొందరిలో శ్వాసనాళాలు కుంచించుకుపోతాయి. ఇలా జరిగినప్పుడు పిల్లల్లో పిల్లికూతల వంటి చప్పుడు వస్తుంది. ఇది పెద్దవాళ్లలో ఉండే ఆస్తమా లాగా ఉంటుంది. ఈ సమస్యకు నెబ్యులైజర్ ఉపశమనం కలిగిస్తుంది. బిడ్డకు పదేపదే ఇలా జరుగుతుంటే దీని నివారణ కోసం చికిత్స కూడా తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది. ఇన్‌హేలర్ వాడాలి. మన సమాజంలో ఇన్‌హేలర్ వాడకం పట్ల అపోహలు, భయాలు ఉన్నాయి. ఇన్‌హేలర్ తక్కువ డోసులో సమస్య తీవ్రతను తగ్గిస్తుంది. మీ బాబుని శ్వాసకోశ నిపుణులకు చూపించండి. ప్రివెంటివ్ థెరపీ, ఇన్‌హేలర్ థెరపీ అవసరాన్ని బట్టి తీసుకోండి. ఏ కారణం వల్ల ఈ సమస్య వస్తుందో గుర్తించడం అన్నిటికన్నా ముఖ్యమైన విషయం. సమస్యకు కారణం తెలిస్తే పిల్లల్ని దానికి దూరంగా ఉంచితే అది పరిష్కారమైనట్టే. డైరీ పెట్టుకుని ఎప్పుడు ఇబ్బంది పడుతున్నాడు? ఎంత తీవ్రంగా ఉంది? మందు ఇస్తే, దాని ప్రభావాన్ని రాస్తూ పోవాలి. అలాగే ఎదుగుదల ఎలా ఉందో కూడా రాయాలి. పెరుగుతున్న వాతావరణ కాలుష్యం కూడా దీనికి కారణం కావొచ్చు. మీ బిడ్డ సమస్య ఆస్తమా అయి ఉండొచ్చు. మీ ఇంట్లో ఎవరికైనా ఎలర్జీ, ఆస్తమా వంటి లక్షణాలు ఉన్నదీ, లేనిదీ చెప్పలేదు. ఆస్తమా అంటే చాలామంది భయపడతారు. పద్ధతి ప్రకారం వైద్యం చేస్తే ఆస్తమాను తగ్గించవచ్చు. ఇప్పుడు మీరు రెండు ముఖ్యమైన పనులు చేయాలి. బిడ్డకు పోషకాహారం ఇవ్వడం ద్వారా ఈ అనారోగ్య సమస్యను తట్టుకునేలా సిద్ధం చేయడం మొదటిది. పిల్లల శ్వాసకోశ వైద్యులు సూచించిన మందులు, ఇన్‌హేలర్ వాడటం రెండోది. వీటివల్ల కొంత ఉపశమనం లభించవచ్చు.

### చలికాలంలో వెచ్చగా ఉండాలా

## అయితే రోజూ లవంగాలను తినండి



చలికాలం మరింత ముందుకు సాగింది. అనేక చోట్ల సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. దీంతో చలి నుంచి తమను తాము రక్షించుకునేందుకు చాలా మంది అనేక మార్గాలను అనుసరిస్తున్నారు. చలికాలంలో చలి నుంచి రక్షణగా ఉండేందుకు చాలా మంది ఉన్ని దుస్తులను ధరిస్తుంటారు. అలాగే తీసుకునే ఆహారంలోనూ అనేక మార్పులు చేస్తుంటారు. అయితే చలికాలంలో శరీరాన్ని వెచ్చగా ఉంచడంలో పలు ఆహారాలు ముఖ్య పాత్ర పోషిస్తాయి. వాటిల్లో లవంగాలు కూడా ఒకటి. లవంగాలనుఈ సీజన్‌లో తీసుకోవడం వల్ల శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవచ్చు. అలాగే లవంగాలను తినడం వల్ల మనకు పలు ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి. కనుక ఈ సీజన్‌లో లవంగాలను తినాలని వైద్యులు సూచిస్తున్నారు.

### కాళ్లు, చేతులు కూడా..

చలికాలంలో మనం శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే వస్త్రాలను ధరిస్తుంటాం. అయినప్పటికీ మన కాళు ్లు, చేతులు చల్లగా మారుతుంటాయి. న్యూట్రిషనిస్టులు చెబుతున్న ప్రకారం మన శరీరంలో రక్త సరఫరా లేనందువల్లే కాళ్లు, చేతులు చల్లగా ఉంటాయట. అందుకనే మిగిలిన శరీరం మొత్తం వెచ్చగా ఉన్నప్పటికీ కాళ్లు, చేతులు చల్లగా ఉంటాయి. అయితే లవంగాలను తినడం వల్ల కాళ్లు, చేతులను కూడా పూర్తిగా వెచ్చగా ఉంచుకోవచ్చు. ఇవి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. చలికాలంలో కచ్చితంగా లవంగాలను ఆహారంలో భాగం చేసుకోవాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. లవంగాలను తినడం వల్ల శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో కాళ్లు, చేతులకు రక్తం సరిగ్గా సరఫరా అవుతుంది. ఫలితంగా ఆయా భాగాలు కూడా వేడిగా ఉంటాయి. లవంగాల్లో యూజినాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది రక్తనాళాలను వెడల్పుగా చేస్తుంది. దీంతో రక్త సరఫరా పెరుగుతుంది. ఫలితంగా చల్లగా ఉండే చేతులు, కాళ్లు కూడా వెచ్చగా మారుతాయి. ఇక లవంగాలను తినడం వల్ల పలు ఇతర ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు.

### యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ..

లవంగాల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చాలా శక్తివంతమైనవి. ఫ్రీ ర్యాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఈ సీజన్‌లో వచ్చే దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. లవంగాల్లో యాంటీ సెప్టిక్, యాంటీ వైరల్, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇవి గొంతు నొప్పి, దగ్గు నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. లవంగాలలో ఉండే యూజినాల్ అనే సమ్మేళనం జెర్మిసైడల్ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. దీంతో నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. నోట్లో ఉండే పుండ్లు కూడా తగ్గుతాయి. లవంగాల్లో ఉండే యూజినాల్ జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. విరేచనం సాఫీగా అయ్యేలా చేస్తుంది. దీంతో మలబద్ధకం తగ్గుతుంది.

### అధిక బరువు తగ్గుతారు..

లవంగాలను తినడం వల్ల అధిక బరువును తగ్గించుకోవచ్చు. లవంగాలను తింటే శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. దీంతో కొవ్వు కరుగుతుంది. ఫలితంగా అధిక బరువు తగ్గుతారు. బరువు నియంత్రణలో ఉంటుంది. లవంగాలు మన చర్మానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో చర్మం మృదువుగా మారి మెరుస్తుంది. అదేవిధంగా జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. గ్యాస్, మలబద్ధకం, అసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా లవంగాలతో మనం ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు.

# సీఎం రేవంత్ సాహస యాత్రలు!



ఒక విషయం ముందే చెప్పాలి. ఇక్కడ రాస్తున్నది సింద్‌బాద్ సాహసయాత్రల గురించి కాదు. బాగ్దాద్‌కు చెందిన సింద్‌బాద్ అనే నావికుని సాహస యాత్రలు, ఆయన ఆ క్రమంలో చూసిన అద్భుతాలు, సాధించిన విజయాల గురించిన కథలు అందరికీ తెలిసినవే. అవి ఎంతోకాలం క్రితంవి అయినా నేటికీ ప్రపంచం అంతటా పాఠకులను చిన్నా పెద్దా తేడా లేకుండా అలరిస్తూనే ఉంటాయి. ఇప్పుడు మనం తెలుసుకునేది తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సాహసయాత్రల గురించి. ఆ కథలు కూడా అందరినీ అలరించదగినవే. అయితే అవి మామూలు అర్థంలో సింద్‌బాద్ వంటి సాహస యాత్రలు కాదు. ఉన్నది ఉన్నట్టుగా చెప్పాలంటే, అవి అసత్య యాత్రలు. లేదా అసత్య ప్రచార యాత్రలు. అసత్య ప్రచారాలు కూడా సాహసంతో కూడుకున్నవేనని, కనుక వాటిని సాహసయాత్రలని ఎందుకు అనకూడదని ఎవరైనా ప్రశ్నించవచ్చు. అందుకు మన వద్ద సమాధానం లేదు. ఇప్పుడు విషయంలోకి వెళ్దాం. రేవంత్‌రెడ్డి ఈ నెల 16న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అయిన కాంగ్రెస్ తరఫున ప్రచారం చేశారు. అందులో భాగంగా, అక్కడి అధికారపక్షమైన ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించి కాంగ్రెస్‌ను అధికారంలోకి తేగలమని ప్రకటించారు. ఆ మాట విని ఆనందం కలిగింది. ఎందుకంటే, దేశానికి స్వాతంత్ర్యం సాధించిన పార్టీ దేశ రాజధానిలో అధికారాన్ని కూడా సాధించటమంటే అంతకన్న వేరే భావన ఎందుకు కలుగుతుంది. అయితే, అక్కడ కాంగ్రెస్ ప్రస్తుతం అధికారంలో లేని మాట అకస్మాత్తుగా గుర్తుకువచ్చింది. అయినప్పటికీ, గత ఎన్నికల్లో ఏదో కొద్ది సీట్ల తేడాతో అధికారాన్ని కోల్పోయి ఉంటుందనిపించింది. కచ్చితమైన సీట్ల అంకెలు వెంటనే గుర్తుకురాలేదు. కనుక అట్లా అనిపించటం సహజమే కదా. పైగా, స్వయంగా ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి వంటి బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న నాయకుడు ఆ మాట అంత భరోసాగా ప్రకటించినప్పుడు, అందుకు తగిన విలువ ఇవ్వకుండా ఎట్లా ఉండగలం? ఈ విధమైన సద్బుద్ధి కలగటంతో ఎందుకైనా మంచిదని ఒకసారి గత ఎన్నికల ఫలితాలను చూడగా కనిపించింది ఈ విధంగా ఉంది. ఢిల్లీ అసెంబ్లీలో మొత్తం స్థానాలు 70. అందులో ఆమ్ ఆద్మీకి లభించినవి 62. బీజేపీ గెలుచుకున్నవి 8. కాంగ్రెస్ పక్కన '0' కనిపించి ఉలిక్కిపడ్డాను. నమ్మలేక ఎన్నిసార్లు తనిఖీ చేసినా మార్పు లేదు. ఇక ఏమి చేయాలో తోచక అంతకన్న ముందటి 2015 ఎన్నికల ఫలితాలను గమనించగా అక్కడ కూడా ఎటువంటి మార్పు లేకుండా సున్నాయే కనిపించింది. దానితో హతాశుడిని కాగా ఇక తక్కిన పార్టీల సంగతి తెలుసుకోవాలనిపించలేదు. అందువల్ల ప్రయోజనం మాత్రం ఏమున్నది గనుక? ఇంత జరిగినా ఒక చిరు ఆశ మాత్రం మిణుకు మిణుకుమంటూ, నదికి ఆవలి గట్టున దీపం వలె తోచింది. అది ఏమంటే, రేవంత్ రెడ్డి వంటి నాయకుడు ఒక మాటను ఉబుసుపోకకు అనరు. అది కూడా నలుగురు మిత్రులతో డ్రాయింగ్ రూములో కూర్చుని కబుర్లాడుకుంటున్నప్పుడు తప్ప, బహిరంగ సభలో ఎంతో జాగ్రత్తగా మాట్లాడతారు. ఒక్కొక్క మాటను ఆచితూచి. అటువంటి స్థితిలో గత రెండు ఎన్నికల ఫలితాలు తెలిసి కూడా (తనకు స్వయంగా గుర్తు లేకున్నా స్పీచ్ రైటర్లు గాని మరొకరు గాని చెప్పే ఉంటారని భావించాలి) ఈసారి కాంగ్రెస్‌కు అధికారం ఖాయమని బల్ల గుద్దారంటే, అటువంటి ఆత్మ విశ్వాసం లేనిదే ఆ పనిచేయరు గదా. ఈ ఆలోచనతో ఆ నాటి తన ప్రసంగాన్ని జాగ్రత్తగా శోధించినప్పుడు కొన్ని అంశాలు దృష్టికి వచ్చాయి. అది కూడాఆయనకు అనుకూలమని పేరుబడిన పత్రికలలో. ఆ విధంగా కనిపించినవి ఈ విధంగా ఉన్నాయి. తమ ప్రభు త్వం తెలంగాణలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలుచేసింది. అదే ప్రకారం తమ పార్టీ ఢిల్లీలోనూ అమలుచేస్తుంది. అది కూడా తెలంగాణ స్ఫూర్తితో. ఢిల్లీ హామీల అమలుకు భరోసా తనదే. ఈ మాటలు అంటూ, తెలంగాణలో ఆరు గ్యారెంటీల డాక్యుమెంట్ తరహాలో ఢిల్లీ ప్రజల కోసం కూడా గ్యారెంటీల పోస్టర్ ఒకటి ఆవిష్కరించారు. వాటిని తర్వాత తెలంగాణలో వలెనే బాండ్ పేపర్‌గా మార్చి ఇంటింటికి తిరిగి పంచుతారేమో తెలియదు. ఇది తప్పక తెలుసుకోవలసిన ఒక్క ముఖ్య విషయం. అన్నట్టు ఆయన తెలంగాణ యువతకు తాము అధికారానికి వచ్చిన ఏడాదిలోనే 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కొత్తగా సృష్టించి, వాటికి నోటిఫికేషన్లు కూడా తామే జారీచేసి, నిరుద్యోగులకు నియామక పత్రాలు ఇచ్చి వేసినట్టు కూడా నూటా ఒకటవ సారి చెప్పినట్టున్నారు. అదేవిధంగా, తమ మ్యానిఫెస్టో హామీ ప్రకారం మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలన్న లెక్కలో ఇప్పుడు ఏడాది పూర్తయ్యాక ఇక మిగిలింది లక్షా నలభై అయిదు వేలు మాత్రమేనని కూడా అన్నట్టున్నారు. ఇదింకా పత్రికల్లో చెక్ చేయాల్సి ఉన్నది. ఇవన్నీ ఎట్లున్నప్పటికీ, అంతమాత్రాన కాంగ్రెస్ బలాన్ని 0/70 నుంచి 36/70కి పెంచి అధికారాన్ని అప్పగించేందుకు ఢిల్లీ వాసులు అమాయకులా? కారని రేవంత్‌రెడ్డికి బాగా తెలుసు. భోజనం ఎంత షడ్రసోపేతమైనా ఆఖరున 'మాల్ మసాలా' తప్పదని అనుభవంతో తెలుసుకున్న విషయం. కనుక, 'ఆప్' ఒక లిక్కర్ పార్టీ అని, దానిని ఓడించగలమని ఘాటైన ప్రకటన చేశారు. అందువల్ల, ఫిబ్రవరి 8న ఎన్నికల ఫలితాలు వెలువడినప్పుడు, కాంగ్రెస్ పార్టీ మెజారిటీ సాధించి, 15 ఏండ్ల సుదీర్ఘ వ్యవధి తర్వాత తిరిగి అధికారానికి రాగలదని, ఆ విధంగా రేవంత్‌రెడ్డి ప్రతినను ఢిల్లీ ఓటర్లు మన్నించగలరని తప్పకుండా నమ్మవచ్చు. అంతకన్న మార్గాంతరం లేదు కూడా. ఎందుకంటే, రేవంత్ రెడ్డి ఇదే విధమైన సాహసయాత్ర ఒక్కటి చేసి తమ పార్టీ కోసం ఘన విజయం సాధించిన ఉదాహరణ ఒకటి ఇటీవలి మహారాష్ట్ర ఎన్నికలు. అక్కడ ఆయన పత్రికలలో అడ్వర్టయిజ్‌మెంట్లు, మీడియా సమావేశాలు బహిరంగ సభల ప్రసంగాల ద్వారా, తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలుచేసినట్టు, 55 వేల ఉద్యోగాలు సృష్టించి ఇచ్చినట్టు బాగా ప్రచారం చేశారు. అక్కడ కాంగ్రెస్ ఇచ్చిన ఏడు గ్యారెంటీల అమలు బాధ్యత తనదన్నారు. అదంతా ఓటర్లు నమ్మే ఉంటారు. దానితో, ఇక తమకు అధికారం గ్యారెంటీ అని 'ఇండియా' కూటమి కూడా గాఢంగా నమ్మింది. చివరికి తక్కిన ఫలితాల మాట అట్లుంచితే, కాంగ్రెస్ సీట్లు 2019 నాటి 44 నుంచి 16కు పడిపోయాయి. తెలంగాణ వారు పెద్ద సంఖ్యలో ఉన్నారనే సుమారు 10 స్థానాలలో ఆయన ప్రచారం చేయగా, అందులోని సున్నా శూన్యంలో కలిసిపోయి ఒకటింట మాత్రం గెలిచినట్లున్నారు. ఆ ఒక్కటైనా రావటానికి మాత్రం రేవంత్ బలమైన ప్రచారం, తెలంగాణలో హామీల అమలు కారణాలని నమ్మకంగా చెప్పవచ్చు. ఈ విధమైన సాహస యాత్రల ద్వారా మహారాష్ట్రలో అధికారం పట్ల ఆశలు కల్పించి, ప్రస్తుతం ఢిల్లీలోనూ కల్పిస్తున్న రేవంత్ రెడ్డి, ఇక భవిష్యత్తులోకి దీర్ఘదృష్టిని సారిస్తూ జరుపవలసిన బృహత్కార్యం ఒకటున్నది. అది,

# దగాకోరు ప్రభుత్వం దిక్కుమాలిన పాలన



'ముందు దగా వెనుక దగా కుడి ఎడమల దగా దగా'.. మహాకవి శ్రీశ్రీ చెప్పిన మాటలు రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి అద్దం పడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో అధికారంలోకి రాగానే రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, రైతు కూలీలకు సాయం, కౌలు రైతులకు సాయం, ప్రతి పంటకు బోనస్ లాంటి ఎన్నో హామీలను ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చింది. ఏడాది కాలంగా రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గంగా ఉన్నది. రూ. 2 లక్షల రుణమాఫీని డిసెంబర్ 9న మొదటి సంతకంతో ప్రారంభిస్తానని చెప్పి మాట తప్పి రేవంత్ సర్కారు మోసం చేసింది. రుణమాఫీపై నాన్చివేత వైఖరిని బీఆర్ఎస్ గట్టిగా ఎండగట్టడంతో దిగొచ్చిన ప్రభుత్వం ఆగస్ట్ 15 లోగా పూర్తి చేస్తామని రాష్ట్రంలోని అందరి దేవుళ్లపైనా ఒట్టు వేసి ప్రజల సెంటిమెంట్‌ను వాడుకొని పార్లమెంట్ ఎన్నికల్లో గట్టెక్కింది. హరీశ్‌రావు సవాలు తర్వాత రుణమాఫీకి సవాలక్ష కండిషన్లు పెట్టడంతోపాటు రూ. 31 వేల కోట్లకు కుదించి, బడ్జెట్‌లో రూ. 26 వేల కోట్లు ప్రతిపాదించి కేవలం రూ. 20.16 వేల కోట్లను 25.35 లక్షల రైతులకు మాత్రమే మాఫీచేసి రుణమాఫీ అయిపోయిందని కాంగ్రెస్ దబాయిస్తున్నది. ఇక, రెండో మోసం బోనస్. వరి, మొక్కజొన్న, కందులు, సోయాబీన్, పత్తి, మిర్చి, పసుపు, ఎర్రజొన్న, చెరకు, జొన్నలు వంటి 10 పంటలకు మద్దతు ధరకు అదనంగా బోనస్ ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చింది. ఆ హామీ బోగస్‌గా మారింది. తొలుత అన్ని వడ్లకు ఇస్తామని చెప్పి, ఇప్పుడు సన్నాలకేనని కోతలు పెట్టింది. వానకాలంలో 156 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అయితే, ప్రభుత్వం కొనుగోలు చేసింది 50 లక్షల టన్నులే. పండిన ధాన్యంలో 30 శాతం కొనుగోలు చేసి బోనస్ అమలు చేశామని గొప్పలు చెప్పుకున్నది. రైతు భరోసా రైతులకు తీరని వ్యథగా మారింది. ఎకరానికి రైతులకు, కౌలు రైతులకు ఏడాదికి రూ. 15 వేల చొప్పున పెట్టుబడి సాయంగా ఇస్తామని హామీ ఇచ్చి 2024 మొత్తం ఇవ్వకుండానే ఎగ్గొట్టింది. 2023లో యాసంగి అక్టోబర్‌లో అప్పటి కేటీఆర్ ప్రభుత్వం ఇచ్చేందుకు ప్రయత్నిస్తే ఎన్నికల కమిషన్‌కు కాంగ్రెస్ ఫిర్యాదు చేసి ఇవ్వకుండా అడ్డుకున్నది. ఏడాదిగా రెండు పంటలకు రైతుభరోసా ఇవ్వలేదు. ఇప్పుడేమో ఎకరానికి రూ. 12 వేలు మాత్రమే, అదికూడా సాగు యోగ్యత కలిగిన భూమికి మాత్రమే ఇస్తామని ప్రభుత్వం చెప్తున్నది. కేసీఆర్ తీసుకున్న అనేక నిర్ణయాల వల్ల రాష్ట్రంలో వానకాలంలో సాగునీటి లభ్యత పుష్కలంగా ఉండటంతో 136 లక్షల ఎకరాల్లో రైతులు పంటలు సాగుచేశారు. అయితే, యాసంగిలో నీటి కొరతతో సాగు 60 లక్షల ఎకరాలకు మాత్రమే పరిమితమై పోయిం ది. మిగిలిన 76 లక్షల ఎకరాలు సాగు యోగ్యమైనా నీళ్ల కొరతతో సాగు కాలేదు. కాబట్టి ప్రభు త్వం 136 లక్షల ఎకరాలకు రైతు భరోసా ఇస్తుం దా? లేదంటే 60 లక్షల ఎకరాలకు మాత్రమే ఇచ్చి 76 లక్షలకు ఎగ్గొడుతుందా? అన్నది చూడాలి. 2024లో ఎకరానికి రూ.17,500 చొప్పున రైతులకు బాకీపడిన సొమ్మును ఎప్పుడు చెల్లిస్తారని ప్రశ్నించిన కేటీఆర్ నోరు మూయించడానికి, నిర్బంధించడానికి కుట్రలకు తెరలేపారు. వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ. 12 వేలు ఇస్తామని కాంగ్రెస్ మరో హామీనిచ్చినా ఇప్పటి వరకు భూమి లేని రైతు కూలీలు ఎంతమంది ఉన్నారో తెలుసుకొనే ప్రయత్నం కూడా చేయలేదు. ఇచ్చిన హామీని అమలు చేయాలన్న చిత్తశుద్ధి లేకపోవడమే ఈ పరిస్థితికి కారణం. ఆరు గ్యారెంటీల్లో ముఖ్యమైన అంశం పట్ల కూడా కనీసం ఆలోచన లేకపోవడం నిరుపేదలపై కాంగ్రెస్‌కు ఉన్న కపట ప్రేమకు నిదర్శనం. కూలీలకు రూ. 12 వేలు ఇస్తామని డిసెంబర్ 28న ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క హడావుడిగా ప్రకటించారు. దీంతో సీఎంకు కోపం వచ్చినట్టుగా ఉంది. అందుకే రైతు కూలీ పథకాన్ని జనవరి 26 తర్వాత అమలు చేయాలని నిర్ణయించారు. దీనికి ఎలాంటి విధివిధానాలు ప్రకటించకపోవడం అనుమానాలకు తావిస్తున్నది. ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని హామీనిచ్చిన కాంగ్రెస్ ఏడాది దాటినా ఒక్క దానినీ సంపూర్ణంగా అమలు చేయలేదు. ఇందిరమ్మ ఇండ్లు, ఉద్యమకారులకు ఇంటి స్థలం, మహిళలకు రూ. 2,500 భృతి, రూ. 4 వేల పెన్షన్ వంటి హామీలు మొదలే కాలేదు. కల్యాణలక్ష్మి పథకంలో తులం బంగారం జాడే లేదు. 2 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, అమరవీరుల కుటుంబాలకు పెన్షన్, ఉద్యోగులకు పీఆర్సీ, డీఏ, రిటైర్ అయిన ఉద్యోగులకు ప్రయోజనాలు, అంగన్వాడీ, ఆశ, సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల జీతాల పెంపు, కామారెడ్డి, వరంగల్ డిక్లరేషన్ మొదలగునవి కనుచూపు మేరలో లేవు కూడా. కేసీఆర్ ప్రభుత్వం దరఖాస్తు, దస్కత్ లేకుండా సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా కృషి చేసింది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఉద్యమ సమయంలో గుర్తించిన కేసీఆర్ అధికారంలోకి రాగానే ప్రజల ఆకాంక్షలనే ప్రభుత్వ అజెండాగా మార్చి పదేండ్లు వికాసంపైనే దృష్టిసారించి రాష్ట్రాన్ని పరుగులు పెట్టించారు. అయితే, కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలంలోనే వికాసాన్ని విధ్వంసంగా మార్చింది. కేసీఆర్ ఆనవాళ్లను తుడిచేస్తామని చెప్తూ ప్రజలకు తీరని ద్రోహం చేస్తున్నది. చివరికి తెలంగాణ అస్తిత్వంపై చేసిన వికృత రాజకీయం వికటించి తెలంగాణ ప్రజల ఆగ్రహానికి గురైంది. తెలంగాణ తల్లి విగ్రహం మార్పు, బతుకమ్మ మాయం, కాకతీయ, చార్మినార్ చిహ్నాల మార్పు వంటి వాటిని బీఆర్ఎస్ వ్యతిరేకులు సైతం జీర్ణించుకోలేకపోయారు. ఇటీవల కేటీఆర్ చెప్పినట్టు ప్రతిరోజూ ప్రభుత్వ విధానాలపై పోరాటం చేయాల్సిన స్థితిని రేవంత్‌రెడ్డి స్వయంగా కల్పిస్తున్నారు. ప్రతిపక్ష పాత్రను సమర్థంగా పోషించి ప్రజల పక్షా నిలిచి రాజీలేని పోరాటాలు చేసి విజయం సాధించడం బీఆర్ఎస్ ముందున్న కర్తవ్యం. నిర్బంధాలు, అరెస్టులు, జైళ్లు, ఉద్యమాలు బీఆర్ఎస్‌కు కొత్త కాదు. 14 ఏండ్లు కేసీఆర్ నాయకత్వంలో పోరాడి సుదీర్ఘ లక్ష్యాన్ని ఛేదించి జాతీయ పార్టీల మనుగడకే ప్రమాద ఘంటికలు మోగించిన బీఆర్ఎస్ అన్ని అడ్డంకులను ఎదుర్కొని అజేయంగా విజయం వైపు అడుగులు వేస్తున్నది.

# షుగర్ ఉన్నవారు రాత్రిపూట ఎన్ని చపాతీలను తింటే మంచిది



ప్రస్తుత తరుణంలో చాలా మంది డయాబెటిస్ బారిన పడుతున్నారు. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ అనేక మందిని ఇబ్బందులకు గురి చేస్తోంది. ఒకప్పుడు కేవలం వయస్సు మీద పడిన వారికే షుగర్ వ్యాధి వచ్చేది. కానీ ఇప్పుడు యుక్త వయస్సులో ఉన్నవారు కూడా టైప్ 2 డయాబెటిస్ బారిన పడుతున్నారు. అయితే డయాబెటిస్ రాగానే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్య నిపుణులు చెబుతున్నారు. షుగర్ కంట్రోల్ లో ఉంటే దీర్ఘకాలం పాటు జీవించవచ్చని అంటున్నారు. అయితే డయాబెటిస్ కంట్రోల్ అవ్వాలంటే డాక్టర్లు ఇచ్చే మందులను తప్పనిసరిగా క్రమం తప్పకుండా వాడాల్సి ఉంటుంది. దీంతోపాటు రోజుకు తగినంత నిద్ర పోవాలి. నీళ్లను తాగాలి. అదేవిధంగా డైట్‌ను కూడా పాటించాల్సి ఉంటుంది. డయాబెటిస్ వచ్చిన వారు ఏ ఆహారాన్ని పడితే దాన్ని తినకూడదు.

### బరువు తగ్గాలి..

షుగర్ వ్యాధి ఉన్నవారు తీసుకునే ఆహారం విషయంలో అనేక మార్పులు చేసుకోవాలి. ముఖ్యంగా బరువును తగ్గించుకోవాలి. దీంతో ఆటోమేటిగ్గా షుగర్ కూడా కంట్రోల్ అవుతుంది. అయితే బరువు తగ్గడంతోపాటు ఆ బరువు నియంత్రణలో ఉండేలా చూడాలి. దీంతో షుగర్ లెవల్స్ ఎప్పటికీ పెరగకుండా ఉంటాయి. దీనికి గాను ఎప్పటికీ డైట్‌ను పాటించాల్సి ఉంటుంది. ముఖ్యంగా బరువును పెంచే ఆహారాలను తినకూడదు. ఇవి షుగర్ లెవల్స్‌ను కూడా పెంచుతాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. షుగర్ ఉన్నవారు ఆహారం విషయంలో మాత్రం అనేక జాగ్రత్తలను పాటించాల్సిందే. లేదంటే షుగర్ కంట్రోల్ అవదు.

### పుల్కా మాదిరిగా చేసి తినాలి..

ఇక డయాబెటిస్ ఉన్నవారు చపాతీలను తినాలని సూచిస్తుంటారు. ఎందుకంటే రైస్‌తో పోలిస్తే చపాతీల గ్లైసీమిక్ ఇండెక్స్ కాస్త తక్కువగా ఉంటుంది. పైగా గోధుమ పిండిలో ఫైబర్ ఉంటుంది కనుక చపాతీలను తింటే అంత త్వరగా షుగర్ లెవల్స్ పెరగవు. అందువల్లనే చాలా మంది రాత్రి పూట భోజనంలో అన్నంకు బదులుగా చపాతీలను తింటుంటారు. బరువు తగ్గాలనుకునే వారు కూడా తమ డైట్‌లో చపాతీలను చేర్చుకుంటారు. రాత్రి పూట రెండు చపాతీలను నూనె లేకుండా పుల్కా మాదిరిగా కాల్చుకుని తింటే ఎంతో మేలు జరుగుతుంది. అయితే రాత్రి పూట ఎన్ని చపాతీలను తినాలని చాలా మంది సందేహిస్తుంటారు. ఇందుకు నిపుణులు ఏమని సమాధానం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

### ఎన్ని చపాతీలు తినాలంటే..?


చపాతీల్లో అనేక విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. వీటిల్లో ఫైబర్ ఉంటుంది కనుక వీటిని తింటే జీర్ణక్రియ కూడా మెరుగు పడుతుంది. అయితే రాత్రి పూట 30 నుంచి 50 గ్రాముల మేర పిండి పదార్థాలు లభిస్తే చాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. అంటే మీడియం సైజ్ ఉన్న చపాతీలు అయితే 2 లేదా 3 చాలు. పెద్దవి అయితే 2 చాలు అని వైద్యులు చెబుతున్నారు. ఇలా చపాతీలను తింటే ఆరోగ్యంగా ఉండవచ్చని, దీంతోపాటు షుగర్ లెవల్స్ కూడా తగ్గుతాయని అంటున్నారు. అయితే కొందరు అన్నం మానేస్తున్నామని చెప్పి చపాతీలను అధికంగా తింటారు. ఇలా చేసినా కూడా అనర్థమేనట. దీని వల్ల షుగర్ లెవల్స్ పెరుగుతాయని అంటున్నారు. కనుక రాత్రి పూట పరిమిత మోతాదులో చపాతీలను తింటేనే వీటి ద్వారా ప్రయోజనాలను పొందవచ్చని వారు అంటున్నారు.

విజేత



ఇసుక దిబ్బపై నందనవనం

## అణువణువూ అచ్చెరువొందించేలా



ప్రపంచ పర్యాటక ప్రదేశాల్లో దుబాయ్ ప్రత్యేకమైనది. ఎడారి దేశంలో వెలసిన ఈ అద్భుత నగరి భూతల స్వర్గంగా వినుతికెక్కింది. దుబాయ్‌లో ఉన్న ఆకర్షణీయమైన ప్రదేశాల్లో ఈ మిరాకిల్ గార్డెన్ ఒకటి. ప్రపంచంలో అతిపెద్ద సహజమైన పూల తోటగా రికార్డులకెక్కింది. సృజనాత్మకత మేళవింపుతో రూపుదిద్దుకున్న ఈ నందనవనంలో అణువణువూ అచ్చెరువొందిస్తుంది. బంతిపూలు, గులాబీలు ఇలా పూలజాతులను లెక్కించడం అందరికీ సాధ్యమయ్యే పనికాదు. ఈ తోటకు ఏ రోజు వెళ్లినా సుమారు 15 కోట్ల విరులు పలకరిస్తాయంటే ఆశ్చర్యం కలగకమానదు. ఈ గార్డెన్ 72వేల చదరపు మీటర్ల వైశాల్యంలో విస్తరించి ఉంది. మర్మయోగి సినిమాలోని ఆరుద్ర పాట 'నవ్వుల నదిలో పువ్వుల పడవ' అన్నట్టే ఉంటుందీ ఉద్యానవనం. ఒక్క పడవే కాదు, పూల కోట, పూల గడియారం, ఎగబాకిన తీగలతో ఏర్పడిన సాఫ్ట్‌టాయ్స్ చూపు తిప్పుకోనివ్వదు. హృదయాకారంలో ఉన్న ఈ పూల వనం దారుల్లో నడుస్తూ ఉంటే 'ఇది మైమరపించే హాయి.. ఇక రానే రాదీ రేయి' అని ఆరుద్ర చెప్పిన అనుభూతే కలుగుతుంది! ప్రఖ్యాతమైన భవనాల నమూనాలను పూలతో నిర్మించిన ఈ గార్డెన్ పేరుకు తగ్గట్టుగానే మిరాకిల్!

### అబ్బో.. ఎన్ని వింతలో!

వంద రకాలకుపైగా పూల జాతులు ఉన్న ఈ ఉద్యానవనంలో సృష్టిలో ఉన్న అన్ని రంగులూ కనువిందు చేస్తాయి. ఈ వన్నెల వనంలో ల్యాండ్ అయినట్లుగా ఉన్న ఎయిర్ బస్ 380 నమూనా కూడా పూల మొక్కలతోనే నిర్మించారు. ఈ సూపర్ జంబో ఎయిర్ క్రాఫ్ట్ కోసం అయిదు లక్షల పూల మొక్కలు ఉపయోగించారట. ఒక రూపం కోసం అత్యధిక పూలు వినియోగించిన నిర్మాణంగా ఇది గిన్నిస్ ప్రపంచ రికార్డుల్లోకి ఎక్కింది. ఇందులోనే ఉన్న బటర్ ఫ్లై పార్క్ మరింతగా అలరిస్తుంది. పూల వర్ణాలకు పోటీగా రంగురంగుల సీతాకోక చిలుకలు విరులపై వాలుతూ, గాల్లో తేలుతూ పర్యాటకులకు ఆనందాన్ని పంచుతాయి. కనువిందు చేసే ఈ దృశ్యాలు ప్రకృతి ప్రేమికులను మాత్రమే కాదు ఫొటోగ్రఫీలో రాణిస్తున్నవారికీ కేరాఫ్‌గా నిలుస్తున్నది. నవంబర్ నుంచి మే వరకు ఈ నందన వనానికి పర్యాటకులు తాకిడి అధికంగా ఉంటుంది. కాస్త చల్లదనం ఎక్కువగా ఉండే డిసెంబర్‌లో ఇక్కడ విరులు కొల్లలుగా పూసి అలరిస్తాయి. శని, ఆదివారాల్లో మాత్రమే ఈ పార్క్ తెరిచి ఉంటుంది.

## చలి కాలంలో మాత్రమే వేధించే డిప్రెషన్

ఇన్ఫోగ్రాఫిక్



భారీగా పడిపోయిన ఉష్ణోగ్రతలు, గజగజా వణుకుతున్న తెలుగు రాష్ట్రాలు, మంచు దుప్పటిలో ఉత్తరాది ఇలాంటి పతాక శీర్షికలు చదివే సమయం వచ్చేసింది. నిజంగానే చలికి కొండలు సైతం వణికిపోతున్నాయి. ఆ చలి నుంచి తప్పించుకోవడం, దాని వల్ల వచ్చే అనారోగ్యాల గురించి వినడం సాధారణం. కానీ, చలి కాలంలో మాత్రమే వేధించే డిప్రెషన్ గురించి విన్నారా! అదే %ూముంశీఖ్రీ ఖటటవఔఅజవ ఎఆంశీతీఎవతీ. చాలామంది తెలియకుండానే దీనితో బాధపడుతూ ఉంటారు. అది ఓ సమస్య అని తెలియక పోవడం వల్ల తీవ్రమైన కుంగుబాటుకు లోనవుతుంటారు. ఇంతకీ ఏమిటీ



### స్పష్టమైన కారణాలు

చలికాలం పగటివేళలు తగ్గిపోతాయి. దీనివల్ల మన జీవగడియారం మీద ప్రతికూల ప్రభావం పడుతుంది. మన భావోద్వేగాలను నియంత్రించే సెరటోనిన్, మెలటోనిన్ అనే హార్మోన్ల ఉత్పత్తిలో లోటు ఏర్పడుతుంది. ఇక చలికాలం విటమిన్-డి లభ్యత కూడా తక్కువగా ఉంటుంది. ఈ లోటు మన నాడీవ్యవస్థ మీద ప్రభావం చూపుతుంది. ఈ కారణాలన్నిటితో మనిషిలో స్తబ్ధత ఏర్పడుతుంది. సహజంగానే డిప్రెషన్‌తో బాధపడుతున్నవారినీ, వంశపారంపర్యంగా ఈ సమస్య ఉన్నవారినీ ఈ మరింతగా ఇబ్బంది పెట్టవచ్చు. చలికాలంలో సూర్యకాంతి తగ్గడం వల్ల మాత్రమే కాదు సూర్యుడు ఆకాశంలో ఎంత తక్కువ సమయం ఉంటే ఈ ప్రభావం అంత ఎక్కువగా ఉంటుందని ఓ ముగ్గురు పరిశోధకులు చేసిన అధ్యయనంలో తేలింది.

ఇవీ లక్షణాలు

చాలామంది చలికాలం బద్ధకం సహజమే అనుకుని సరిపెట్టుకుంటారు. కానీ కాస్త జాగ్రత్తగా గమనిస్తే కొన్ని లక్షణాల వల్ల మనం తో ఇబ్బంది పడుతున్నామని తేలికగా గ్రహించవచ్చు. ఎంతసేపు పడుకున్నా బడలిక తీరక నిస్సత్తువగా తోచడం. ఏదో ఒకటి.. మరీ ముఖ్యంగా కార్బోహైడ్రేట్స్ (పిండి పదార్థాలు) ఎక్కువగా ఉండే స్వీట్స్ లాంటివి తినాలి అనిపించడం. ఇది బరువు పెరగడానికి కూడా కారణం అవుతుంది. ఏ పనీ చేయాలని అనిపించకపోవడం, జీవితం మీద ఆశ తగ్గకపోవడం ఆత్మహత్య లాంటి ఆలోచనలు రావడం. ఎందుకూ పనికిరానిమనే ఆత్మనూన్యతా భావం పెరిగిపోవడం, చిన్నచిన్న విషయాలకే అతిగా స్పందించడం. ఒకప్పుడు ఇష్టంగా చేసిన పనుల పట్ల కూడా శ్రద్ధ లేకపోవడం, ఏకాగ్రత లోపించడం. ఇలాంటి లక్షణాలు సుదీర్ఘకాలం పాటు కనిపిస్తే తప్పకుండా వైద్యుడిని సంప్రదించాలి.

### చికిత్స ఉంది

కౌన్సెలింగ్, లైట్ థెరపీ, యాంటి డిప్రెసెంట్స్ లాంటి మార్గాల ద్వారా సమస్యను తేలికగానే ఎదుర్కోవచ్చు. వ్యాయామం చేయడం, ఉదయాన్నే కాసేపు ఎండపట్టున ఉండటం, మంచి పోషకాహారం, నిరాశగా ఉన్నప్పుడు దాన్ని ఇతరులతో పంచుకోవడం, కాస్త కలుపుగోలుగా నలుగురితో కలవడం, నిర్దుష్టమైన లక్ష్యాలు పెట్టుకుని పనిలో నిమగ్నమవడం లాంటి చర్యలతో నుంచి ఉపశమనం పొందవచ్చు. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ఈ చలికాలంలో వచ్చే కార్తిక, మార్గశిర మాసాలలో పెద్దలు దీపాలకు ప్రాముఖ్యత ఇవ్వడం వెనుక కూడా ఇదొక కారణం ఉందని అంటారు. నువ్వులనూనె, ఆముదం, ఆవునెయ్యి లాంటివాటితో దీపారాధన చేయమని సూచిస్తూ ఉంటారు. వీటి సాంద్రత ఎక్కువ ఉంటుంది కాబట్టి వాటి నుంచి వచ్చే గాఢమైన వెలుతురు, వెచ్చదనం రెండూ కూడా మనసుకు సాంత్వన ఇస్తాయన్నది నమ్మకం. ఇదీ కబురు. కారణం, లక్షణాలూ, చికిత్సా అన్నీ తెలిశాయి కాబట్టి ఈ చలికాలం కాస్త జాగ్రత్తగా ఉందాం. రాకుంటే మంచిది. వస్తే అవలీలగా అధిగమిద్దాం!

# ధరల నిర్ణయాధికారంతోనే సాగు బాగు



మానవుని జీవన విధానం వ్యవసాయంతో ముడిపడి ఉన్నది. మానవుడి నాగరిక జీవితానికి వ్యవసాయమే మూలాధారం. సింధు లోయ నాగరికత నుంచే మన దేశంలో వ్యవసాయం ప్రధాన జీవన ఆధారంగా ఉండేది. ఆ కాలంలో అన్నదాతలు సిరిసంపదలతో వర్ధిల్లేవారు. ఆధునిక భారతదేశంలో వ్యవసాయ రంగంలో సాంకేతికత అభివృద్ధి వల్ల పెనుమార్పులు సంభవించాయి. వ్యవసాయ రంగం దేశ ప్రగతికి ప్రత్యక్షంగా, పరోక్షంగా తోడ్పడుతున్నది. అందువల్లే వ్యవసాయ రంగాన్ని దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా పరిగణిస్తారు. దేశాన్ని కాపాడుకోవడంలో రైతు కీలక పాత్ర పోషిస్తున్నాడు. అది స్వతంత్ర పోరాటమైనా, కరువుకాటకాలైనా, ఎలాంటి పరిస్థితుల్లోనైనా అన్ని తానై ముందుండి దేశ ప్రజలను రక్షించడంలో రైతుల పాత్ర వెలకట్టలేనిది. నిత్యం శ్రమిస్తూ దేశ ప్రజలకు అన్నం పెట్టడంలో రైతుకు సాటి ఎవ్వరూ లేరు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి ఇంచుమించు 50.82 మిలియన్ టన్నులు ఉండగా.. రైతుల నిరంతర శ్రమ వల్ల 2023-24 నాటికి 332.32 మిలియన్ టన్నులకు చేరుకున్నది. మన దేశంలో సుమారుగా 80.54 కోట్ల మంది ఉచితంగా ఆహార ధాన్యాలను పొందుతున్నారంటే వారి కృషి ఫలితమే. సంవత్సర తలసరి నికర ఆహార ధాన్యాల లభ్యత 1950లో 144.1 కిలోగ్రాములు కాగా.. 2023 నాటికి అది 207.6 కిలోగ్రాములకు చేరింది. అంటే దినసరి తలసరి నికర ఆహార ధాన్యాల లభ్యత 568.8 గ్రాములు. ఈ విధంగా కర్షకులు దేశ ప్రజలకు ఆహార భద్రత కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. కానీ, వారు మాత్రం సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. పంట విత్తిన సమయం నుంచి కోతకోసి అమ్మే వరకు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఒక హెక్టార్ విస్తీర్ణంలో వరి సాగుకు కౌలు, కుటుంబ శ్రమ కలుపుకొని సుమారు రూ.లక్ష పెట్టుబడి అవుతున్నది. అందులో అధికంగా కూలీలకు (22.1%), ఎరువులకు (20.8%), విత్తనాలకు (11.5%), మందులకు (8.3%) ఖర్చవుతుంది. దేశ వ్యవసాయ కూలీ సగటు రోజువారీ వేతనం రూ.361.52 (2022-23 గణాంకాలు). నమ్మలేని నిజం ఏమిటంటే మన దేశంలో వ్యవసాయ కూలీ ఆదాయం కంటే రైతు ఆదాయం తక్కువ. వ్యవసాయ ఖర్చులు పెరగడం అన్నదాతలకు ప్రధాన సమస్యగా మారింది. ఉదాహరణకు ఒక హెక్టార్ విస్తీర్ణంలో వరి సాగుకు కౌలు, కుటుంబ శ్రమ కలుపుకొని సుమారు రూ.లక్ష ఖర్చు అవుతున్నది. అందులో అధికంగా కూలీలకు (22.1%), ఎరువులకు (20.8%), విత్తనాలకు (11.5%), మందులకు (8.3%) ఖర్చవుతుంది. వ్యవసాయ కూలీ సగటు రోజువారీ వేతనం రూ.361.52 (2022-23 గణాంకాలు). నమ్మలేని నిజం ఏమిటంటే మన దేశంలో వ్యవసాయ కూలీ ఆదాయం కంటే రైతు ఆదాయం తక్కువ. అధికారిక లెక్కల ప్రకారం 2019లో వ్యవసాయ కుటుంబ సగటు నెలసరి ఆదాయం రూ.10,218 మాత్రమే. మన దేశంలోని 50.2 శాతం వ్యవసాయ కుటుంబాలు అప్పుల్లో చిక్కుకున్నాయి. అందులోనూ 82.9 శాతం చిన్న, సన్నకారు రైతుల కుటుంబాలే కావడం గమనార్హం. దేశంలో రైతుల సగటు అప్పు రూ.7,412. అదేవిధంగా రెండు తెలుగు రాష్ట్రాల వ్యవసాయ కుటుంబాలు దేశంలోనే అత్యధిక శాతం అప్పుల బారినపడ్డాయని అధికారిక లెక్కలు చెప్తున్నాయి. రైతుల అప్పుల్లో 69.9 శాతం సంస్థాగత రుణాలు కాగా.. మిగతా 30 శాతం రుణాలు వడ్డీ వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లు, భూస్వాములు, చిట్ ఫండ్ కంపెనీలు ఇచ్చినవే. పెట్టుబడికి డబ్బులు లేక, సంస్థాగత రుణాలు సమయానికి అందకపోవడంతో వడ్డీ వ్యాపారుల నుంచి అధిక వడ్డీకి రుణాలు తీసుకొని అప్పుల పాలవుతున్నారు. అప్పుల భారం తట్టుకోలేక చివరికి ఆత్మహత్య చేసుకుంటున్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో గణాంకాల ప్రకారం.. 2022లో సుమారు 11,290 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. దేశ రైతాంగాన్ని అనేక సమస్యలు పట్టిపీడిస్తున్న తరుణంలో వాటిని అధిగమించి అన్నదాతల ఆదాయం పెంచాలంటే వ్యవసాయ రంగంలో నూతన సంస్కరణలు, సాకేతికత వినియోగం తక్షణావసరం. సాగు ఖర్చులు, పంట కోనుగోలు, గిట్టుబాటు ధర, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, నిల్వ, మార్కెటింగ్ వ్యవస్థ లాంటి అనేక అంశాల మీద సమగ్ర సంస్కరణలు తీసుకురావాలి. ప్రత్యేకించి, స్థానిక సమస్యలకు అనుగుణంగా వ్యవసాయ సంస్కరణలు ఉండాలి. ముఖ్యంగా పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలి. ఒకవేళ పంటను ప్రైవేట్ వ్యాపారులు, దళారులు కొన్నప్పుడు తప్పనిసరిగా ఆ ధరలు, కనీస మద్దతు ధర కంటే అధికంగా ఉండేటట్టు చట్టాలను తీసుకురావాలి. విత్తనాల కొనుగోలుకు రైతులు తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నారు. ప్రభుత్వ సంస్థల నుంచి రైతులకు సమయానికి, సరిపడా విత్తనాలు లభించడం లేదు. 2023లో 464.14 లక్షల క్వింటాళ్ల విత్తనాలు రైతులకు అవసరం ఉండగా, ప్రభుత్వ సంస్థల నుంచి 133.84 లక్షల క్వింటాళ్లు, ప్రైవేట్ వ్యాపారుల నుంచి 380.41 లక్షల క్వింటాలు కొనుగోలు చేయాల్సి వచ్చింది. రైతులకు సరిపడా విత్తనాలను అందించేందుకు ప్రభుత్వ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో మరిన్ని విత్తన ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయాలి. అదేవిధంగా, నేల సారవంతం చేసేందుకు, చీడపీడల నివారణకు అధికంగా ఖర్చు చేయాల్సి వస్తున్నది. ఈ రకమైన ఖర్చులను తగ్గించేందుకు ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలి. అందులో భాగంగా సమగ్ర సస్యరక్షణ, పోషక నిర్వహణ కిట్లను అందజేయడం ద్వారా ఖర్చులను కొంతమేరకు తగ్గించవచ్చు. అంతేకాకుండా, వ్యవసాయ కూలీల ఖర్చును తగ్గించడానికి యంత్రాల వినియోగాన్ని ప్రోత్సహించాలి. అందుకు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు ముందుకు రావాలి. తక్కువ ధరలకు యంత్రాలను అందుబాటులోకి తేవాలి. సంప్రదాయ వ్యవసాయంలోని మెలకువలు, నైపుణ్యాలను కొనసాగిస్తూనే.. సాంకేతిక పరిజ్ఞానాన్ని పంటల సాగుకు ఉపయోగించడం వల్ల వ్యవసాయ రంగంలో అభివృద్ధి సాధించవచ్చు. ఆధునిక డిజటల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసి సేద్యంలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చు. వ్యవసాయ డిజిటలీకరణ కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న డిజిటల్ అగ్రికల్చర్ మిషన్‌తో రానున్న దశాబ్దాల్లో దేశ వ్యవసాయ రంగం నూతన రూపం సంతరించుకోబోతున్నది. డిజిటల్ అగ్రికల్చర్ మిషన్‌లోని అగ్రిస్టాక్ దేశ వ్యవసాయానికి సంబంధించిన బృహత్తర సమాచార నిధిగా మారబోతున్నది. అగ్రిస్టాక్ ద్వారా సేకరించిన సమాచారం డిజిటల్ వ్యసాయానికి పునాది కాబోతున్నది. కృత్రిమమేధ, మెషిన్ లెర్నింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింకింగ్ లాంటి అనేక సాంకేతిక విధానాలను సాగుకు సంబంధించిన నిర్ణయాలను తీసుకోవడానికి, అవరోధాలను పసిగట్టి నివారించడానికి ఉపయోగించవచ్చు. స్మార్ట్ ఫార్మింగ్‌లో భాగంగా వివిధ అప్లికేషన్లను ఉపయోగించి ఉచితంగా విత్తన రకాలను ఎంచుకోవడం, నేలల రకాలకు అనుగుణంగా ఎరువుల వాడకం, తెగుళ్లను, పురుగులను గుర్తించడం, సరైన మందులను పిచికారీ చేయడం, వాతావరణంలోని మార్పులను తెలుసుకోవడం, దిగుబడులను అంచనా వేసి మార్కెట్లోని ధరల హెచ్చుతగ్గులను తెలుసుకోవచ్చు. అందుకు రైతులకు డిజిటల్ పరిజ్ఞానం చాలా అవసరం. కాబట్టి, దేశంలోని అన్నదాతలకు అందుకు అవసరమైన శిక్షణ ఇచ్చి కనీస అవగాహన కల్పించాలి. ఆధునిక భారతదేశం సాంకేతికత పరంగా అభివృద్ధి సాధించినప్పటికీ, రైతాంగం స్థితిగతులను మార్చే విషయంలో అది ఏ మాత్రం ఉపయోగపడటం లేదు. వ్యవసాయ రంగంలో సాంకేతికతను కొంతవరకు ఉపయోగిస్తున్నప్ప టికీ ఆశించిన ఫలితాలు మాత్రం రావడం లేదు. రైతులు లాభపడాలంటే సాగుకు సాంకేతికత తోడవ్వాలి. అంతేకాదు, కర్షకుల చిరకాల స్వప్నమైన పండించిన పంటకు ధరలు తామే నిర్ణయించుకునే స్థితి వస్తేనే వ్యవసాయం సస్యశామలమై అన్నదాతల ఆదాయం పెరుగుతుంది. దేశం సుభిక్షంగా వర్ధిల్లుతుంది.

# తెలంగాణ ఏర్పాటులో మన్మోహన్ పాత్ర



90వ దశకంలో భారత్ తీసుకువచ్చిన ఆర్థిక సంస్కరణల్లో నాటి ప్రధాని పీవీ నరసింహారావుతో పాటు అప్పటి ఆర్థికశాఖ మంత్రి మన్మోహన్ సింగ్ పాత్ర మరువలేనిది. ఓ వైపు గల్ఫ్ సంక్షోభం, మరోవైపు విదేశీ మారక నిల్వలు తగ్గిపోయి దేశం సంక్లిష్ట పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నప్పుడు కేంద్ర ఆర్థికమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన మన్మోహన్‌సింగ్%ౌ% 'సమయం వచ్చినప్పుడు భారత్‌ను ఎవరూ ఆపలేరు' అని బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. ఆయన అన్నట్టుగానే నాడు భారత ఆర్థికవ్యవస్థ అనతి కాలంలోనే నిలదొక్కుకున్నది. ఆర్థికపరంగా గాడితప్పిన దేశాన్ని అభివృద్ధి పట్టాలు ఎక్కించిన ఆ ర్థిక యోధుడికి భారతీయ ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారు. ముఖ్యంగా మన తెలంగాణ సమాజం ఆయనను ఎన్నటికీ మరువదు. ఎందుకంటే, 60 ఏండ్ల స్వరాష్ట్రం కల సాకారమవ్వడంలో ఆయన కృషి ఎనలేనిది. 2004లో కాంగ్రెస్‌తో కలిసి పోటీచేసిన తెలంగాణ రాష్ట్ర సమితి అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో, కేంద్రంలోని యూపీఏ కూటమి సర్కార్‌లోనూ చేరింది. కూటమికి నాయకత్వం వహించిన కాంగ్రెస్ పార్టీ మన్మోహన్ సింగ్‌ను ప్రధానమంత్రిగా ప్రతిపాదించింది. ఆ ప్రతిపాదనకు కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ రాష్ట్ర సమితి పూర్తి మద్దతునిచ్చింది. మన్మోహన్‌సింగ్ మంత్రివర్గంలో కేసీఆర్‌తో పాటు ఆలె నరేంద్ర చేరారు. ఆ తర్వాత జరిగిన మొదటి మంత్రివర్గ సమావేశంలో తెలంగాణ ఏర్పాటుపై చర్చ జరిగింది. దానికి నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్ చాలా సానుకూలంగా స్పందించారు. ఆయన అనుకూల వైఖరి వల్లే రాష్ట్రపతి ప్రసంగంలోనూ తెలంగాణ ప్రస్తావన వచ్చిచేరింది. సోనియాగాంధీ నాయకత్వంలో ఉన్న యూపీఏ కూటమి తమ కామన్ మినిమం ప్రోగ్రాం (సీఎంపీ)లో కూడా తెలంగాణ అంశాన్ని చేర్చింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తాము సుముఖంగా ఉన్నామని యూపీఏ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఐదుగురు ఎంపీలతో తెలంగాణ రాష్ట్ర సమితి మన్మోహన్‌సింగ్‌ను ఎప్పుడు కలిసినా ఆశాభావంతో ఉండాలని ఆయన చెప్పేవారు. తెలంగాణ ఎంపీలు మన్మోహన్‌సింగ్‌ను ఎప్పుడు కలిసినా మన ప్రాంత సమస్యలను అడిగి తెలుసుకునేవారు. వాటి పరిష్కారం పట్ల సానుకూలంగా స్పందించేవారు. అలాగే మొదట కేసీఆర్‌కు నౌకాయాన శాఖ ఇవ్వాలని మన్మోహన్ సింగ్ నిర్ణయించారు. కేసీఆర్ తన కార్యాలయంలో పూజ కూడా పూర్తిచేసుకున్నారు. కానీ, అప్పటి డీఎంకే ఎంపీలు ఆ శాఖ తమ పార్టీకే ఇవ్వాలని మన్మోహన్‌సింగ్‌పై ఒత్తిడి తెచ్చారు. ఈ విషయమై మన్మోహన్‌సింగ్ దగ్గరికి వెళ్లిన కేసీఆర్ ఒక్కటే మాట చెప్పారు. 'మాకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే ఏకైక లక్ష్యం. మంత్రి పదవులపై మాకు మక్కువ లేదు. మీరు ఏ శాఖ ఇచ్చినా తీసుకుంటా. కానీ, తెలంగాణ ఇవ్వండి' అని మన్మోహన్‌కు స్పష్టం చేశారు. దాంతో పరిస్థితిని అర్థం చేసుకున్నందుకు కేసీఆర్ భుజం తట్టి అభినందించిన మన్మోహన్%ౌ% తెలంగాణ ప్రజల ఆకాంక్షను అర్థం చేసుకున్నారు. నౌకాయాన శాఖను వదులుకున్న కేసీఆర్.. మన్మోహన్‌సింగ్ మంత్రివర్గంలో సుమా రు 10 నెలల పాటు ఎలాంటి శాఖ లేకుండా పనిచేశారు. ఆ తర్వాత నాటి కేంద్రప్రభుత్వం కేసీఆర్‌కు కార్మిక శాఖను కేటాయించింది. 2019 ఏప్రిల్ 8న ప్రొఫెసర్ సీహెచ్ హనుమంతరావు రచించిన ఓ పుస్తకాన్ని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఢిల్లీలో ఆవిష్కరించారు. ఆ సభలో తెలంగాణ అభివృద్ధి, ముఖ్యంగా రైతుబంధు, రైతుబీమా పథకాలపై ఆయన నాతో చర్చించడమే కాకుండా, ఆ పథకాలను కొనియాడుతూ నాటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను అభినందించారు. మన్మోహన్‌సింగ్ నేతృత్వంలో కార్మిక శాఖ మంత్రిగా రెండేండ్లు పనిచేసిన కేసీఆర్ అనేక సంస్కరణలు చేపట్టారు. అంతేకాదు, తెలంగాణకు అనేక అభివృద్ధి ప్రాజెక్టులు తీసుకువచ్చారు. ముఖ్యంగా కేసీఆర్ కృషి వల్లే హైదరాబాద్-కరీంనగర్ (మనోహరాబాద్-కొత్తపల్లి) రైల్వే లైన్‌కు పునాదులు పడ్డాయి. పెద్దపల్లి-కరీంనగర్-జగిత్యాల -నిజామాబాద్ రైల్వే లైన్ కోసం కేసీఆర్ సహా తెలంగాణ ఎంపీలు పలుసార్లు నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్‌ను కలిసి వెంటనే భూసేకరణ, సర్వే పూర్తి చేసేలా ఒత్తిడి తీసుకువచ్చారు. అంతేకాదు, గోదావరిపై మహారాష్ట్ర ప్రభుత్వం నిర్మింస్తున్న బాబ్లీ ప్రాజె క్టు, కృష్ణా జలాల పంపకంపై అప్పటి ఏపీ ముఖ్యమంత్రి రోశయ్య నేతృత్వంలో ప్రధాని మన్మోహన్ సింగ్‌ను అఖిలపక్ష నాయకులుగా మేం కలిశాం. కృష్ణా జలాల పంపకంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని లేవనెత్తితే సావదానంగా విన్న మన్మోహన్‌సింగ్ నిష్పక్షపాతంగా జలాల పంపిణీ జరుగుతుందని హామీ ఇచ్చారు. ఇక తెలంగాణ నుంచి గొప్ప ఆర్థికవేత్తగా ఎదిగిన మా మేనమామ డాక్టర్ సీహెచ్ హనుమంతరావు, మన్మోహన్ సింగ్ కలిసి పనిచేశారు. ఏడో ప్రణాళిక సంఘం డిప్యూటీ చైర్మన్‌గా పనిచేసిన మన్మోహన్‌సింగ్‌తో సీహెచ్ హనుమంతరావు సభ్యులుగా పనిచేశారు. చాలా ఆర్థిక విధానాల్లో ఇరువురు కలిసి మేధోమథనాలు జరిపేవారు. ఆర్థిక సంఘం సభ్యుడిగా పనిచేసిన హనుమంతరావు సమర్థతను మన్మోహన్‌సింగ్ దగ్గరుండి చూశారు. అందుకే మన్మోహన్‌సింగ్ సర్కార్ 2004లో హనుమంతరావును పద్మభూషణ్ పురస్కారంతో సము న్నతంగా సత్కరించింది. తెలంగాణ ప్రకటన నుంచి మొదలుపెడితే పార్లమెంట్‌లో ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు బిల్లు వరకు అప్పటి ప్రధానిగా మన్మోహన్ ఎంతో సహకరించారు. ముఖ్యంగా రాజ్యసభలో ఎదురైన అడ్డంకులను చాకచక్యంగా పరిష్కరించారు. రాజ్యసభలో వెంకయ్యనాయుడు విభజన బిల్లులో కొన్ని సవరణలు సూచించారు. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ప్రకటించాలని కోరారు. లేకుంటే విభజన బిల్లును అడ్డుకుంటామని ఆయన పరోక్షంగా హెచ్చరించారు. ఒకవేళ రాజ్యసభలో ఆ బిల్లు ఆమోదం పొందకపోతే మళ్లీ లోక్‌సభకే తిరిగి వెళ్లేది. తెలంగాణ ప్రజల నోటికాడి బుక్క కింద జారిపడే పరిస్థితి. ఈ అత్యయిక పరిస్థితులను గమనించి కేసీఆర్‌తో పాటు నేను సోనియాగాంధీ, నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్‌ను ప్రత్యక్షంగా కలిశాం. రాజ్యసభలో విభజన బిల్లు ఆమోదం పొందేలా చూడాలని మన్మోహన్‌సింగ్‌ను కోరాం. మా వినతి మేరకు మరునాడు ఉదయమే ఆయన రాజ్యసభకు చేరుకొని వెంకయ్యనాయుడు, అరుణ్‌జైట్లీ తదితరుల డిమాండ్లను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఏపీ విభజన బిల్లుకు మద్దతు ఇవ్వాలని వారిని కోరారు. బిల్లు ఆమోదానికి ముందు ప్రసంగించిన నాటి ప్రధాని మన్మోహన్ సింగ్%ౌ% తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ప్రస్తావిస్తూ ఈ దేశం ఎలాంటి క్లిష్ట నిర్ణయాలైనా తీసుకోగలదని పేర్కొన్నారు. కేసీఆర్‌కు మాట ఇచ్చినట్టుగానే మన్మోహన్‌సింగ్ చివరి వరకు రాజ్యసభలోనే ఉండి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ బిల్లు ఆమోదం పొందేలా చూశారు. తద్వారా తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం సాకార మైంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది.



## వలసల చిచ్చు ఇమిగ్రేషన్ విధానంపై రెండు వర్గాలుగా చీలిన ట్రంప్ టీమ్

ప్రతిభ ఆధారిత వలస విధానానికి ఎలాన్ మస్క్, శ్రీరామ్ కృష్ణన్, వివేక్ రామస్వామి మద్దతు

### వారి ముగ్గురిపై ట్రంప్ మద్దతుదారుల విమర్శలు

అమెరికా కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శిబిరంలో చిచ్చు రేగింది. వలస విధానాలపై ఆయన అనుచరులు రెండుగా చీలారు. ప్రతిభ ఆధారిత వలస విధానానికి ఒక వర్గం మద్దతు ఇవ్వగా, కఠినమైన వలస విధానాలను అమలు చేయాలని మరో వర్గం వాదిస్తున్నది. కృత్రిమ మేధపై వైట్‌హౌస్ సీనియర్ పాలసీ అడ్వైజర్‌గా భారత సంతతికి చెందిన శ్రీరామ్ కృష్ణన్‌ను నియమించిన నాటి నుంచి ఈ వివాదం మొదలయ్యింది. ఇతర దేశాల నిపుణులకు ఇచ్చే గ్రీన్‌కార్డులపై పరిమితులు తొలగిస్తే బాగుంటుందని శ్రీరామ్ కృష్ణన్ అభిప్రాయపడటం వివాదానికి ఆజ్యం పోసింది.

### వారిని పార్టీ నుంచి తొలగించండి: మస్క్

ట్రంప్‌కు కీలక మద్దతుదారుగా ఉన్న ఎలాన్ మస్క్ సైతం ప్రతిభ గల ఇతర దేశాల నిపుణులకు అమెరికా వీసాలు దక్కాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మస్క్ అభిప్రాయానికి ట్రంప్ శిబిరంలోని భారత సంతతి వ్యక్తి వివేక్ రామస్వామి మద్దతు ఇచ్చారు. వీరిపై పలువురు రిపబ్లికన్ పార్టీ మద్దతుదారులు విమర్శలు గుప్పించారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన మస్క్.. ద్వేషపూరిత, జాత్యాంహంకారం కలిగిన మూరు?లను పార్టీ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

## ఎల్పీజీ ధరల నుంచి పెన్షన్ వరకూ కొత్త వసంతంలో మధ్యతరగతిపై ప్రభావం చూపే అంశాలివే



మరో రెండు రోజుల్లో కొత్త వసంతంలో అడుగు పెట్టబోతున్నాం. కొత్త వసంతం తీసుకొచ్చే ఉత్సాహంతోపాటు పలు ఆర్థికపరమైన మార్పులు కూడా చోటుచేసుకోనున్నాయి. ఎల్పీజీ గ్యాస్ ధరలు మొదలు జీఎస్టీ వ్యవస్థలో కొత్త నిబంధనల వరకూ నేరుగా మధ్య తరగతి ప్రజలపైనే ప్రభావం చూపుతాయి. వాటిని గురించి తెలుసుకుందామా..?!

### పెరగనున్న గ్యాస్ సిలిండర్ల ధరలు.. విమాన యానం కాస్ట్లీ

గృహ వినియోగ, వాణిజ్య వినియోగ గ్యాస్ సిలిండర్ల ధరలు జనవరి ఒకటో తేదీ నుంచి పెరుగనున్నాయి. ఇటీవలి కాలంలో 14 కిలోల గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ల ధరలు స్థిరంగా కొనసాగుతున్నా, 19 కిలోల వాణిజ్య సిలిండర్ల ధరలు హెచ్చు తగ్గులకు గురవుతున్నాయి. గృహ వినియోగ, కమర్షియల్ సిలిండర్ల ధరలు పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఏవియేషన్ టర్బైన్ ఫ్యుయల్ (ఏటీఎఫ్) ధరలు కూడా పెరిగే అవకాశం ఉంది. ఏటీఎఫ్ ధరలకు అనుగుణంగా విమాన టికెట్ల ధరలూ పెరుగుతాయి.

### ఈపీఎస్ పెన్షన్ విత్ డ్రా ప్రక్రియ సరళతరం

ఉద్యోగు భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) పెన్షనర్లు జనవరి ఒకటో తేదీ నుంచి దేశవ్యాప్తంగా ఏ బ్యాంకు నుంచైనా పెన్షన్ విత్ డ్రా చేసుకునేందుకు అనుమతి ఇస్తూ ఈపీఎఫ్ఓ కొత్త నిబంధన తెచ్చింది. దీనివల్ల పెన్షనర్లకు పెన్షన్ విత్ డ్రా మరింత సౌకర్యవంతంగా ఉంటుంది. ఇందుకోసం అదనపు ధృవీకరణ అవసరమే లేదు. దీనివల్ల పెన్షనర్ల పెన్షన్ విత్ డ్రాయల్ ప్రక్రియ తేలికవుతుంది.

### ఫీచర్ ఫోన్లలో యూపీఐ లావాదేవీల పరిమితి పెంపు

స్మార్ట్ ఫోన్లతోపాటు ఫీచర్ ఫోన్లలోనూ యూపీఐ చెల్లింపుల విధానం అమల్లోకి తెచ్చింది ఆర్బీఐ. ఈ ఫీచర్ ఫోన్ల ద్వారా రోజూ రూ.5,000 నుంచి రూ.10 వేల వరకూ పేమెంట్స్ చేయొచ్చు. 2025 జనవరి ఒకటో తేదీ నుంచి ఈ విధానం అమల్లోకి రానున్నది. అలాగే ఫీచర్ ఫోన్ల నుంచి ఆన్ లైన్ చెల్లింపులు కూడా చేయొచ్చు.

### రైతు రుణ పరిమితి పెంచిన ఆర్బీఐ

వ్యవసాయ రంగానికి మద్దతుగా ఆర్బీఐ కీలక నిర్ణయం తీసుకున్నది. ఎటువంటి గ్యారంటీ లేకుండా రైతులు ఎకరం భూమిపై రూ.2 లక్షల వరకూ రుణం తీసుకోవచ్చు. ఇంతకు ముందు ఎకరానికి రూ.1.6 లక్షల పరిమితి మాత్రమే ఉండేది. వ్యవసాయ కార్యకలాపాలు, దిగుబడి పెంపు, మెరుగైన జీవన విధానం కోసం ఈ రుణాలు వాడొచ్చు.

### జీఎస్టీలో నూతన మార్పులు

జనవరి ఒకటో తేదీ నుంచి జీఎస్టీ పోర్టల్ యాక్సెస్ చేయడానికి వ్యాపారులు మల్టీ ఫ్యాక్టర్ అథంటికేషన్ (ఎంఎఫ్ఏ) విధానం అమలు చేయాల్సిన అవసరం ఉంది. ఓటీపీ వంటి అదనపు ధృవీకరణ చర్యల కోసం ఈ సెక్యూరిటీ లేయర్ తీసుకొచ్చారు. చివరి 180 రోజులకు మాత్రమే ఇక నుంచి ఈ-వే బిల్లులకు సంబంధించిన డాక్యుమెంట్లు జనరేట్ అవుతాయి. కనుక కంపెనీలు, వ్యాపార్లు తమ కాంటాక్ట్ వివరాలు అప్ డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. అలాగే మల్టీ ఫ్యాక్టర్ అథంటికేషన్ కోసం తమ ఉద్యోగులకు శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది.

### మార్కెట్ ఇండెక్స్ ఎక్స్ పైరీ తేదీల్లో మార్పులు

సెన్సెక్స్, సెన్సెక్స్-50, బ్యాంకెక్స్ ఎక్స్ పైరీ తేదీల్లో ప్రధాన మార్పు రానున్నది. సంప్రదాయంగా ఈ ఇండెక్సులు శుక్రవారాల్లో ఎక్స్ పైరీ అవుతాయి. జనవరి ఒకటో తేదీ నుంచి మంగళవారాల్లోనే ఎక్స్ పైరీ అవుతాయి. దీనికి తోడు త్రైమాసికం, అర్థ సంవత్సర కాంట్రాక్టులు తదుపరి నెల చివరి మంగళవారం ఎక్స్ పైరీ అవుతాయి. ఇక నిఫ్టీ-50లో మంత్లీ కాంట్రాక్ట్స్ గురువారం ఎక్స్ పైరీ అవుతాయి.

## పది నిమిషాలకో లగ్జరీ కారు సేల్ ప్రీమియం కార్లపై పెరుగుతున్న మోజు







కరోనా మహమ్మారి తర్వాత ప్రతి ఒక్కరూ పర్సనల్ మొబిలిటీకి ప్రాధాన్యం ఇస్తున్నారు. అందునా స్పేసియస్‌గా ఉండే ఎస్ యూవీ కార్లతోపాటు లగ్జరీ కార్ల పైనా మోజు పారేసుకుంటున్నారు. 2024లో ప్రతి గంటకు ఆరు రూ.50 లక్షలపై చిలుకు ధర గల లగ్జరీ కార్లు కొనుగోలు చేశారు. ఐదేండ్ల క్రితం గంటకు రెండు లగ్జరీ కార్లు మాత్రమే అమ్ముడయ్యేవి. సంపన్న వినియోగదారుల పునాది క్రమంగా పెరుగుతుండటంతో ప్రీమియం కార్లకు గిరాకీ పెరుగుతోంది. లగ్జరీ కార్లకు పెరుగుతున్న డిమాండ్‌ను గమనించిన కార్ల తయారీ సంస్థలు 2025లో రెండు డజన్లకు పైగా కొత్త మోడల్ కార్లను ఆవిష్కరించేందుకు సిద్ధం చేసుకుంటున్నాయి. బేస్ పెరుగుతున్నా కొద్దీ.. 50 వేల కార్లు అమ్ముడవుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. లగ్జరీ కార్లలో ఒకటైన ఆడీ ఇండియా అధిపతి బల్బీర్ సింగ్ ధిల్లాన్ మాట్లాడుతూ కరోనా తర్వాత ప్రీమియం కార్లకు గిరాకీ పెరిగిందన్నారు. 2025లో లగ్జరీ కార్ల మార్కెట్ 8-10 శాతం పెరుగుతుందని అంచనా వేశారు. మెర్సిడెజ్ బెంజ్ ఇండియా ఎండీ కం సీఈఓ సంతోష్ అయ్యర్ మాట్లాడుతూ స్థిరమైన ఆర్థిక ఫలితాలతోపాటు వినియోగదారుల సానుకూల సెంటిమెంట్ వల్ల లగ్జరీ కార్ల మార్కెట్ పెరుగుతుందన్నారు. దేశీయంగా లగ్జరీ కార్ల విక్రయాల్లో మెర్సిడెజ్-బెంజ్ ముందు వరుసలో నిలిచింది. 2024లో దాదాపు 20 వేల యూనిట్ల కార్లు అమ్ముడవుతాయని కంపెనీ యాజమాన్యం భావిస్తున్నది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది 13 శాతం వృద్ధిరేటు ఉంటుందని తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి తొమ్మిది నెలల్లో 14,379 యూనిట్లు అమ్ముడయ్యాయి. పెరుగుతున్న గిరాకికి అనుగుణంగా 2025లో కొత్త కార్ల ఆవిష్కరణతోపాటు మార్కెట్ విస్తరణకు ప్రణాళిక సిద్ధం చేసింది. బీఎండబ్ల్యూ ఇండియా సైతం ఐదు శాతం సేల్స్ పెంచుకున్నది. 2024 జనవరి నుంచి సెప్టెంబర్ మధ్య 10,556 కార్లు విక్రయించింది. ఆడి ఇండియా సేల్స్ 16 శాతం తగ్గాయి. సప్లయ్ చైన్‌లో ఇబ్బందుల వల్లే ఈ పరిస్థితి నెలకొందని, 2025లో రికవరీకి కొత్త ఉత్పత్తులను ఆవిష్కరిస్తామని ఆడి ఇండియా చెబుతోంది. గతేడాదితో పోలిస్తే లగ్జరీ కార్ల విక్రయాలు పెరిగినా.. మొత్తం కార్ల విక్రయాల్లో వీటి వాటా ఒక శాతం పై చిలుకే. ప్రధాన గ్లోబల్ ఎకానమీల్లో భారత్‌లో లగ్జరీ కార్ల విక్రయాలు తక్కువ. నైట్ ఫ్రాంక్ వెల్త్ రిపోర్ట్ - 2024 ప్రకారం ప్రపంచవ్యాప్తంగా భారత్‌లోనే అత్యధిక నికర సంపద పెంచుకున్న బిలియనీర్ల సంఖ్య పెరుగుతోంది. 2023లో భారత బిలియనీర్ల సంఖ్య 13,263 నుంచి 2024లో 50 శాతం పెరిగి 19,908లకు చేరుకుంది. చైనా, తుర్కియే, మలేషియాలను కూడా భారత్ దాటేసింది. సంపన్న వర్గం పెరిగినా కొద్దీ లగ్జరీ కార్లకు గిరాకీ పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. 2020లో 20,500 లగ్జరీ కార్లు అమ్ముడైతే, 2021లో 28,600, 2022లో 38 వేలు, 2023లో 48 వేల లగ్జరీ కార్లు అమ్ముడయ్యాయి. 2024లో 50 వేల కార్లు అమ్ముడవుతాయని నిర్ధారించగా, వచ్చే ఏడాది 53,000-54,000 కార్ల అమ్మకాలకు అవకాశం ఉందని తెలుస్తున్నది.

# బీమా సేవలు బాగోలేవా అయితే పోర్టబిలిటీతో మరో పాలసీ తీసుకోండిలా







బీమాతో వచ్చే భరోసానే వేరు. ప్రధానంగా ఓ మంచి ఆరోగ్య బీమా పాలసీ.. అత్యవసర సమయాల్లో కొండంత అండగా నిలుస్తుంది. అయితే అదే పాలసీ.. సరైన కవరేజీ ఇవ్వకున్నా, సదరు బీమా సంస్థ సేవలు అసంతృప్తికరంగా ఉన్నా అనవసరపు భారమే అవుతుంది. అందుకే మన అంచనాలకు తగువిధంగా లేని ఆరోగ్య బీమా పాలసీలను పోర్టబిలిటీ ద్వారా మార్చుకునే సౌలభ్యం ఇప్పుడున్నది. అది ఎలాగో మీకు తెలుసా?

### ఆరోగ్య బీమా పోర్టబిలిటీ అంటే?

ఆరోగ్య బీమా పోర్టబిలిటీ.. పాలసీదారులకు తమ ప్రస్తుత హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీని బీమా ప్రయోజనాలు ఏ రకంగా దెబ్బతినకుండా మరో కొత్త ఇన్సూరర్‌కు మార్చుకునేలా సహాయపడుతుంది. నో-క్లెయిం బోనస్, వెయిటింగ్ పీరియడ్ క్రెడిట్, ఇతర లాభాలను యథతథంగా ఉండేలా చేస్తుంది. ఉదాహరణకు మీకు ఓ రూ.10 లక్షల ఆరోగ్య బీమా ఉన్నది. ఎన్నో ఏండ్లుగా దీనికి ప్రీమియంలు చెల్లిస్తూనే ఉన్నారు. క్రమేణా ఆ ప్రీమియంలు పెరుగుతున్నా.. మీకు మీ బీమా సంస్థ క్లెయింలను సెటిల్మెంట్ చేస్తున్న తీరు మాత్రం నచ్చడం లేదు. ఈ సమయంలోనే రూ.15 లక్షల కవరేజీతో మరో బీమా సంస్థలో ఓ పాలసీ మీ దృష్టికొచ్చింది. పైగా దీనికి ఇప్పుడున్న ప్రీమియంల కంటే తక్కువే. దాంతో కొత్త పాలసీకి మారాలనుకున్నారు. అప్పుడు పోర్టబిలిటీ సదుపాయాన్ని ఎంచుకోవచ్చు. దీనివల్ల మీ బీమా కవరేజీ రూ.10 లక్షల నుంచి 15 లక్షలకు పెరుగుతుంది. పాత పాలసీలో ఏవైనా నో-క్లెయిం బోనస్‌లున్నా అవీ వర్తిస్తాయి. అలాగే ప్రీమియంలూ తగ్గుతాయి. నెట్‌వర్క్ హాస్పిటల్స్, మెటర్నిటీ లేదా తీవ్ర అనారోగ్య సమస్యల కవరేజీ కూడా బాగుంటుంది.

### గుర్తుంచుకోండి..

ప్రస్తుత పాలసీ గడువు ముగియడానికి కనీసం 45 రోజుల ముందుగానే మీరు కోరుకున్న కొత్త సంస్థకు బీమా పోర్టబిలిటీ విజ్ఞప్తిని చేసుకోవడం మంచిది. పోర్టబిలిటీ ద్వారా ఆన్‌లైన్‌లో ఆరోగ్య బీమాను తీసుకోవాలనుకుంటే ప్రీమియం రేట్లు, కవరేజీ, నెట్‌వర్క్ హాస్పిటల్స్, క్లెయిం సెటిల్మెంట్ రేషియో వంటివి వివిధ సంస్థల్లో ఎలా ఉన్నాయో క్షుణ్ణంగా పరిశీలించండి. ఇందుకోసం ఆయా సంస్థల వెబ్‌సైట్లు, మొబైల్ యాప్స్‌ను వాడుకోండి. పోర్టబిలిటీ ఫారంలో మీ ఆరోగ్య సమస్యల వివరాలు, ప్రస్తుత పాలసీ, గత క్లెయింలు తదితర సమాచారాన్ని దాచకుండా ఇవ్వండి. సంప్రదాయ పద్ధతిలో మీ ప్రస్తుత బీమా పాలసీని ఇతర సంస్థల్లోకి మార్చుకోవాలనుకుంటే ఆయా కంపెనీల ఆఫీసులను సంప్రదించడం ఉత్తమం.

### మార్చుకుంటే ప్రయోజనాలు

అసంతృప్తికర పాలసీని వదులుకొని పోర్టబిలిటీకి వెళ్తే పాలసీదారులు మరింత మెరుగైన బీమా కవరేజీని పొందవచ్చు.

పాత పాలసీలోని ప్రయోజనాలు నష్టపోకుండా తక్కువ ప్రీమియంలకే కొత్త ఇన్సూరెన్స్.

నో-క్లెయిం బోనస్, వెయిటింగ్ పీరియడ్ వంటి ఇతర లాభాలు కొత్త పాలసీలోకి బదలాయింపు.

మారిన అవసరాలకు తగ్గట్టుగా నూతన పాలసీని కస్టమర్లు మార్చుకొనేందుకు అవకాశం.

### మారితే ఎదుర్కోనే నష్టాలు

పాలసీ రెన్యువల్ సమయంలోనే కొత్త ఇన్సూరెన్స్ సంస్థకు పోర్టబిలిటీ వీలుంటుంది.

వయసు, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులు, అదనపు కవరేజీ తదితర కారణాలతో ప్రీమియం పెరగవచ్చు.

బీమా సంస్థ మారితే మీ ఆరోగ్య వివరాలు పూర్తిగా తెలిసేంత వరకు క్లెయింలను కొత్త సంస్థలు ఆలస్యం చేయవచ్చు.

పాలసీదారులు తమ గ్రూప్ ఇన్సూరెన్స్‌ను వ్యక్తిగత పాలసీగా మార్చుకుంటే పలు ప్రయోజనాలను నష్టపోవచ్చు.

# ఒకవైపు టారిఫ్ పెంపు.. మరోవైపు శాటిలైట్ బ్రాడ్ బాండ్ టెలికం కంపెనీలకు జంట సవాళ్లు



ఇప్పుడు ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్ ఫోన్.. ఫోన్ వాడాలన్నా.. అందులో యూ-ట్యూబ్‌లు వీక్షించాలన్నా.. వాట్సాప్ చాటింగ్ చేయాలన్నా.. వార్తలు చూడాలన్నా డేటా కావాలి.. డేటా కోసం రీచార్జీ చేసుకోవాలి. దేశంలో ప్రస్తుతం 5జీ సేవలు విస్తరిస్తున్న వేళ.. ప్రైవేట్ టెలికం ఆపరేటర్లు ఆయా సేవల కోసం మౌలిక వసతులు, రేడియో వేవ్ స్పెక్ట్రం కోసం భారీగానే పెట్టుబడులు పెట్టాయి. అలా పెట్టిన పెట్టుబడులను రికవరీ చేయాలంటే ఆయా డేటా ప్లాన్లకు అనుగుణంగా చార్జీలు విధిస్తాయి. అయితే కొత్త వసంతం 2025లో దేశీయ టెలికం సంస్థలకు జంట సవాళ్లు ఎదురు కానున్నాయి. పెట్టుబడుల రికవరీకి టారిఫ్ పెంపు, ఎలన్ మస్క్ వంటి బిలియనీర్ల స్టార్ లింక్ వంటి శాటిలైట్ ప్లేయర్ల నుంచి వస్తున్న పోటీని దీటుగా ఎదుర్కొనే సత్తా కలిగి ఉండాలి.

### రెండు కోట్ల యూజర్ల నెట్ వర్క్ షిఫ్ట్

2024 పొడవునా దేశవ్యాప్తంగా 5జీ సేవల విస్తరణకు ప్రైవేట్ టెలికం ఆపరేటర్లు సుమారు రూ.70 వేల కోట్ల పెట్టుబడులు పెట్టాయి. ఆ పెట్టుబడులతోపాటు తమ లాభాలను యధాతథంగా కాపాడుకునేందుకు జూన్ నెలలో పెంచిన రీచార్జీ ప్లాన్ల ధరలు ఎదురు తిరగడం టెలికం ఆపరేటర్లకు కొత్త సంవత్సరంలో సవాల్‌గా పరిణమించింది. రిలయన్స్ జియో, భారతీ ఎయిర్ టెల్, వొడాఫోన్ ఐడియా సంస్థలు 10-26 శాతం మధ్య డేటా ప్లాన్ల చార్జీలు పెంచేశాయి. ఫలితంగా ఈ మూడు సంస్థలకు చెందిన రెండు కోట్ల మంది సబ్ స్క్రైబర్లు తమ నెట్ వర్క్‌ను మార్చేసుకున్నారు. ఫలితంగా జియో, ఎయిర్ టెల్, వొడాఫోన్ ఐడియా సంయుక్తంగా 2.6 కోట్ల మంది సబ్ స్క్రైబర్లను కోల్పోయాయి.

### టెలికం కంపెనీల చార్జీల పెంపు సబబేనన్న సింధియా

అంతే కాదు ఇప్పటికీ 3జీ సర్వీసులు అందిస్తూ.. ప్రస్తుతం 4జీ సేవలు దేశవ్యాప్తంగా విస్తరించడానికి సాగుతున్న బీఎస్ఎన్ఎల్ వైపు 68 శాతం కస్టమర్లు షిఫ్ట్ అయిపోయారు. సబ్‌స్క్రైబర్లను కోల్పోయినా ప్రైవేట్ టెలికం ఆపరేటర్లు తమ పెట్టుబడులను రికవరీ చేసుకోవాల్సిన అవసరం ఉంది. దాంతోపాటు భవిష్యత్ వృద్ధి కోసం 5జీ సేవల కోసం మరికొంత పెట్టుబడులు పెట్టాల్సి ఉంది. కేంద్ర టెలికం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా సైతం ప్రైవేట్ టెలికం ఆపరేటర్ల చార్జీల పెంపును సమర్థించారు. పెట్టుబడులు రికవరీ చేసుకోవడం తప్పేమీ లేదన్నారు.

### శాటిలైట్ బ్రాడ్ బాండ్ ప్రొవైడర్ల నుంచి పోటీ ఇలా

ఇదిలా ఉంటే, శాటిలైట్ బ్రాడ్ బాండ్ సర్వీస్ ప్రొవైడర్ల నుంచి దేశీయ ప్రైవేట్ టెలికం ఆపరేటర్లకు కొత్త ముప్పు ఎదురు కానున్నది. సబ్ స్క్రైబర్లను కోల్పోవడం 5జీ విస్తరణకు భారీ పెట్టుబడులు పెట్టడంతోపాటు ఆరోగ్య కరమైన లాభాల సాధన ఒక్కటే సమస్య కాదు.. ఎలన్ మస్క్ సారథ్యంలోని స్టార్ లింక్ వంటి శాటిలైట్ బ్రాడ్ బాండ్ సర్వీస్ ప్రొవైడర్లకు వేలం లేకుండా అడ్మినిస్ట్రేటివ్ స్పెక్ట్రం కేటాయింపును ముకేశ్ అంబానీ రిలయన్స్ జియో సారథ్యంలో ప్రైవేట్ టెలికం ఆపరేటర్లు గట్టిగా వ్యతిరేకిస్తున్నారు. వేలం లేకుండా స్పెక్ట్రం కేటాయించడం వల్ల 2జీ గేట్ లో రూ.1.76 లక్షల కోట్ల నిధులు ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లిన సంగతి జ్యోతిరాదిత్య సింధియా గుర్తు చేశారు. అయితే స్టార్ లింక్ వంటి సంస్థలు తమకు స్పెక్ట్రం కేటాయింపు కోసం కేంద్రం వద్ద గట్టిగానే లాబీయింగ్ చేస్తున్నాయి.

### రుణ భారంలో వొడాఫోన్ ఐడియా

మరోవైపు, వొడాఫోన్ ఐడియా వంటి సంస్థలు భారీ రుణ భారంలో చిక్కుకున్నాయి. ఈ సమస్య నుంచి బయట పడేందుకు మూడేండ్ల పాటు 4జీ, 5జీ నెట్ వర్క్ పరికరాలు సరఫరా చేసేందుకు నోకియా, ఎరిక్సన్, శాంసంగ్ సంస్థలకు రూ.30 వేల కోట్ల కాంట్రాక్ట్ అప్పగించడం గమనార్హం. ఇక టెలికం కంపెనీలకు పరికరాల చోరీ కూడా ఒక దెబ్బగానే ఉంది. యూజర్లకు నాణ్యమైన మొబైల్ సర్వీసులు అందించడానికి టెలికం సంస్థలు ఇప్పటికే 800 కోట్ల మేరకు నష్టపోయాయని అంచనా. 5జీ సేవలను వినియోగించుకుని సైబర్ మోసగాళ్లు చేసే మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు 2024లో చేసిన ప్రయత్నాలేమీ ఫలించలేదు. ఏఐ సేవలతో మనీ దోపిడీ, సైబర్ మోసాలను అరికట్టేందుకు డిజిటల్ అరెస్ట్ వంటి వ్యూహాలు అమలు చేయాలని నిపుణులు చెబుతున్నారు.

# రాజకీయ సుస్థిరత సమర్థ వృద్ధిరేటు రియాల్టీలో పెరుగుతున్న సంస్థాగత పెట్టుబడులు



గతంతో పోలిస్తే రియాల్టీ రంగంలో పెట్టుబడులు పెరుగుతున్నాయి. సొంతిండ్లకు, గోదాములకు రోజురోజుకు డిమాండ్ పెరుగుతన్నది. ఈ నేపథ్యంలో రియల్ ఎస్టేట్ సంస్థల్లో సంస్థాగత పెట్టుబడులు క్రమంగా పుంజుకుంటున్నాయి. 2023తో పోలిస్తే దేశీయ రియాల్టీ రంగంలో సంస్థాగత పెట్టుబడులు 51 శాతం వృద్ధి చెందాయని ప్రముఖ రియాల్టీ కన్సల్టెన్సీ సంస్థ జేఎల్ఎల్ ఇండియా తెలిపింది. 2023లో రియాల్టీ సంస్థల్లో సంస్థాగత ఇన్వెస్టర్లు 5.878 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడితే, ఈ ఏడాది 8.878 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఇక విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల పెట్టుబడులు కూడా 63 శాతం పుంజుకున్నాయి. రెసిడెన్షియల్ సెగ్మెంట్‌లోకి 45 శాతం, ఆఫీసు భవనాల నిర్మాణంలో 28 శాతం, గోదాముల నిర్మాణంలోకి 23 శాతం పెట్టుబడులు వచ్చి చేరాయి. 'రియాల్టీ రంగంలో 2024 ఒక మైలురాయిగా నిలువనున్నది. ఇన్వెస్టర్లకు రియాల్టీ సంస్థల మధ్య జరిగిన 78 ఒప్పందాల్లో రియల్ ఎస్టేట్ రంగంలోకి 8.9 బిలియన్ డాలర్ల సంస్థాగత పెట్టుబడులు వచ్చి చేరాయి. 2007 తర్వాత రియాల్టీ రంగంలో రికార్డు స్థాయిలో సంస్థాగత పెట్టుబడులు రావడం ఇదే ప్రథమం. 2007లో రియాల్టీ రంగంలోకి 8.4 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చి చేరాయి. రియాల్టీ రంగ పెట్టుబడుల్లో ప్రధాన వాటా రెసిడెన్షియల్ సెగ్మెంట్‌దే. 2023తో పోలిస్తే ఆఫీసు భవనాల సెగ్మెంట్ పెట్టుబడులు మాత్రం 17 శాతం తగ్గుముఖం పట్టాయని జేఎల్ఎల్ ఇండియా పేర్కొంది. జేఎల్ఎల్ ఇండియా సీనియర్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ హెడ్ ఆఫ్ క్యాపిటల్ మార్కెట్స్ లతా పిళ్లై మాట్లాడుతూ.. 'సమర్థవంతమైన వృద్ధి, రాజకీయ సుస్థిరత వంటి కారణాలతో అంతర్జాతీయ ఆర్థిక రంగం నేపథ్యంలో భారత్‌లో వైవిధ్య భరితమైన పెట్టుబడులకు అవకాశాలు ఉన్నాయి' అని వ్యాఖ్యానించారు. 2023 నుంచి దేశీయంగా రియాల్టీ రంగంలో పెరుగుతున్న పెట్టుబడులు 2024లోనూ కొనసాగాయని గుర్తు చేశారు. 2019-22 మధ్య సగటున రియాల్టీ రంగంలో 19 శాతం సంస్థాగత పెట్టుబడులు ఉంటే, ఈ ఏడాది అది 37 శాతానికి పెరిగిందన్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com